పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 87 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 28-6-2026 పేజీలు 12 వేల 5/-

## సౌదీ ప్రయాణికులకు కొత్త నిబంధనలు

- డిక్లరేషన్ పరిమితి తగ్గింపు
- బంగారం రవాణాపై కఠిన నిబంధనలు
- ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు



**న్యూఢిల్లీ, జూన్ 27 మీడియా టుడే**
సౌదీ అరేబియాకు వెళ్లే, అక్కడి నుంచి వచ్చే ప్రయాణికుల కోసం ఆ దేశ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను అమలు చేసింది. మనీలాండరింగ్ నిరోధక చర్యల్లో భాగంగా నగదు, బంగారం, ఆభరణాలు, విలువైన లోహాలు, రత్నాల రవాణాపై నిబంధనలను మరింత కఠినతరం చేసింది. గతంలో అమల్లో ఉన్న 60 వేల సౌదీ రియాల్స్ డిక్లరేషన్ పరిమితిని 40 వేల సౌదీ రియాల్స్‌కు తగ్గించింది. కొత్త నిబంధనల ప్రకారం 40 వేల సౌదీ రియాల్స్ లేదా అంతకంటే ఎక్కువ విలువైన నగదు, బంగారం, విలువైన లోహాలు, రత్నాలు లేదా ఆభరణాలను వెంట తీసుకెళ్లే ప్రతి ప్రయాణికుడు కస్టమ్స్ అధికారులకు తప్పనిసరిగా రాతపూర్వక డిక్లరేషన్ సమర్పించాలి. ఆయా వస్తువులకు సంబంధించిన కొనుగోలు బిల్లులు లేదా ఇన్‌వాయిస్‌లను కూడా సమర్పించాల్సి ఉంటుంది. నిబంధనలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సౌదీ అధికారులు స్పష్టం చేశారు. అవసరమైన వివరాలు వెల్లడించకపోతే సంబంధిత వస్తువులను 72 గంటల పాటు తాత్కాలికంగా స్వాధీనం చేసుకుంటారు. అనంతరం విచారణ ఆధారంగా తదుపరి చర్యలు చేపడతారు. మొదటిసారి నిబంధనలు ఉల్లంఘించిన వారిలో మనీలాండరింగ్ ఉద్దేశం లేదని తేలితే స్వాధీనం చేసుకున్న వస్తువుల విలువలో 10 నుంచి 25 శాతం వరకు జరిమానా విధిస్తారు. అదే తప్పిదం మళ్లీ చేస్తే జరిమానాను 50 శాతం వరకు పెంచే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఒకవేళ నేరపూరిత ఉద్దేశం ఉన్నట్లు అనుమానిస్తే కేసును నేరుగా పబ్లిక్ ప్రాసిక్యూషన్‌కు బదిలీ చేస్తారు. దీంతో చట్టపరమైన చర్యలను కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అందువల్ల ప్రయాణికులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కొత్త నిబంధనలు భారత్‌తో పాటు గల్ఫ్ దేశాలకు వెళ్లే, అక్కడి నుంచి వచ్చే ప్రవాసులపై ప్రభావం చూపనున్నాయి. ప్రయాణికులు తమ వెంట తీసుకెళ్లే విలువైన వస్తువులకు సంబంధించిన అసలు రశీదులను భద్రపరచుకోవడంతో పాటు, ప్రయాణానికి ముందు తాజా కస్టమ్స్ నిబంధనలను తెలుసుకుని ప్రయాణించాలని అధికారులు సూచించారు.

## అఫ్ఘానిస్థాన్‌లో భూకంపం..

**అఫ్ఘానిస్థాన్ : మీడియా టుడే**
అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం చోటుచేసుకుంది. రిక్టర్ స్కేలుపై భూకంపం తీవ్రత 6.1గా నమోదయ్యింది. భారత కాలమానం ప్రకారం శనివారం సాయంత్రం 7:04 గంటల ప్రాంతంలో ఈ భూకంపం వచ్చింది. ఈశాన్య అఫ్ఘానిస్థాన్‌లోని కలాఫ్‌గాన్‌కు సుమారు 81 కిలోమీటర్ల దూరంలో.. ఫైజాబాద్‌కు దక్షిణంగా 74 కిలోమీటర్ల దూరంలో.. భూమి లోపల 215 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ తెలిపింది. భూకంపం చాలా లోతులో రావడం వల్ల ఉపరితలంపై దాని తీవ్రత తగ్గిందని ఎన్‌సీఎస్ వెల్లడించింది. భూకంపం కారణంగా ప్రాణ నష్టం సంభవించిందా? లేదా? అన్న వివరాలు తెలియరాలేదు. అఫ్ఘానిస్థాన్‌లో భూకంపం రావటంతో దాని ప్రభావం భారత్‌లో కూడా కనిపించింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూ కాశ్మీర్, పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్‌లోని పలు చోట్ల భూప్రకంపనలు సంభవించాయి.

# స్పీడు పెంచే దిశగా ప్రభుత్వం అడుగులు

- ఫలితాల సాధనకు ఇక రెండేళ్లే సమయం
- చివరి ఆరు నెలలంతా ఎన్నికల హడావుడే
- భారీ మార్పులు చేపడుతున్న సీఎం రేవంత్
- సమర్థులైన అధికారులకు పాలనా పగ్గాలు



**హైదరాబాద్, జూన్ 27 మీడియా టుడే**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గేరు మార్చి.. స్పీడు పెంచబోతోంది. పాలనను టాప్‌గేర్‌లో పెట్టబోతోంది. ప్రతిపక్షాల విమర్శలకు ఫుల్‌స్టాప్ పెట్టేలా, ప్రజలకు మరింత దగ్గరయ్యేలా వ్యూహరచన చేస్తోంది. తాను చేపట్టిన ప్రతిష్ఠాత్మక పథకాలకు పూర్తి స్థాయి ఫలితాలు సాధించే దిశగా చర్యలు తీసుకోబోతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇప్పటికి రెండున్నరేళ్లు పూర్తయింది. ఎన్నికలకు ఇంకా మిగిలింది మరో రెండున్నరేళ్లే. చివరి ఆరు నెలల్లో అంతా ఎన్నికల హడావుడే ఉంటుంది. అంటే.. ప్రభుత్వం తాను తలచింది చేయాలన్నా, చేసింది చెప్పాలన్నా, వచ్చే ఎన్నికల కోసం సిద్ధం కావాలన్నా.. రెండేళ్లలోనే చేయాలి. దీంతో ఈ రెండేళ్ల సమయం రేవంత్ సర్కారుకు అత్యంత కీలక దశ కానుంది. చేపట్టిన పథకాలకు పూర్తి స్థాయి ఫలితాలు రాబట్టాల్సిన అనివార్యత ఏర్పడింది. ఇందుకోసం సమర్థ అధికార యంత్రాంగం అవసరమని భావించిన సర్కారు శుక్రవారం భారీ మార్పులు చేసింది. పథకాల అమలులో సమర్థుడైన ఐఏఎస్ సంజయ్ జాజును సీఎస్‌గా నియమించింది. సీఎంవోలోనూ మార్పులు చేసింది. జూలై మొదటి పక్షంలో మరిన్ని మార్పులు చేసే ఆలోచనలో ఉంది. ఇప్పటికే ప్రభుత్వం పలు దీర్ఘకాలిక ప్రాజెక్టులను ప్రారంభించింది. మూసీ నదీ పరివాహక ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టును గాడిలో పెట్టే దిశగా చర్యలు చేపడుతోంది. దీనికి అవసరమైన కేంద్ర రక్షణ శాఖ భూములపై అనుమతులు సాధించింది. ప్రాజెక్టు కోసం అప్పు సాధించడమే మిగిలి ఉంది. కేంద్రం నుంచి ఎలాంటి నిధులు వచ్చే సూచనలు కనిపించకపోవడంతో ప్రభుత్వమే సొంతంగా ప్రాజెక్టు చేపట్టేలా కసరత్తు చేస్తోంది. దీనికి భారీ రుణం తీసుకునే దశగా చర్యలు చేపట్టింది. ఇలాంటి ప్రాజెక్టు సాకారమైతే... జీహెచ్ఎంసీ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అనుకూల ఫలితాలు వస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. అందుకే మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై ఎన్ని అవాంతరాలు వచ్చినా, ప్రతిపక్షాల నుంచి విమర్శలు ఎదురైనా ముందుకే వెళ్లాలని నిర్ణయించింది. అలాగే, ఒక్కో నియోజకవర్గంలో రూ.200 కోట్లతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభు త్వం నిర్మిస్తోంది. ఇది కూడా రేవంత్ సర్కారు డ్రీమ్ ప్రాజెక్ట్. ఒకే స్కూలు ఆవరణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులంతా ఉండేలా ప్రాజెక్టును తీర్చిదిద్దడం వల్ల అన్ని వర్గాల మనసులను చూరగొనవచ్చున్నది ప్రభుత్వ ఆలోచన. అందుకే ఈ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అమలు చేస్తోంది.

# బాలికను బలి తీసిన ట్రక్కు

- మద్యం మత్తులో డ్రైవర్
- 60 కిలోమీటర్ల ఉత్కంఠ ఛేజింగ్
- సరిహద్దులో నిందితుడు అరెస్ట్



**రాయ్‌పూర్, జూన్ 27 మీడియా టుడే**
ఛత్తీస్‌గఢ్‌లో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో ట్రక్కు నడిపిన ఓ డ్రైవర్ 11 ఏళ్ల బాలికను ఢీకొట్టి చంపి, అక్కడి నుంచి పరారయ్యేందుకు ప్రయత్నించాడు. అయితే పోలీసులు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా దాదాపు 60 కిలోమీటర్ల పాటు వెంబడించి చివరకు మహారాష్ట్ర సరిహద్దు సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. రెండు గంటలపాటు సాగిన ఈ ఉత్కంఠభరిత ఛేజింగ్ రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. మోహ్లా-మాన్‌పూర్-అంబాగఢ్ చౌకీ జిల్లాలోని గుండర్‌దేహి గ్రామం వద్ద రాజ్‌నంద్‌గావ్-మాన్‌పూర్ ప్రధాన రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న ట్రక్కు రోడ్డుపై ఉన్న పూనమ్ అనే 11 ఏళ్ల బాలికను బలంగా ఢీకొట్టింది. తీవ్ర గాయాలతో చిన్నారి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ప్రమాదం జరిగిన వెంటనే ట్రక్కును ఆపకుండా డ్రైవర్ వేగంగా అక్కడి నుంచి పారిపోయాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే జిల్లా వ్యాప్తంగా అప్రమత్తత ప్రకటించి ట్రక్కు కోసం గాలింపు ప్రారంభించారు. మొదట మోహ్లా పోలీస్ స్టేషన్ వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ట్రక్కును అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అయితే డ్రైవర్ ఆగకుండా ఎదురుగా ఉన్న మరో ట్రక్కును వెనుక నుంచి ఢీకొట్టి, పోలీసుల బ్యారికేడ్లను ధ్వంసం చేస్తూ దూసుకెళ్లాడు. వెంటనే వైర్‌లెస్ ద్వారా సమాచారం అందుకున్న ఇతర పోలీసు బృందాలు కూడా అప్రమత్తమై ట్రక్కును వెంబడించాయి. డ్రైవర్‌ను పట్టుకునేందుకు పోలీసులు నిరంతరం ప్రయత్నించినా అతడు అత్యంత వేగంగా వాహనాన్ని నడుపుతూ తప్పించుకునే ప్రయత్నం చేశాడు.

అనంతరం మాన్‌పూర్‌లోని సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ కార్యాలయం సమీపంలో మరోసారి బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. కానీ అక్కడ కూడా డ్రైవర్ ట్రక్కును ఆపకుండా బ్యారికేడ్లను ఢీకొట్టి, వాటి ఇనుప భాగాలను ఈడ్చుకుంటూ పట్టణంలోకి ప్రవేశించాడు. ఈ ఘటనలో అక్కడ విధులు నిర్వహిస్తున్న పలువురు పోలీసులు త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. అయినప్పటికీ పోలీసులు వెనక్కి తగ్గకుండా ట్రక్కును నిరంతరం వెంబడిస్తూ నిందితుడిని పట్టుకునేందుకు చర్యలు కొనసాగించారు.దాదాపు 60 కిలోమీటర్ల పాటు సాగిన ఛేజింగ్‌కు చివరికి మహారాష్ట్ర సరిహద్దుకు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న కోర్కోట్టి గ్రామం సమీపంలో ముగింపు పలికింది. వేగాన్ని అదుపు చేయలేక ట్రక్కు రోడ్డుపక్కకు దూసుకెళ్లి ఆగిపోయింది.

## తమిళనాడు కాంగ్రెస్‌కు కొత్త సారథి..

- పీసీసీ అధ్యక్షుడిగా మాణిక్యం ఠాగూర్
- వెంటనే అమల్లోకి నియామకం
- పార్టీ బలోపేతమే లక్ష్యం



**చెన్నై, జూన్ 27 ,మీడియా టుడే** తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీఎన్‌పీసీసీ) అధ్యక్షుడిగా లోక్‌సభ సభ్యుడు బి. మాణిక్యం ఠాగూర్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం నియమించి ంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదంతో ఈ నియామకాన్ని వెంటనే అమల్లోకి తీసుకొచ్చినట్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. మాణిక్యం ఠాగూర్ ప్రస్తుతం విరుధునగర్ లోక్‌సభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్, అండ మాన్-నికోబార్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా, లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ విప్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో ఆయనకు ఉన్న అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ బాధ్యతలు అప్పగించినట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నియామకంతో ఇప్పటివరకు తమిళనాడు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న కె. సెల్వపెరుంతగై స్థానంలో మాణిక్యం ఠాగూర్ బాధ్యతలు స్వీకరించనున్నారు. పార్టీ కోసం ఆయన అందించిన సేవలను కాంగ్రెస్ అధిష్ఠానం అభినందిస్తూ, కొత్త అధ్యక్షుడికి పూర్తి సహకారం అందించాలని రాష్ట్ర నాయకత్వాన్ని కోరింది. తమిళనాడులో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, శ్రేణులను సమన్వయం చేయడం, రానున్న రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేలా పార్టీని సిద్ధం చేయడం కొత్త అధ్యక్షుడి ముందున్న ప్రధాన బాధ్యతలుగా భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా త్వరలోనే కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది.

# చినుకుల్లోనే ప్రగతి పనులు

- రూ.16.13 కోట్ల శంకుస్థాపనలు
- తండాలకు మెరుగైన రహదారులు- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం, జూన్ 27 మీడియా టుడే**
వర్షపు చినుకులు కురుస్తున్నా అభివృద్ధి పనులు ఆగవని చాటిచెబుతూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి మండలంలో రూ.16.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని దుబ్బతండా, లాల్‌సింగ్ తండా, జీళ్ళచెరువు గ్రామాల్లో బీటీ రోడ్లు, వంతెనల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. వర్షం పడుతున్నా ప్రజల కోసం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగవని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలంలో తండాలు, గ్రామాల ప్రజలు బురద రోడ్లు, వాగుల ఉధృతి కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోకుండా ఉండేందుకు రహదారులు, వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.పర్యటనలో భాగంగా దుబ్బతండా గ్రామంలో జడ్పీ రోడ్డు-గైగోల్లపల్లి నుంచి దుబ్బతండా వరకు రూ.2.10 కోట్లతో, జడ్పీ రోడ్డు నుంచి కొత్తూరు-ఎర్రగడ్డ తండా మీదుగా దుబ్బతండా వరకు రూ.4.50 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్లకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ రహదారులు పూర్తయితే తండాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. అలాగే లాల్‌సింగ్ తండా నుంచి నేరేడువాయి వరకు రూ.2.03 కోట్లతో నిర్మించనున్న బీటీ రహదారి పనులకు, జీళ్ళచెరువు గ్రామంలో కొండాపురం-మోటాపురం ప్రధాన రహదారిపై రూ.7.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రెండు వంతెనల పనులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే వర్షాకాలంలో రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని అధికారులు తెలిపారు.నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజాధనంతో చేపట్టే ప్రతి పనిలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

# ఉపాధి చట్టంపై తెలంగాణ పోరు

- కేంద్ర ప్రతిపాదనకు తీవ్ర వ్యతిరేకం
- అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తాం
- జూలై 2న కేబినెట్ నిర్ణయం



**హైదరాబాద్, జూన్ 27 : మీడియా టుడే**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచేలా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వీబీ-జీ రామ్-జీ చట్టం-2025ను తెలంగాణ ప్రభుత్వం యథాతథంగా అంగీకరించబోదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ చట్టం రాష్ట్రాల రాజ్యాంగబద్ధ అధికారాలను హరించే ప్రయత్నమని, తెలంగాణ హక్కులకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్నీ ప్రభుత్వం ఒప్పుకోదని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇది కేవలం ఉపాధి హామీ చట్టానికి సంబంధించిన సవరణ కాదని, దేశ సమాఖ్య స్ఫూర్తిపైనే జరుగుతున్న ప్రత్యక్ష దాడి అని విమర్శించారు. గ్రామీణాభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్రను నిర్వీర్యం చేసి అధికారాలను కేంద్రీకరించాలనే ఉద్దేశంతోనే కేంద్రం ఈ చట్టాన్ని తీసుకొస్తోందని ఆరోపించారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఏ చట్టాన్నీ ప్రభుత్వం అమలు చేయబోదని స్పష్టం చేశారు. ప్రతిపాదిత చట్టంలోని పలు నిబంధనలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని న్యాయ నిపుణులు ఉపసం ఘానికి వివరించారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. అవసర మైతే ఈ చట్టాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రాష్ట్రాల హక్కులను కాపా డేందుకు దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికైనా వెనుకాడబోమని పేర్కొన్నారు. తెలంగాణ ఒక్కటే కాకుండా సమాఖ్య వ్యవస్థను విశ్వసించే ఇతర రాష్ట్రాలతో కలిసి ఉమ్మడి పోరాటం చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి వెల్లడించారు. కర్ణాటక, కేరళ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి ఉమ్మడి న్యాయ, రాజకీయ కార్యాచరణపై చర్చించ నున్నట్లు తెలిపారు. రాష్ట్రాల అధికారాలను కాపాడేందుకు అవసరమైతే సంయుక్తంగా ఉద్యమించేందుకు కూడా సిద్ధమని పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న పౌరసంఘాలు కేంద్ర ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ప్రతిపాదిస్తున్న 60 రోజుల ఉపాధి పరిమితిని పూర్తిగా వ్యతిరేకిస్తూ, ప్రతి గ్రామీణ కుటుంబానికి కనీసం 200 రోజుల ఉపాధి కల్పించాలని, చట్టబద్ధ కనీస వేతనాలు అమలు చేయాలని వారు సూచించారని చెప్పారు. తెలంగాణకు ప్రత్యేక ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురా వాలన్న ప్రతిపాదన కూడా సమావేశంలో వచ్చినట్లు వెల్లడిం చారు. కేంద్రం ప్రతిపాదించిన నిధుల భాగస్వామ్య విధానం తెలంగాణపై వేల కోట్ల రూపా యల అదనపు భారం మోపే ప్రమాదం ఉందని ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ అంశం పై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి సమగ్ర సూచనలు పంపినా వాటిని పరిగణనలోకి తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై జూలై 2న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సమగ్రంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుం టామని, అవసరమైతే రాష్ట్ర చట్టం తీసుకు రావడం, సుప్రీంకో ర్టును ఆశ్రయించడం, ఇతర రాష్ట్రాలతో కలిసి కార్యాచరణ చేపట్టడం వంటి ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తామని స్పష్టం చేశారు.

# వరదలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు చేపట్టాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం.
- పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి.

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 27 (మీడియా టుడే):
గోదావరి వరదలను సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, రామదాసు నాయక్ తదితర ప్రజాప్రతినిధులతో కలిసి గోదావరి వరదల సన్నద్ధతపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌తో పాటు మండల స్థాయిలో ఎమర్జెన్సీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు, తాగునీరు, వైద్యం, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. క్విక్ రెస్పాన్స్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, వరదల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందన్నారు. రెవెన్యూ, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ తదితర శాఖలతో సమన్వయంగా సహాయక చర్యలు చేపడతామని, ప్రజలు అధికారుల సూచనలు పాటించాలని కోరారు.

**వరదల సన్నద్ధతలో ఎలాంటి నిర్లక్ష్యం వద్దు: తుమ్మల.**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, భారీ వర్షాల అవకాశం ఉన్నందున అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు, వైద్య సేవలు, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భద్రాచలం పట్టణంలో వర్షపు నీటి పారుదల కోసం పంపింగ్ మోటార్లు సిద్ధంగా ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ రంగానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎప్పటి కప్పుడు సాంకేతిక సూచనలు అందించాలని చెప్పారు. గిరిజన రైతులను ఉద్యానవన పంటల సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులు, పుష్కరాల ఏర్పాట్లలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భద్రాచలం--కూనవరం కరకట్ట నిర్మాణ పనులు మూడు సంవత్సరాలుగా పూర్తికాకపోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేసి, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సారపాక జాతీయ రహదారిపై ఐటీసీ ఈస్ట్ గేట్ సమీపంలో వరదల సమయంలో రాకపోకలకు అంతరాయం లేకుండా రహదారి ఎత్తు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు వరదల సమయంలో ముందస్తు సన్నద్ధత, ప్రజలకు సమాచార వ్యవస్థ బలోపేతం, పరిశ్రమల సహకారాన్ని వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# 540 కోట్లతో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పునరుద్ధరణ పనులు

- 2027 గోదావరి పుష్కరాల నాటికి పనుల పూర్తి లక్ష్యం
- భక్తులకు అసౌకర్యం కలగకుండా శాస్త్రోక్తంగా పనులు చేపట్టాలి: ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, జూన్ 27(మీడియా టుడే):
భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పునరుద్ధరణ పనులను శనివారం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఆగమ శాస్త్ర విధానంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, భద్రాచలం దేవస్థానాన్ని అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం రూ.540 కోట్లను మంజూరు చేసిందన్నారు. మొదటి విడతగా రూ.350 కోట్లు విడుదల కాగా, ప్రస్తుతం రూ.200 కోట్లతో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆలయ మాడవీధులు, మౌలిక సదుపాయాల అభివృద్ధితో భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. 2027 జూన్‌లో ప్రారంభమయ్యే గోదావరి పుష్కరాల నాటికి పునరుద్ధరణ పనులు పూర్తయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన భద్రాచలం ఆలయ పునరుద్ధరణ పనులను ఆగమ శాస్త్ర నిబంధనలకు అనుగుణంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆలయ పవిత్రతకు ఎలాంటి భంగం కలగకుండా ప్రతి పనిని వేద పండితులు, ఆగమ శాస్త్ర నిపుణుల పర్యవేక్షణలో చేపట్టాలని సూచించారు. పనుల కారణంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, స్వామివారి దర్శనం, నిత్యపూజలు, అర్చనలు, ఇతర సేవలు నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తుల రాకపోకలు, క్యూ లైన్లు, తాగునీరు, పరిశుభ్రత, భద్రత వంటి అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే పునరుద్ధరణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదరరావు, ఇరిగేషన్ ఈఈ ఝాన్సీ, డిప్యూటీ తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, సర్పంచ్ పూనెం కృష్ణ, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, వేద పండితులు, దేవస్థానం, ఇంజినీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జూన్ 28న (ఆదివారం) నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 27
అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లాలో జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన అవగాహన ర్యాలీని శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పల్స్ పోలియో వ్యాధి దేశంలో చాలా సంవత్సరాల క్రితమే నిర్మూలన అయినప్పటికీ, పొరుగు దేశాల నుంచి వచ్చే వలసదారుల కారణంగా మళ్లీ వ్యాప్తి చెందే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, దీనివల్ల ఎలాంటి హాని ఉండదని తెలిపారు. జిల్లాలో గుర్తించిన 46,150 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 343 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి, దాదాపు 1,300 మంది వైద్య, ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అలాగే ప్రజలు, ప్రజాప్రతినిధులు, పత్రికా మిత్రులు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు, నర్సింగ్ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**ప్రత్యేక అధికారులు గుడిసెలలో నివాసం ఉండే వారిని గుర్తించి నివేదిక అందించాలి**

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 27
నిరుపేదలకు నీడ కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా క్షేత్రస్థాయిలో పని చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై గృహ నిర్మాణ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఆయా మండలాల వారీగా సమీక్షిస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాకు మంజూరైన (8953) ఇళ్లకు గాను 81. శాతంతో (7271) ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తి అయిందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో ప్రతి రోజూ పర్యటించి, నిర్మాణాలు వేగవంతం అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వారం స్టేజీలవారీగా ఇళ్లను తుది దశకు పురోగతిలోకి తీసుకురావాలన్నారు. ఇసుక, గ్రావెల్ విషయంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ అధికారులను ఆదేశించారు ఇప్పటికీ ప్రారంభించని ఇండ్లను వెంటనే ప్రారంభించి జూలై 15 వరకు పూర్తి చేయాలన్నారు ప్రతి రోజూ ఎన్ని ఇళ్లు పూర్తి అవుతున్నాయన్న అంశం మీద సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉండి ఇండ్లు నిర్మించుకోలేని నిరుపేదలు మహిళా స్వయం సహాయక సభ్యులుగా ఉన్నట్లయితే డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో రుణాలు మంజూరు చేసి ఇండ్లు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డి ఆర్ డి ఓ ను ఆదేశించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఇప్పుడు గుడిసెలో నివసించే వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ముందుకు పోతున్నామన్నారు. రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ఆదేశాలతో అన్ని గ్రామాలు, నగర జనాభా ప్రాతిపదికన ఇళ్ల కేటాయించి లబ్ధిదారులను గుర్తించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు ఇందుకుగాను ప్రత్యేక అధికారులు జిల్లాలోని ఆయా మండలాల్లో గుడిసెల్లో నివసించే వారిని త్వరితగతిన గుర్తించి నివేదికలు అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు జిల్లాలోని అన్ని నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ మాణిక్యం, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్స్ డిఈలు, ఏఈలు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం సందర్భంగాఐ డి ఓ సి నందు మొక్కలు నాటిన పద్మశ్రీ వనజీవి రామయ్య సతీమణి

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :
ఖమ్మం ఐ డి ఓ సి నందు పద్మశ్రీ వనజీవి రామయ్య వారి సతీమణి జానమ్మ చేతుల మీదుగా వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ రామమూర్తి హాజరైనారు, హార్టికల్చర్ అధికారి అనితశ్రీ ఈ కార్యక్రమంలో గార్డెన్ ఇన్చార్జి హసీన బేగం మరియు సుబ్బారావు హాజరైనారు. ఈ మొక్కలు ఐడిఓసి ముందు భాగంలో వేయడం జరిగినది. ఈ మొక్కలను గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి సతీమణి ఈ మొక్కల్ని ఐడిఓసికి పంపించడం జరిగినది.



# ముదిగొండ గ్రంథాలయానికి మహర్దశ

-గ్రంథాలయ స్థలాన్ని సందర్శించిన చైర్మన్ ఖాదర్ బాబా

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :



ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రంలోని గ్రంథాలయానికి మహర్దశ పట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సహకారంతో పాత గ్రంథాలయ స్థానంలో నూతన గ్రంథాలయ నిర్మాణానికి నిధులు మంజూరైయినాయి. ప్రభుత్వం నుంచి రెండు కుంటల స్థలం గ్రంథాలయానికి అందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో నూతన గ్రంథాలయాలు రూపొందించుకుంటుంది. ఖమ్మం జిల్లాలో పలు గ్రంథాలయాల ను సందర్శించి గ్రంథాలయాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో గ్రంథాలయాలు అభివృద్ధి జరగనున్నది. ఈ సందర్భంగా ముదిగొండ గ్రంథాలయానికి కేటాయించిన స్థలాన్ని నిన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా శనివారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కరరావు సుమలత శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో 64 అంగన్వాడీ టీచర్,9 అంగన్వాడీ ఆయా మొత్తం 73 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జూన్ 29 నుండి జూలై 8 వరకు అంగన్వాడీ టీచర్ ,ఆయా పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ**



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 27)
జోగులాంబ గద్వాల్ జిల్లాలోని (3) ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ కార్యాలయ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, గిరిజన ప్రాంతాల అంగన్వాడీ ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐసీడీఎస్ గద్వాల్ అర్బన్ ప్రాజెక్టులో 28 అంగన్వాడీ టీచర్ పోస్టులు,5 గిరిజన ప్రాంతాల అంగన్వాడీ ఆయా పోస్టులు కలిపి మొత్తం 33 పోస్టులు, ఐసీడీఎస్ మల్దకల్ ప్రాజెక్టులో 22 అంగన్వాడీ టీచర్ పోస్టులు,4 గిరిజన ప్రాంతాల అంగన్వాడీ ఆయా పోస్టులు కలిపి మొత్తం 26 పోస్టులు, ఐసీడీఎస్ మానవపాడు ప్రాజెక్టులో 14 అంగన్వాడీ టీచర్ పోస్టులు ఉన్నాయి. ఈ మూడు ప్రాజెక్టులలో కలిపి మొత్తం 64 అంగన్వాడీ టీచర్ పోస్టులు,9 గిరిజన ప్రాంతాల అంగన్వాడీ ఆయా పోస్టులు, మొత్తం 73 పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల 29వ తేదీ నుంచి జూలై 8వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హతలు, నిబంధనలు, పోస్టుల వివరాలు మరియు దరఖాస్తు విధానం కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిక వెబ్‌సైట్ అయిన https://www.wdcw.tg.nic.in/ను సందర్శించాలని సూచించారు. ఆన్లైన్లో సమర్పించిన దరఖాస్తులు మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే ఈ నియామక ప్రక్రియను ఏ దశలోనైనా రద్దు చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉంటుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పల్స్ పోలియో ను విజయవంతం చేయాలి


- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, జూన్ 27(మీడియా టుడే):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ జిల్లా వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బందితో నిర్వహించిన జూమ్ సమీక్ష సమావేశంలో పల్స్ పోలియో కార్యక్రమంపై కీలక సూచనలు చేశారు. జూన్ 28 నుంచి ప్రారంభమయ్యే పల్స్ పోలియో కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేసి, జిల్లాలో 0--5 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 98,818 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం 925 పోలియో బూత్‌లు, 38 ట్రాన్సిట్ పాయింట్లు, 1,001 బృందాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు తీసుకోకుండా మిగిలిపోకుండా అన్ని శాఖలు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. పల్స్ పోలియోతో పాటు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డా. తుకారాం రాథోడ్ పిలుపునిచ్చారు. అనంతరం పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డా. రాకేష్, డా. ప్రతాప్, డిప్యూటీ డెమో నాగలక్ష్మి, సీహెచ్ఓ నాగభూషణం, హెచ్ఈఓ రాంప్రసాద్, రామారావు, హరికృష్ణ, నర్సింగ్ ఆఫీసర్ ప్రియా తదితరులు పాల్గొన్నారు.

# రైతులు క్యూలైన్లలో నిలబడే అవసరం లేకుండా 'ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్' ప్రారంభం

**గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 27)
జోగులాంబ గద్వాల జిల్లా లో రైతులు ఎరువుల కోసం క్యూలైన్లలో గంటల తరబడి నిలబడాల్సిన అవసరం లేకుండా, తమ ఇంటి నుండే సులభంగా యూరియా బుక్ చేసుకునేందుకు వీలుగా రూపొందించిన "ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్" ను గద్వాల నియోజకవర్గ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల సౌకర్యార్థం ఈ నూతన యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రైతులు తమ మొబైల్‌లో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని, మొబైల్ నంబర్ ఎంటర్ చేయగానే వచ్చే ఓటీపీ (ఆ్యా) ద్వారా లాగిన్ అయి నేరుగా యూరియా బుక్ చేసుకోవచ్చని ఆయన వివరించారు. ఈ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని, దీనివల్ల బ్లాక్ మార్కెట్‌ను పూర్తిగా నివారించవచ్చని ఎమ్మెల్యే నొక్కి చెప్పారు. గద్వాల మండలం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి (జావా) ఎం వీరయ్య, గద్వాల డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు, ఎరువుల డీలర్లు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మీడియా టుడే
ఆదివారం,జూన్ 28, 2026

## గంగాయిపల్లి అటవీ ప్రాంతంలో పేకాట స్థావరంపై దాడి

**ఐదుగురు అరెస్టు.. రూ.11,230 నగదు, ఐదు ఫోన్లు స్వాధీనం**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 27**

శివ్వంపేట మండలం గంగాయిపల్లి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని మెదక్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం దాడి నిర్వహించిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.అరెస్టైన వారిలో ఇటిక్యాల రేవంత్ రెడ్డి, బానోత్ కంద్యా, నల్ల పేరమాన్లు, జిట్ట సత్యనారాయణ, ఎ. ప్రశాంత్ ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.11,230 నగదుతో పాటు ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగుతోందని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అక్రమ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

## విశ్వబ్రాహ్మణ సోదర కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బాణాల లక్ష్మణ్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం నగరం 3 టౌన్ లోని పంపింగ్ వేల్ రోడ్డుప్రాంతంలో కార్పెంటర్ వృతి చేస్తూ నివసిస్తున్న పెద్దోజు నరసింహా చారి ఇటీవల తీవ్ర అస్వస్థతకు లోనై మరణించిన విషయాన్ని తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించిన సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్. ఈ సందర్భంగా.వారి కుటుంబ స్థితి గతు లనుఅర్థం చేసుకుని, ఆర్థిక పరిస్థితి బాగాలేని విషయాన్ని గమనించి నరసింహ చారి భార్య పిల్లలకు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరసింహ చారి వృత్తిరీత్యా కార్పెంటర్ పని చేస్తూ జీవనం సాగించేవాడని, చేతి వృత్తులకు ప్రాధాన్యత తగ్గి, అన్ని రకాల రెడీమేడ్ వస్తువులు రాజ్యమేలుతున్న ఈ కాలం లో చేతివృత్తులనే నమ్ముకుని కాలం వెళ్లబుచ్చుతున్న వడ్రంగి పని వారికి ప్రాధాన్యత తగ్గి కుటుంబాలు గడవడం కూడా కష్టతరం అవు తున్నాయి అని వాపోయారు.విశ్వబ్రాహ్మణుల స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని, వారి కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను గమనించి విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఆయా కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదని, ఆ దిశగా ఆలోచన చేయాలని కోరారు.

## రికార్డు అసిస్టెంట్ రాహుల్‌పై సస్పెండ్ వేటు

**రెవెన్యూ రికార్డుల (పహాణీల)లో అక్రమ మార్పులు చేయడం, రికార్డుల తారుమారు**

**నిజామాబాద్ నార్త్ తహసీల్దార్ కార్యాలయంలో**

**విధి నిర్వహణలో అవకతవకలకు అసిస్టెంట్ ను సస్పెండ్ చేసిన కలెక్టర్**

**రెవెన్యూ రికార్డులు తారుమారు చేసిన రికార్డు**

**శాఖాపరమైన విచారణకు ఆదేశాలు**




**నిజామాబాదు జూన్27 (మీడియా టుడే ప్రతినిధి):** నిజామాబాద్ నార్త్ తహసీల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న జె.రాహుల్‌పై సస్పెన్షన్ వేటు వేస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ రికార్డుల (పహాణీల)లో అక్రమ మార్పులు చేయడం, రికార్డుల తారుమారు, విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా పాలనాధికారి కఠిన చర్యలకు ఉపక్రమించారు. సదరు ఉద్యోగిని సస్పెండ్ చేయడంతో పాటు, శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. నిజామాబాద్ నార్త్ మండలం పరిధిలోని కంటేశ్వర్ ప్రాంతంలో సర్వే నంబర్లు 291/ఏ, 291ఏఏ, 292లకు సంబంధించిన రెవెన్యూ రికార్డుల్లో టాంపరింగ్ జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పందిస్తూ, ప్రాథమిక విచారణ జరిపించారు. రెవెన్యూ రికార్డుల టాంపరింగ్ వాస్తవమేనని విచారణలో వెల్లడైంది. దీంతో విచారణ నివేదిక ఆధారంగా, రెవెన్యూ రికార్డుల (పహాణీల)లో అక్రమ మార్పులు చేయడం, రికార్డుల తారుమారు, విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రికార్డు అసిస్టెంట్ జే.రాహుల్ ను సస్పెండ్ చేయడంతో పాటు శాఖాపరంగా సమగ్ర విచారణ చేపట్టాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. శాఖాపరమైన విచారణ అనంతరం సమగ్ర నివేదికను అనుసరిస్తూ తదుపరి చర్యలు ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు. రెవెన్యూ రికార్డులను తారుమారు చేయడం, విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## దడిగ వెంకన్నకు హార్దిక శుభాకాంక్షలు: రెండవసారి ములుగు జిల్లా బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడిగా ఎన్నిక

**జేడీ మల్లంపల్లి జూన్ 27(మీడియా టుడే)**



ములుగు జిల్లా భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఘన విజయం సాధించిన దడిగ వెంకన్నకు పార్టీ శ్రేణులు, అభిమానులు మరియు నియోజకవర్గ ప్రజల నుండి హార్దిక శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. గత కాలంలో ఆయన ఓబీసీ మోర్చా బలోపేతానికి చేసిన విశేష సేవలను, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను గుర్తిస్తూ అధిష్టానం మరోసారి ఆయనకే ఈ బాధ్యతలను అప్పగించగా, ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. తనపై నమ్మకముంచి రెండవసారి అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లాలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.

## మంచిగా చదివి ప్రయోజకులు కావాలి

**-చైర్మన్,పరిశ సితారత్నం ట్రస్ట్ ఖమ్మం**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



పాఠశాల విద్యార్థులు మంచిగా చదివి ప్రయోజకులు కావాలని మున్సిపల్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, కనపర్తి శ్యామల కోరారు.శనివారం స్థానిక అంబేద్కర్ నగర్ ప్రాథమికోన్నత పాఠశాల, కల్లూరు విద్యార్థులకు పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసింది.వరకూటి దావీదు, పుష్ప రాఘవమ్మ జ్ఞాపకార్థం మేరిఏసుపాదం, చంద్రశేఖర్ ల సౌజన్యంతో నోటుపుస్తకాలు పంపణీ చేసినట్లు ట్రస్ట్ చైర్మన్, ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు కార్యక్రమంలో ఎస్జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి విమేరిఏసుపాదం, జిల్లా కార్యదర్శి తాడిఅంజలి, కన్నెకంటి కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీనాయక్, ఉపాధ్యాయులు రామానుజాచార్యులు, లావణ్య, షబానా బేగం, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరికి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యూమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవాలి

**బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు నింపే విధానాన్ని వివరించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 27**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి ఓటరు ఎన్యూమరేషన్ ఫారం అందజేసిన బీఎల్‌వో లావణ్య బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, ఫారాలు నింపే విధానాన్ని వివరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్‌వో) ఎన్యూమరేషన్ ఫారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా ఎన్యూమరేషన్ ఫారాన్ని స్వీకరించి, పరిశీలించారు. ఓటర్లు ఫారాన్ని పూర్తిగా, స్పష్టంగా నింపే విధంగా వారికి తెలియజేయాలనీ సూచించారు. ప్రతి ఓటరు అవసరమైన వివరాలను సక్రమంగా నమోదు చేసి, అవసరమైన పత్రాలను జతచేసి నిర్ణీత గడువులోగా సమర్పించేలా చూడాలని తెలిపారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, ఫారాలు నింపే విధానాన్ని వివరించాలని ఆదేశించారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఓటరికి ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఈ ప్రక్రియను పారదర్శకంగా, సమయపాలనతో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సీ సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని పర్యవేక్షించిన అదనపు కలెక్టర్

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూన్ 27)**

ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ పత్రాలు అందించి,ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మధు మోహన్ అధికారులను ఆదేశించారు.కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ మేరకు చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా శనివారం గద్వాల మున్సిపాలిటీ 22,23 వార్డుల్లో బీఎల్ఓలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు తప్పనిసరిగా అందజేయాలని బీఎల్ఓలకు సూచించారు. ఫారాలను ఎలా పూరించాలో ఓటర్లకు స్పష్టంగా వివరించాలని చెప్పారు.ఫారాలు ఇచ్చేటప్పుడే ఓటర్ల అనుమానాలను బీఎల్ వోలు నివృత్తి చేయాలన్నారు. పంపిణీ చేసిన ఫారాల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ప్రతిరోజూ జరిగిన పురోగతిని అదే రోజు సంబంధిత యాప్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.ఇంటింటి సర్వే సందర్భంగా బీఎల్ఓలతో పాటు బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కూడా యూనిఫామ్, గుర్తింపు కార్డులు ధరించి విధులు నిర్వహించాలని తెలిపారు.2002 ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకొని తప్పులు లేని సమగ్ర ఓటరు జాబితా రూపొందించడమే ఎస్ఐఆర్ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారిని ఫారం-6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేయించాలని ,మరణించిన వారి పేర్లు, ద్వంద్వ నమోదులు, ఇతర సవరణల కోసం ఫారం-7 వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ప్రతి ఇంటిని చేరుకొని ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన అవగాహన వీడియోలను విస్తృతంగా ప్రజలకు చేరవేసి ప్రతి ఓటరు ఈ కార్యక్రమంలో భాగస్వామి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఇంటింటి సర్వే సందర్భంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను స్వయంగా అందజేశారు.ఈ పరిశీలనలో అధికారులు, బీఎల్ఓలు,బీఎల్ఏలు పాల్గొన్నారు.



## మహిళల స్వయం ఉపాధికి ప్రోత్సాహం

**- ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం**

**కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)**

**- మహిళల ఆర్థిక అభివృద్ధికి అండగా ఉంటామని వెల్లడి**



**ఉప్పల్, జూన్ 27 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ బీరప్పగడ్డలోని బొమ్మల కాంప్లెక్స్ వద్ద రక్షణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళల స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ దీపక్ జాన్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ప్రత్యేక అతిథిగా పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఎంతో అవసరమని అన్నారు. కుట్టు మిషన్, టైలరింగ్, మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీ వంటి శిక్షణలు మహిళలను స్వయం ఉపాధి దిశగా నడిపిస్తాయని తెలిపారు. ప్రతి మహిళ స్వావలంబన సాధించి కుటుంబానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. మహిళల అభివృద్ధికి సంబంధించిన మంచి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సహకరిస్తానని పేర్కొన్నారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ దీపక్ జాన్‌ను కలిసి బీరప్పగడ్డ డివిజన్ అభివృద్ధి, మహిళా సంక్షేమ కార్యక్రమాలు, మైనారిటీల సంక్షేమంపై చర్చించారు.ఈ కార్యక్రమంలో బిషప్ ఫిలిప్స్, పాస్టర్ బీసీకే దేవదానం, పాస్టర్ గోనా నతానియేల్, పాస్టర్ జేసీ బాబు, పాస్టర్ ఎస్. యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.రక్షణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీదర్ల పుష్పరాజ్ మాట్లాడుతూ మహిళలు నైపుణ్యాలు నేర్చుకొని ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ఈ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, యువత, క్రైస్తవ మత పెద్దలు, సామాజిక కార్యకర్తలు, రక్షణ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## షాబాద్ గిరిజన తాండాలో ఘనంగా ముగిసిన సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్27:**

మెదక్ జిల్లా,టేక్మాల్ మండల పరిధిలోని షాబాద్ గిరిజన తాండాలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈసందర్భంగా ఉదయాన్నే ఆలయ ప్రాంగణంలో మహారాష్ట్ర పూజారి శేఖర్ మహారాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతనంగా నిర్మించిన ఆలయంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాలను ప్రతిష్టించారు.ఉదయం వేద బ్రాహ్మణ పండితులచే ఆలయం వద్ద హోమం పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం అన్నదివాస్ మంత్ర హోమం,కనక దివాస్ హోమం,మండప దేవత హోమం తదితర పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలు తిలకించడానికి మండల పరిధిలోని ఆయా తండాలకు చెందిన గిరిజన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సేవాలాల్ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లూనావత్ ప్రభు,ఉప సర్పంచ్,బానావత్ దర్యా నాయక్, విద్యుత్ శాఖ జూనియర్ లైన్మెన్ రమావత్ శంకర్ నాయక్, గ్రామ పాలకవర్గం సభ్యులు, ఆయా తండాల పెద్దలు,వసురామ్ నాయక్,రమేష్, లునావత్ శంకర్, తుకారం,కిషన్ నాయక్,గ్రామ పంచాయతీ ఎలక్ట్రీషియన్ పరశురామ్ నాయక్,ఆయా తండాల యువతీ, యువకులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన భక్తులకు గత మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## కరకట్ట విస్తరణ పనులు వేగవంతం చేయాలి

**మంత్రి తుమ్మల -కరకట్టే భద్రాచలానికి శ్రీరామరక్ష.**



**భద్రాచలం, జూన్ 27 (మీడియా టుడే):** గోదావరి వరదలు 70 అడుగులకు పైగా వచ్చినా భద్రాచలం పట్టణంలోకి వరద నీరు ప్రవేశించకుండా కరకట్ట విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం భద్రాచలంలో నిర్మాణంలో ఉన్న కరకట్ట విస్తరణ పనులను మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించి నీటిపారుదల, జాతీయ రహదారుల శాఖ అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 1986లో సంభవించిన గోదావరి జలప్రళయాన్ని దృష్టిలో ఉంచుకుని కరకట్ట నిర్మాణం చేపట్టడం వల్ల భద్రాచలం పట్టణం, పరిసర ప్రాంతాలు వరద ముప్పు నుంచి రక్షణ పొందాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.38 కోట్లతో కరకట్ట విస్తరణకు నిధులు మంజూరు చేయడంతో పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.జాతీయ రహదారి వంతెన డిజైన్‌లో జాప్యం కారణంగా పనులు ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం ఎలాంటి అడ్డంకులు లేవని పేర్కొన్నారు. నీటిపారుదల, జాతీయ రహదారుల శాఖలు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రానున్న గోదావరి వరదలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తిచేసి భద్రాచలం పట్టణం, పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు పాయం వెంకటేశ్వర్లు,తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, నీటిపారుదల శాఖ అధికారులు, జాతీయ రహదారుల శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 1 నుంచి చెత్తను వేరు చేసి ఇవ్వాలి

**చెత్తను నాలుగు విభాగాలుగా విడదీసి తీసుకోవాలి**

**సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్-2026 అమలుకు కార్యాచరణ**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 27**

జూలై ఒకటవ తేదీ నుంచి జిల్లాలో చెత్త వేరు చేసి తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘన వ్యర్థాల నిర్వహణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జులై ఒకటవ తేదీ నుంచి చెత్తను వేరు చేయకుండా ఇవ్వరాదన్నారు. ఇండ్లలోని వ్యర్థాలను తడి చెత్తను గ్రీన్ డబ్బాలో, పొడి చెత్తను బ్లూ డబ్బాలో, సానిటరీ చెత్తను రెడ్ డబ్బాలో, హానికరమైన చెత్తను బ్లాక్ డబ్బాలలో విడదీసి, వేరువేరుగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హోటల్స్, హాస్టల్స్, పరిశ్రమలు, రెస్టారెంట్లు, ధాబాలు, హాస్పిటల్స్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు సొంతంగా వ్యర్థాల నిర్వహణ చేసుకోవాలన్నారు. వాటన్నింటికీ ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో చెత్త సేకరణ కోసం నాలుగు వేరు వేరు డబ్బాలు ఏర్పాటు చేయాలన్నారు.సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్-2026 అమలుకు కార్యాచరణ.. శాఖల సమన్వయం తప్పనిసరి జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు-2026ను సమర్థవంతంగా అమలు చేసి పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నాగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, ఎంపీడీవోలు, ఏపీవోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే



# మాజీ ఎమ్మెల్సీ నివాసానికి ఓటు సర్వే అధికారులు



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 27**
మెదక్ హవేలీ ఘనపురం మండలంలోని కూచన పల్లి గ్రామ శివారులో ఉన్న మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి నివాస గృహానికి ఎస్ ఐ ఆర్ సర్వేలో భాగంగా (ఓటరు సర్వే అధికారులు)బిఎల్వోలు చేరుకొని ప్రత్యేక సమగ్ర సవరణ , ఓటర్ సర్వే ప్రక్రియ గురించి వివరాలు తెలుసుకున్నారు. వారికి కావలసిన 2002 ఎన్నికల్లో పాల్గొన్న వివరాలను మరియు ఓటర్ హక్కు పై సమాచారం వారు ఇచ్చిన ఫామ్ లో నింపి ఇయాల్సిందిగా వారు కోరారని మాజీ ఎమ్మెల్సీ తెలిపారు. అనంతరం ఎన్యుమరేషన్ పత్రాలను సుభాష్ రెడ్డి కి అందజేశారు. పూర్తి సమాచారంతో ఓటర్ హక్కు ధ్రువ పత్రాలను సూచించి సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న బిఎల్వోలకు ఇంటింటి సర్వే ప్రక్రియలు లో ప్రతి ఓటరు పాల్గొనాలని సూచించారు. బి ఎల్ వో లకు కావలసిన సమాచారాన్ని ప్రజలు అందించి సహకరించాలని అన్నారు. సరియైన వివరాలు అందించి ఓటరు నమోదు చేసుకునే ప్రక్రియ లో సమయమనం పాటిస్తూ పూర్తి సహకారం బి ఎల్ ఓ లకు అందించాలని కోరారు. ఎన్యుమరేషన్ ఫామ్ నింపేటప్పుడు తప్పులు లేకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు.. ఎలాంటి నిర్లక్ష్యం చేసిన ఓటు పోయే ప్రమాదం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఓటర్ నమోదు ప్రక్రియ లో పాల్గొని బిఎల్వోలకు సహకరించాలని తెలిపారు. ఎస్ ఐ ఆర్ (సార్) సర్వేపై ప్రజలకు పూర్తి అవగాహన చేయాలని ఉద్దేశంతో బి ఆర్ ఎస్ పార్టీ మండలాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ తరఫున బి ఎల్ ఏ లు ఉన్నారని, ఏవైనా సమస్యలు ఉంటే వారిని సంప్రదించాలని అన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మణుగూరుకు డిప్‌సైడ్ బ్లాక్, ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులే జీవనాడి

**- “సేవ్ మణుగూరు”నినాదం కాదు...అవసరం**

**- 244.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు - 40 ఏళ్ల ఉపాధికి భరోసా**

**- ఏఐటీయూసీ ఉద్యమ బాటలో.. ఇతర కార్మిక సంఘాల వైఖరి ఏమిటి**

**- ఏరియాను సందర్శించిన సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్.వి. సత్యనారాయణ.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 24(మీడియా టుడే):**
మణుగూరు ప్రాంత భవిష్యత్తు, వేలాది మంది కార్మికుల ఉపాధి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు జీవనాధారంగా నిలిచిన సింగరేణి ప్రాజెక్టుల కొనసాగింపుపై ఇప్పుడు సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలన్న డిమాండ్, మణుగూరు ఓసీపీ ఎక్స్‌టెన్షన్‌కు అనుమతులు మంజూరు చేయాలన్న ఉద్యమం క్రమంగా ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంటున్నప్పటికీ, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, ఇతర కార్మిక సంఘాలు ఇప్పటివరకు స్పష్టమైన వైఖరిని ప్రకటించకపోవడం చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికే పీకేఓసీ డీప్‌సైడ్ ప్రాజెక్టులో 244.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు, 40 సంవత్సరాల జీవితకాలం, 6.25 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి పెంపు ప్రతిపాదనలు ఉండగా, మణుగూరు ఓసీ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు కూడా భవిష్యత్ ఉత్పత్తి, ఉపాధి అవకాశాల దృష్ట్యా కీలకంగా మారింది. ఈ రెండు ప్రాజెక్టులు మణుగూరు ప్రాంత ఆర్థిక, సామాజిక వ్యవస్థకు జీవనాడిగా నిలుస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

**మౌనంగా అధికార పార్టీ...**

.పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని, ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులకు అనుమతులు వేగవంతం చేయాలని వివిధ వర్గాల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నప్పటికీ అధికార పార్టీ నాయకత్వం నుంచి ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన వెలువడకపోవడం కార్మిక వర్గాల్లో చర్చకు దారితీసింది. ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ నేతలు, ప్రభుత్వ పెద్దలు ఈ అంశాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది

**.డైరెక్టర్ దృష్టిలో డిప్‌సైడ్, ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులు.**

మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్.వి. సత్యనారాయణ కేకేచ్‌పీ, పీకేఓసీ-2 గనులను సందర్శించి ఉత్పత్తి, రవాణా వ్యవస్థలపై సమీక్ష నిర్వహించారు. పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్ వేలం ప్రక్రియ, మణుగూరు ఓసీ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు, భవిష్యత్ ఉత్పత్తి అవసరాలపై అధికారులు ఆయనకు వివరించారు. మణుగూరు ప్రాంతంలో మరో 15-20 సంవత్సరాల పాటు ఉత్పత్తి కొనసాగాలంటే ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టులు అత్యంత కీలకమని అధికారులు వివరించగా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి వ్యవస్థలను బలోపేతం చేయాలని డైరెక్టర్ సూచించినట్లు తెలిసింది.ఇతర యూనియన్లు ఏ వైఖరి అవలంబిస్తాయి..?ఏఐటీయూసీ ఇప్పటికే “సేవ్ మణుగూరు” నినాదంతో ఉద్యమ బాట పట్టగా, మిగతా కార్మిక సంఘాలు కూడా ఈ అంశంపై తమ వైఖరిని స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని కార్మికులు అభిప్రాయ పడుతున్నారు. ఉత్పత్తి, రవాణా, సంక్షేమ అంశాలపై మాత్రమే కాకుండా భవిష్యత్ తరాల ఉపాధి, కొత్త ప్రాజెక్టుల సాధన, ప్రాంత మనుగడ వంటి అంశాలపై కూడా అన్ని యూనియన్లు ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలన్న డిమాండ్ వినిపిస్తోంది

**.ఇది ఒక్క సంఘం పోరాటం కాదు.. ప్రాంత భవిష్యత్తు కోసం ఉద్యమం.**

.మణుగూరు మనుగడకు సంబం ధించిన ఈ అంశం కేవలం కార్మిక సంఘాల సమస్య మాత్రమే కాదని, వేలాది కుటుంబాల జీవనాధారానికి సంబంధించిన అంశమని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, వివిధ కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వర్గాలు, యువజన సంఘాలు, సామాజిక సంస్థలు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు ఒకే వేదికపైకి రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

**మరో ఇల్లందు.. మరో కొత్తగూడెం కాకూడదంటే..!**

గతంలో గనుల ఉత్పత్తి తగ్గడం, కొత్త ప్రాజెక్టులు లేకపోవడం వల్ల ఇల్లందు, కొత్తగూడెం ప్రాంతాల్లో ఏర్పడిన పరిస్థితులను మణుగూరు ఎదుర్కోకూడదంటే ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పలువురు గుర్తుచేస్తున్నారు. బొగ్గు ఉత్పత్తి తగ్గితే దాని ప్రభావం కేవలం సింగరేణి కార్మికులపైనే కాకుండా వ్యాపారులు, రవాణా రంగం, చిన్న చిన్న ఉపాధి రంగాలు, విద్యాసంస్థలు, వైద్య రంగం సహా మొత్తం ప్రాంత ఆర్థిక వ్యవస్థపై పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.‘

**మన బొగ్గు మనకే’ అనే నినాదం బలపడుతోంది..**

మణుగూరు ఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని, ఇతర సంస్థలకు అప్పగించరాదనే డిమాండ్ బలపడుతోంది. 135 సంవత్సరాల అనుభవం కలిగిన సింగరేణి సంస్థ చేతుల్లోనే ఈ బొగ్గు సంపద ఉంటే స్థానికులకు ఉపాధి, ప్రాంతానికి అభివృద... రాష్ట్రానికి ఆదాయం లభిస్తుందని కార్మిక వర్గాలు, ప్రజా సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

**సేవ్ మణుగూరు సాధ్యమవ్వాలంటే..?**

పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెరగాలి.మణుగూరు ఓసీపీ ఎక్స్‌టెన్షన్‌కు అవసరమైన పర్యావరణ, అటవీ అనుమతులను వేగవంతం చేయాలి. అన్ని కార్మిక సంఘాలు ఉమ్మడి కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేయాలి. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు ఢిల్లీ స్థాయిలో ప్రత్యేక చొరవ తీసుకోవాలి. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలి. ప్రభావిత గ్రామాల పునరావాసం, పర్యావరణ పరిరక్షణపై స్పష్టమైన విధానాలు అమలు చేయాలి.
- ప్రజా సంఘాలు, వ్యాపారవేత్తలు, మేధావులు, ఉద్యోగులు, సాధారణ ప్రజలు ఉద్యమంలో భాగస్వాములు కావాలి.

**మణుగూరు కోసం ఎవరు ముందుకొస్తారు..?**

మణుగూరు భవిష్యత్తు గురించి ఆందోళన వ్యక్తమవుతున్న ఈ సమయంలో రాజకీయ భేదాలు, సంఘాల మధ్య విభేదాలు పక్కనబెట్టి అందరూ ఒకే వేదికపైకి వస్తారా..? అధికార పార్టీ నాయకత్వం స్పందిస్తుందా..? ఇతర కార్మిక సంఘాలు ఉద్యమంలో భాగమవుతాయా..? ప్రజా సంఘాలు, వ్యాపార వర్గాలు తమ గళాన్ని వినిపిస్తాయా..? అనే ప్రశ్నలకు సమాధానం రానున్న రోజుల్లో తేలనుంది.ఎందుకంటే...సింగరేణి ఉంటేనే మణుగూరు ఉంటుంది..మణుగూరు ఉంటేనే వేల కుటుంబాల భవిష్యత్తు ఉంటుంది..అందుకే “సేవ్ మణుగూరు” ఇప్పుడు ఒక నినాదం కాదు... కాలానుగుణ అవసరం.


# పాఠశాలను సైతం బంక్ కొట్టిస్తున్న చిన్నారుల జంతు ప్రేమ



**కోదాడ, జూన్,27 (మీడియా టుడే)-:**
చిన్న వయస్సునుండే జంతువులపై మమకారం పెరిగిపోతున్న రోజులు, వాటి సంరక్షణకు పాఠశాలకు ఎగనామం పెట్టడానికి కూడా వెనుకాడడం లేదు. ఏదో ఆటవిడుపుగా, పిల్ల చేష్టలతో అనుకుంటే పొరపాటే. జంతువులపై ప్రేమని నర నరాన నింపుకొని వాటి ఆరోగ్యం కోసం నిత్యం తపించే అసలు సిసలు జంతు ప్రేమికులుగా కనిపిస్తున్న చిన్నారులు . వివరాల్లోకి వెళ్తే నాలుగవ తరగతి చదువుతున్న ఒక పిల్లాడు తన పెంపుడు కుక్కని ఎవరో గుర్తు తెలియని వారు రాయితో కొడితే తలకి గాయం అవ్వడం తో వైద్యం కోసం కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకు వచ్చారు . తన కుక్క కి వైద్యం చేయిస్తూనే వైద్యశాల లోపలికి ప్రవేశిస్తున్న కుక్కలను చూసిన వెంటనే హస్కీ, రాట్ వీలర్ , అంటూ విదేశీ కుక్కల ను గుర్తుపడుతూ కుక్కల జాతుల పేర్లు ట క ట కా చెప్పేస్తూ అందరినీ అబ్బుర పరుస్తున్నారు పిల్లలు. అలాగే తన పెంపుడు కోళ్ల కి కాళ్ళు విరిగితే ఇంట్లో వాళ్ళు పట్టించుకోవడం లేదని, వాటిని కోసి వండుకుని తిందామని అనడంతో తట్టుకోలేని బాలుడు పాఠశాలకు వెళ్లకుండా కోళ్లను పట్టుకొని వైద్యం కోసం పశువైద్యశాలకు వచ్చారు . చూడడానికి చిన్న బాలుడే అయినా కోళ్ల జాతులను , పందెం కోళ్ల గురించి అనర్గళంగా మాట్లాడుతున్నారు. చిలుకూరు మండలం జానకి నగర్ గ్రామానికి చెందిన కాలేజీ విద్యార్థి పోటీ పరీక్షలతో బిజీగా ఉన్నా ఉదయం కోడిపిల్లను కుక్క కరిస్తే గాయాలకుట్లకి కోదాడ పశువైద్యశాలకు పరుగెత్తుకు వచ్చారు. స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య కుక్కను, కోళ్లను పరీక్షించి, కుక్క తలకి కుట్లు వేసి, విరిగిన కోళ్ల కాళ్లకు సిమెంటు కట్లు వేసి , కుక్క కరిచి గాయాలైన కోడిపిల్లకు శస్త్ర చికిత్స నిర్వహించారు. అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ పిల్లలో జంతువుల పట్ల అమితమైన ప్రేమానురాగాలు ఎక్కువని, వారికేమైనా పట్టించుకోరుకానీ, వాటికేమైనా అయితే తట్టుకోలేరని అందుకే పాఠశాల ఎగ్గొట్టి మరీ వైద్యం కోసం వచ్చారని, అదే విషయం పిల్లలతో ముచ్చటిస్తే జంతు ప్రేమతో పాటు చదువన్నా ఇష్టమేనని అందుకే మధ్యాహ్నం పాఠశాలకు వెళ్తామని చెప్పడం వారి చదువుతో పాటు , జంతుప్రేమ సైతం నిష్కల్మషం అని అన్నారు. చికిత్సా కార్యక్రమములో సిబ్బంది సాయికృష్ణ, కరుణ్, సాగర్ పాల్గొన్నారు

## కన్నాయిగూడెం ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను

# ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో



**ములుగు జిల్లా కన్నాయిగూడెం జూన్27(మీడియా టుడే)**

ములుగు జిలా కన్నాయిగూడెం మండలంలోని విద్యాసంస్థల్లో ఐటీడీఏ ఏటూరునగరం ప్రాజెక్ట్ ఆఫీసర్ పీవో శ్రీ లెనిన్ వత్సల్ టోప్పో, ఐఏఎస్ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కన్నాయిగూడెం ఆశ్రమ్ హైస్కూల్ బాలుర పాఠశాల, మరియు గంగుగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి విద్యా ప్రమాణాలు, వసతులను పరిశీలించారు.పాఠ్యపుస్తకాల పంపిణీపై ఆరా:కన్నాయిగూడెం ఆశ్రమ్ హైస్కూల్ సందర్శనలో భాగంగా, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడితో పీవో మాట్లాడారు. పుస్తకాల సరఫరా సరిపోతోందా విద్యార్థులకు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదులలో విద్యార్థుల వద్దకు వెళ్లి వారి పఠన, అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరీక్షించారు.వసతుల పరిశీలన - వంట గది తనిఖీ:పాఠశాలలోని ఆర్ఓ వాటర్ ప్లాంట్ పనితీరును, బోర్‌వెల్ నీటి సరఫరాను పీవో తనిఖీ చేశారు. తరగతి గదులు, వసతి గృహాలు హాస్టల్ రూములు సిబ్బంది గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. వంటగదిని సందర్శించి, ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం వండుతున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థులకు సరిపడా, పోషకాలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని వంట సిబ్బందిని ఆదేశించారు. అలాగే పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్‌ను పద్ధతిగా అభివృద్ధి చేయాలని సూచించారు.పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి:ఎస్ఎస్‌సి (10వ తరగతి) విద్యార్థులతో పీవో లెనిన్ వత్సల్ టోప్పో ప్రత్యేకంగా మాట్లాడారు. వారి చదువు, ప్రతిభను అంచనా వేయడంతో పాటు వసతి, నీటి సరఫరా, క్రీడలు మరియు ఇతర ఆటల పోటీల్లో పాల్గొనడంపై విద్యార్థుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. పాఠశాల ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, బడిబాట కార్యక్రమం ద్వారా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని మరింత మెరుగుపరచాలని ప్రధానోపాధ్యాయుడిని, ఉపాధ్యాయులను ఆదేశించారు. గంగుగూడెం పాఠశాల తనిఖీ:అనంతరం గంగుగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పీవో తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలను (రిజిస్టర్లను) పరిశీలించి, ఆ రోజు హాజరైన వారి వివరాలను సరిచూశారు. చిన్నారి విద్యార్థులతో మాట్లాడి వారి చదువు నైపుణ్యాలను పరిశీలించారు. బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో బలాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఈ సందర్భంగా పీవో స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ నూతన మండలాధ్యక్షునికి ఘనంగా సన్మానం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు.

**త్రిపురారం మండలం నల్లగొండ జిల్లా - మీడియా టు డే**



కాంగ్రెస్ పార్టీ త్రిపురారం మండల అధ్యక్షుడిగా ఇటీవల నూతనంగా ఎన్నికైన అల్లంపల్లి జానయ్య ను మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి మరియు మాజీ యం.పి.పి గొ. సలహాదారులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు ,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు జానయ్య కు శుభాకాంక్షలు తెలియజేస్తే,పార్టీ బలోపేతానికి ఆయన సమర్థవంతంగా కృషి చేసి ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆకాంక్షించారు.మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలోమండల కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పార్టీ నాయకులు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్‌కు మున్సిపాలిటీ ప్రజలు సహకరించాలి

## -- హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా టౌన్- నల్లగొండ జిల్లా మీడియా టుడే**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో ( SIR) భాగంగా ఇంటింటికి వచ్చే బిఎల్ఓ ,లకు సహకరించండి. గురువారం నుండి ప్రారంభమైన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ( సర్ )లో భాగంగా హాలియా మున్సిపాలిటీ లోని వార్డులలో బిఎల్ఓ లు నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ౨ా.వా నెంబర్ 163 నీ పరిశీలించారు. అనంతరం చైర్మన్ గారు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 25 నుండి వచ్చే నెల 24 వరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ఎన్యూమరేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా బిఎల్వోలు, సూపర్వైజర్లు ఇంటింటికి వచ్చి ఓటరు ఎన్యూమరేషన్ ఫామ్స్ ఇస్తారని , ఇందులో పూర్తి వివరాలను నమోదు చేసి అవసరమైన డాక్యుమెంట్లను జతపరచి ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు.2022 లో నిర్వహించిన సవరణ కార్యక్రమం ఆధారంగా తీసుకొని మ్యాపింగ్ చేయడం జరిగిందని, మ్యాపింగ్ కాని వారి వివరాలు కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ఎక్కడ నివాసం ఉంటే అక్కడ ఓటరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఓ, అనిల్ కుమార్,8వ వార్డు కౌన్సిలర్ సలహాదారు ఎండి మజార్ మొయినుద్దీన్,కూన్ రెడ్డి కృష్ణారెడ్డి,తదితరులు ఉన్నారు.

# డాక్టర్ సౌశీల్య రాణి విజ్ఞప్తి

**- రేపటి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**- 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి**

**- ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలియో కేంద్రాల్లో సేవలు**

**- తల్లిదండ్రులు పిల్లలను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని సూచన**



**ఉప్పల్, జూన్ 27 (మీడియా టుడే ప్రతినిధి):**
రేపు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సౌశీల్య రాణి కోరారు.జిల్లాలో రేపు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. నవజాత శిశువుల నుంచి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయనున్నట్లు వెల్లడించారు.సాధారణ టీకాల కార్యక్రమం ద్వారా అన్ని టీకాలు పూర్తిగా వేసిన పిల్లలకు కూడా పల్స్ పోలియో కార్యక్రమంలో ఇచ్చే అదనపు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు.పోలియో చుక్కలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, మెట్రో స్టేషన్లు, బస్ స్టాండ్లు మరియు ఏర్పాటు చేసిన ఇతర పల్స్ పోలియో కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలను సమీపంలోని పోలియో కేంద్రానికి తీసుకువెళ్లి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ సౌశీల్య రాణి విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఐఆర్--2026 విజయవంతానికి ఇంటింటికీ వచ్చే బీఎల్ఓలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలి

**ఓటరు జాబితా సమగ్ర సవరణలో ప్రతి కుటుంబం బాధ్యతగా పాల్గొనాలి**

**జిల్లావ్యాప్తంగా 303 బీఎల్ఓలు, 30 మంది సూపర్వైజర్లతో**

**ఇంటింటి ఓటరు ధృవీకరణ ప్రక్రియ**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా జూన్27(మీడియా టుడే)**
భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇంటింటికీ వచ్చే బూత్ స్థాయి అధికారులకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు ,శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓటరు జాబితాను మరింత ఖచ్చితత్వంతో, పారదర్శకంగా రూపొందించేందుకు ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. జిల్లాలో ప్రతి ఇంటిని సందర్శిస్తూ బీఎల్ఓలు ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారని పేర్కొన్నారు.ఈ ప్రక్రియలో ప్రతి కుటుంబానికి ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేయబడుతుందని, అందులో కుటుంబ సభ్యుల వివరాలు, పేరు, వయస్సు, చిరునామా, ఓటరు నమోదు సంబంధిత వివరాలను పరిశీలించి సరైన సమాచారం అందించాలని సూచించారు.ఒకే వ్యక్తి పేరు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉంటే తొలగించడం, మరణించిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించడం, కొత్తగా అర్హత పొందిన ఓటర్లను చేర్చడం, తప్పులున్న వివరాలను సరిచేయడం వంటి ముఖ్యమైన ప్రక్రియలు ఈ కార్యక్రమంలో భాగమని తెలిపారు.జిల్లాలో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు 303 మంది బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ తిరుగుతూ సమాచారం సేకరిస్తుండగా, వారి పనిని పర్యవేక్షించేందుకు 30 మంది సూపర్వైజర్లు పనిచేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా కార్యక్రమ నిర్వహణ కోసం 9 మంది సహాయ ఎన్నికల నమోదు అధికారులు , మొత్తం ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఒక ఎన్నికల నమోదు అధికారి ప్రత్యేక బాధ్యతలతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఎన్నికల సిబ్బందికి ప్రజలు ఎలాంటి అపోహలు లేకుండా పూర్తి వివరాలు అందించి సహకరించాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో కోరారు.

# పిడుగుపాటుకు 22 ఆవులు మృతి

**బాధితుడిని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు**

**ములుగు జిల్లా తాడ్వాయి మండలం**

**అంకంపల్లి గ్రామం జూన్ 27(మీడియా టుడే)**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం అంకంపల్లి గ్రామంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఒక్కసారిగా పిడుగు పడటంతో గ్రామానికి చెందిన రైతు మంకిడి సమ్మయ్య కు చెందిన 22 ఆవులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాయిఘటనా స్థలాన్ని పరిశీలించిన నాయకులు ఈ విషయం తెలుసుకున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు తాటి కృష్ణ కాకులమర్రి ప్రదీప్ రావు తదితరులు అంకంపల్లి గ్రామాన్ని సందర్శించి, మృతి చెందిన ఆవులను పరిశీలించారుజిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు గారు బాధితుడితో ఫోన్లో మాట్లాడి, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుంటూ వారిని ఓదార్చారు. ఆవులను నమ్ముకుని జీవిస్తున్న పేద రైతు కుటుంబానికి ఇంత పెద్ద నష్టం జరగడంపై స్థానికులు మరియు పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించి బాధితునికి తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో తాటి కృష్ణ, ప్రదీప్ రావు, కాటాపురం సర్పంచ్ దిద్ది మోహన్రావు, బీరెల్లి సర్పంచ్ విజయ,చంద్రం,మాజీ జెడ్పిటిసి పులసం సరోజనా,పురుషోత్తం ,పోదేంక్రిష్ణప్రాసద్, మాజీఎంపీపీ కోందురి నరేష్,మాజీ ఎంపిటిసి దానకనర్సింహరావు, దిలావర్ ఖాన్ ఉపసర్పంచ్ పాలకుర్తి బాబు, యలవర్తి శ్రీనివాసరావు, వహీద్, రోషయ్య,బేజ్జురి శ్రీకాంత్, రామక్రిష్ణ, గోప్ప స్వామి,తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## ఓటర్ జాబితా పై ప్రత్యేక సమగ్ర రివిజన్‌ను సమర్ధవంతంగా నిర్వహించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్**



**కోదాడ, జూన్ 27 (మీడియా టుడే)–:** ఎలక్షన్ కమిషన్ సర్ పేరుతో నిర్వహించే ఓటర్ జాబితా పై ప్రత్యేక సమగ్ర రివిజన్ ను సమర్థవంతంగా నిర్వహించి ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు స్థానిక కోదాడ పట్టణం సుందరయ్య భవనంలో శనివారం జరిగిన కోదాడ నియోజకవర్గ స్థాయి బిఎల్ఎ ల నియామక సమావేశం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది ఈ యొక్క సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాములు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడు ఓటు హక్కు కలిగి ఉండాలని ఆయన అన్నారు సర్ పేరుతో వివిధ గ్రామాలలో అర్హత కలిగిన ఓటర్లను తొలగిస్తే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఓటర్ జాబితా పై ప్రత్యేక సమగ్ర రివిజన్ ను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రతి బూతులో సమర్థవంతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ యొక్క సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా పట్టణ నాయకులు కోటగిరి వెంకటనారాయణ కోదాడ మండల కార్యదర్శి అల్సగానీ బ్రహ్మయ్యసిపిఎం చిలుకూరు మండల కార్యదర్శి నాగటి రాములు లింగయ్య రాముడు గోపి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 30న జరిగే సిగాచి సంస్మరణ సభ పోస్టర్‌ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ నాయకులు

**హాజరు కానున్న మాజీ మంత్రి హరీష్ రావు, శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**బిపిఎల్ చౌరస్తాలోని సభ ప్రాంగణాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు**



**ఇస్నాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 27 :**
సిగాచి పరిశ్రమ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల స్మారకార్థం ఈ నెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు బీపీఎల్ చౌరస్తా, ఇస్నాపూర్‌లో నిర్వహించనున్న సిగాచి బాధితుల సంస్మరణ సభ పోస్టర్‌ను పటాన్ చెరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మోట సుమలత శ్రీకాంత్ యాదవ్ తో కలిసి పటాన్ చేరు మండల ఇంచార్జ్, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సిగాచి ప్రమాదం దేశ పారిశ్రామిక చరిత్రలో ఒక విషాదకర ఘటనగా నిలిచిపోయిందన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు నివాళులర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సిగాచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించడంతో పాటు, కుటుంబ సభ్యులకు శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సంస్మరణ సభకు తెలంగాణ మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలియజేయాలనుకునే ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని గడీల శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య , బీఆర్ఎస్వీ నాయకులు మేరాజ్ ఖాన్ , ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్స్ మచ్చ కిషోర్ రెడ్డి, బూరిగారి నరేందర్ రెడ్డి, వడ్డే గడ్డ రాజు, గొంగోళ్ల నవీన్ రెడ్డి, పెలిమెల వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి, బండ రాజు, ఐలాపూర్ మాణిక్ యాదవ్, పాశంమైలారం గ్రామ అధ్యక్షుడు చంద్రశేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక మొహర్రం పండుగ: ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**నిడమనూరు మండలం– నల్లగొండ జిల్లా. మీడియా టుడే**
నిడమనూరు మండలం, ముకుందాపురం గ్రామంలో ముకుందాపురం ముస్లిం మొహర్రం కమిటీ ఆహ్వానం మేరకు మొహర్రం పండగ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి గారు. మొహర్రం పండుగ సందర్భంగాముకుందాపురం గ్రామంలో పీర్ల కొట్టం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ గారిని ముస్లిం సోదరులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గారు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతిక మొహర్రం పండగ అని, గ్రామాలలో కులాలకు,మతాలకి అతీతంగా అలైబలై అనుకుంటూ జరుపుకునే పండుగనే మొహరం అని అన్నారు. ముస్లిం సోదరులు త్యాగాలను స్మరించుకుంటూ మొహర్రం పండుగలు జరుపుకుంటారని తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోస్థానిక సర్పంచ్ పద్మసత్యం, మాజీ ఎంపీటీసీ శ్రీను,మాజీ సర్పంచ్ శంకర్ యాదవ్,మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ సలీం,ఉప సర్పంచ్ సంతోష్,మరియు వార్డు మెంబర్లు,మొహర్రం కమిటీ సభ్యులు అక్బర్, మహమ్మద్ పాషా,రంజాన్, హజరత్,వలి,జానీ మియా, మదర్ హుస్సేన్,హుస్సేన్, ముస్లిం మైనార్టీ నాయకులు, గ్రామ పెద్దలు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఫిజికల్ డాక్యుమెంట్స్ సమర్పణకి ఇక చెల్లు

**డిజిటల్ తెలంగాణ వైపు అడుగులు**

**కుల, ఆదాయ, నివాస, బర్త్ మరియు డెత్, అగ్రికల్చరల్ మార్కెట్ వాల్యూ , గ్యాప్, కుటుంబ ధృవీకరణ పత్రాలకు**

GPO eT]jáTT RI **లకు ప్రత్యేక మీసేవ మొబైల్ యాప్ - దరఖాస్తుదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదు**

**తప్పుగా డాక్యుమెంట్స్ అప్లోడ్ చేస్తే చర్యలు తప్పవు - సదరం పోర్టల్ పై శిక్షణ కార్యక్రమం**

**ఇకపై మీ సేవలో డిజిటల్ రశీదులు - అధిక రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ - మీసేవ కమిషన్ పెంచినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ములుగు మీసేవ బృందం**




**ములుగు జిల్లా జూన్27(మీడియా టుడే)**
రాష్ట్రంలో పౌర సేవలను పారదర్శకంగా వేగవంతంగా అందించేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. గ్రామ పాలనాధికారులు మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వినియోగించుకునే విధంగా ప్రత్యేక మొబైల్ అనువర్తనాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇకపై పౌర సేవల దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, రెవెన్యూ సిబ్బంది నివేదికల సమర్పణ తదితర ప్రక్రియ మొత్తం ఆన్లైన్ విధానంలోనే కొనసాగనుంది. కాగిత రహిత విధానం అమలులోకి రావడంతో సమయానికి సేవలు అందడం, పారదర్శకత పెరగడం జరుగుతుందని ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తెలిపారు. ప్రస్తుతం ఆదాయం,కులం, నివాసం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, లేట్ రిజిస్ట్రేషన్ బర్త్ మరియు డెత్, అగ్రికల్చరల్ మార్కెట్ వాల్యూ , గ్యాప్ సర్టిఫికెట్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. మీసేవ ద్వారా అప్లై చేస్తే దరఖాస్తు తొలుత గ్రామ రెవెన్యూ పాలనాధికారి(జీపీవో)కి లాగిన్‌లోకి వస్తుంది. ఆయన విచారణ తర్వాత మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్(ఎంఆర్ఐ)కి, తదనంతరం ఆర్ఐ నేరుగా తహసీల్దార్ లాగిన్‌కి చేరవేరుస్తారని ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ తెలిపారు. కొత్త విధానం ప్రకారం మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకున్న వెంటనే దరఖాస్తుదారుడికి రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ కు ఒక ఎస్ఎంఎస్ వస్తుంది. అందులో అప్లికేషన్ నెంబర్ సర్వీసు పేరు చెల్లించిన ఫీజు వివరాలతో పాటు ఒక హైపర్ లింక్ ఉంటుంది. పౌరులు ఆ లింకు పై క్లిక్ చేసి తమ రసీదును ఎప్పుడైనా వీక్షించవచ్చు డౌన్లోడ్ చేసుకోవచ్చు లేదా ప్రింట్ తీసుకోవచ్చు సర్టిఫికెట్ చేతికి వచ్చేవరకు ఈ ఎస్ఎంఎస్ ను సురక్షితంగా ఉంచుకోవాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ సూచించారు. దీనివల్ల కాగితాలు పోగొట్టుకునే భయం ఉండదు అలాగే మీసేవ అప్లికేషన్లో సదరు మెసేజ్ తిరిగి పంపించే సౌకర్యాన్ని కల్పించారని ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ తెలిపారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఇప్పుడు అందుబాటులో ఉండి జూణ గైడ్లైన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. ఆపరేటర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని రకాల మీసేవ, భూభారతి మరియు మిగతా ఆన్లైన్ సర్వీస్ లను ప్రజలకు అందించాలని సూచించారు. మీసేవ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తాసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆదేశించారు. కళ్యాణ లక్ష్మి, బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు. నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తెలిపారు. అదేవిధంగా ములుగు జిల్లాలో ఉన్న అందరూ మీసేవ ఆపరేటర్లకి సదరం (ఖణ×ణ) పోర్టల్ పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మీసేవ ఆపరేటర్లకి అందరూ కమిషన్ పెరిగినందున ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్, డిస్ట్రిక్ట్ మేనేజర్ విజయ్ మరియు రాకేష్లను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. తెలంగాణ ప్రభుత్వానికి గౌరవ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు మీ సేవ కమిషనర్ రవికిరణ్ గార్లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ విజయ్ ఏ రాకేష్, ములుగు జిల్లా మీసేవ ఆపరేటర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.



## పల్స్ పోలియో చుక్కలను సద్వినియోగం చేసుకోవాలి

**వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్**



**కుల్కచర్ల, జూన్ 27(మీడియా టుడే):**
పల్స్ పోలియో చుక్కలను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ అన్నారు. శనివారంనాడు మండల కేంద్రములో పల్స్ పోలియో చుక్కలు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 0–5 సంవత్సరాల లోపు పిల్లలు అందరూ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్నిసద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు మండల వ్యాప్తంగా మొత్తం 38 బూతులలో 160 మంది సిబ్బంది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ ,ఎంఎల్‌ఎచ్ పి డాక్టర్ మాధురి ,హెల్త్ అసిస్టెంట్స్ వెంకటయ్య , పిహెచ్ సి వైద్య సిబ్బంది ఆముదాల గడ్డ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## 34వ వార్డు ఎర్రకుంట వాగు పూడికతీత పనులు ప్రారంభం

**వరద నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు.**

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు**



**కోదాడ, జూన్ 27 (మీడియా టుడే)–:**
?వర్షా కాలంలో పట్టణ ప్రజలకు వరద ముంపు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఏర్నేని కుసుమ వెంకటరత్నం బాబు తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలోని 34వ వార్డు ఎర్రకుంట వాగులో పూడికతీత, గుర్రపు డెక్క పేరుకు పోయిన వ్యర్థాల తొలగింపు పనులను ఆమె స్వయంగా పరిశీలించి ప్రారంభించారు.?ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ గతంలో భారీ వర్షాలు కురిసిన సమయంలో వాగులో పూడిక, వ్యర్థాల కారణంగా వరద నీరు సాఫీగా ముందుకు సాగక పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకే వర్షాలు పడకముందే ముందస్తు చర్యలతో వాగును శుభ్రం చేయిస్తున్నామని వివరించారు. వరద నీరు ఎలాంటి అడ్డంకులు లేకుండా సాఫీగా వెళ్లేలా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, స్థానిక కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండు, 33 వ వార్డు కౌన్సిలర్ పగిడిపల్లి ఏసు పాదం, డి ఈ సాయి లక్ష్మి, తోట శ్రీను, పుల్లయ్య, గోపయ్య, తిరుప్ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు..

## బొల్లారంలో ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**బొల్లారం ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 27 :**
అమీన్ పూర్ సర్కిల్ పరిధిలోని బొల్లారం డివిజన్ వార్డు కార్యాలయంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. స్వయం సహాయక గ్రూపు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిర మహిళా శక్తి చీరలను పటాన్ చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభ్యున్నతిలో స్వయం సహాయక సంఘాలు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు అందిస్తున్న రుణాలతో మరింత అభివృద్ధి చెందాలని మహిళలకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, యుసిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

**ఎవరి వద్ద డబ్బులు తీసుకోలేదు**

**-విలేకరుల సమావేశంలో బాధితుడు షేక్ ఇమామ్**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని, ఎవరి వద్ద డబ్బు తీసుకోలేదని దానవాయిగూడెం కు చెందిన షేక్ ఇమామ్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... విదేశాలలో తన కొడుకు ఉంటున్నాడని, దీనిని ఆసరాగా చేసుకుని తన తమ్ముడికి చెందిన ఇద్దరు అల్లుళ్ళు విదేశాలకు వెళ్లేందుకు ఏజెన్సీలను సంప్రదించి వీసా సహాయంతో విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నం చేశారని, ఏజెన్సీ చేసిన తప్పిదాలకు తమకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. తన సోదరుడు చేసిన అప్పులకు తనకు ఎటువంటి సంబంధం లేదని, తనకు ఆ డబ్బు ఇవ్వలేదని, తన వద్దనే మూడు లక్షలు అప్పుగా తీసుకున్నాడని ఆరోపించారు. తొలి దశలో ఏజెన్సీ చేసిన తప్పిదాలకు విదేశాలకు వెళ్లేందుకు రిజెక్ట్ అయిందని, రెండవ దఫా ప్రయత్నాలు ఇంకా కొనసాగుతున్నాయని అన్నారు. తనపై చేసిన తప్పుడు ఆరోపణలు అవాస్తవాలని ఇమామ్ సాహెబ్ ఖండించారు. సొంత తమ్ముడు కావడం వల్లనే తన అల్లుళ్లను విదేశాలకు పంపేందుకు తమ వంతు సహకారం అందించామని, ఏజెన్సీ చేసిన తప్పిదాలకు తమకు ఎటువంటి సంబంధం లేదన్నారు. విదేశాలకు వెళ్లే ఖర్చులు ఏజెన్సీ ఖాతాలోనే వేశారని అటువంటప్పుడు నేను ఎలా మోసం చేస్తానని ప్రశ్నించారు. తన సోదరుడు అంటే తనకు ప్రేమ ఉందని తన కుటుంబ సభ్యులకు ఏ ఆపద వచ్చిన ఆదుకున్నానని, భవిష్యత్తులో కూడా తమ సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ సామాగ్రిని వెంటనే అందజేయాలి

**-బాలల హక్కుల పరిరక్షణ వేదిక**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 27:**
యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి నీరటి పురుషోత్తం మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలు తెరిచినా గాని ఇప్పటివరకు పాఠశాలలో యూనిఫామ్ పిల్లలకు అందలేదు, పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ అరకొరగా అందజేయడం జరిగింది. విద్యార్థులు పాఠాలు నేర్చుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారు వెంటనే ప్రభుత్వం ఆలోచించి విద్యార్థులకు కావలసిన పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అందజేయాలని కోరుతున్నాను. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు అందని కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని సరఫరా చేయాలని ప్రభుత్వమును డిమాండ్ చేస్తున్నాను. బాలికల విద్యాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి పాఠశాలలలో లింగ సమానత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్,విద్యుత్తు వంటి కనీస వసతులు కల్పించాలని, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలని కోరుతున్నారు.

మీడియా టుడే
ఆదివారం,జూన్ 28, 2026

# అంబేద్కర్ కాలనీలో నూతన ఇందిరమ్మ గృహాలను ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు

మీడియా టుడే జిల్లా ప్రతినిధి
ఆదిలాలాబాద్ జూన్27



ఆదిలాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీ (వార్డు నం. 31)లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన నూతన గృహాలను రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ శనివారం ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందిన అస్మా బేగంల నూతన గృహం ను మంత్రులు ప్రారంభించి, ఇంటిని పరిశీలించారు. అనంతరం లబ్ధిదారును అభినందించి, వస్త్రాలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన సొంత ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును ఆహ్వానించిన పాములపర్తి గ్రామస్థులు

మర్కుక్, జూన్ 27 మీడియా టుడే



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో జూలై 1వ తేదీ నుండి అత్యంత వైభవంగా నిర్వహించ తలపెట్టిన బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును గ్రామస్థులు ఆహ్వానించారు. శనివారం రోజున హైదరాబాద్‌లోని హరీష్ రావు నివాసంలో పాములపర్తి గ్రామ బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రతిష్ఠాత్మక ఉత్సవాల వివరాలను ఆయనకు వివరించి, తప్పకుండా ఉత్సవాలకు రావాలని కోరారు. గ్రామస్థుల ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన హరీష్ రావు, మహోత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హరిపంతులు, మాజీ ఎంపీపీ పాండు గౌడ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్, గ్రామ సర్పంచ్ భవాని బాలకృష్ణ, వార్డు సభ్యులు శ్రీను, మహేష్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 27, 2026:



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 37, 51, 40 డివిజన్ లలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను మండల తహసిల్దార్ రఫతుల్లా, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అందిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. జూలై 24వ తేదీ వరకు నిర్వహించే సమగ్ర సవరణ ఇంటింటి కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని, ఈ క్రమంలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ల వద్దకు వెళ్లిన సమయంలో ఎన్యుమరేషన్ ఫారం అందించినప్పుడు బి ఎల్ ఓ యాప్ లో మార్క్ చేయాలని తెలిపారు. సదరు ఓటరు ఎన్యుమరేషన్ ఫారం నింపిన తరువాత తిరిగి సేకరించి యాప్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. మరణించిన వారు, గ్రామం వదిలి వెళ్ళిన వారు, 2 అంతకు మించి ఎపిక్ కార్డులు కలిగి ఉండడం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండేలా స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత తిరిగి సేకరించి బి ఎల్ ఓ యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణి

బాలాపూర్ మండలు న్యూస్,



తెలంగాణ రాష్ట్రశీ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణి చేయాలనీ జవీ రేవంత్ రెడ్డి గారు సంకల్పించారు ప్రశాంతి హిల్స్ డివిజన్ 58లో లెనిన్ నగర్ లో కిచన్న గారి లక్ష్మా రెడ్డి గారి ఆదేశాల మేరకు జూఎఛ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి చేతులమీదుగా స్థానిక మహిళా మణులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సామిడి చరణ్ రెడ్డి ,జి రవీందర్ రెడ్డి , వరికుప్పలశివ, మట్ట సత్యనారాయణ ,స్వామి నాయక్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు టిట్ల కృష్ణ జేయవర్ధన్ మరియు డ్వాక్రా గ్రూప్ మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో పాలన మరింత చేరువ

**పకడ్బందీగా భవిష్యత్తు ప్రణాళికలు రూపకల్పన**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతం కావడంపై అభినందనలు**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ ,**

**పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా అధికారులతో కలిసి సమీక్ష**

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శన**




రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే,జూన్ 27:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక తో పాలన ప్రజలకు మరింత చేరువ అయిందని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ, పర్యావరణ, అటవీ శాస్త్ర సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. మార్చి 6 వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 10 అంశాలతో వివిధ శాఖల ఆద్వర్యంలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు, భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ , పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ హాజరుకాగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పుష్పగుచ్ఛం అందజేసి.. స్వాగతం పలికారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు చేరవేయడం, భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించడమే లక్ష్యంగా మార్చి 6 వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు జిల్లాలో చేసిన అభివృధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, వివిధ ఫైళ్ల పరిష్కారం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంపై జిల్లా యంత్రాంగం రూపొందించిన పీపీటీ ప్రదర్శనను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీపరిశీలించారు .ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ , పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. ప్రతి శాఖ భవిష్యత్ కార్యాచరణను స్పష్టంగా నిర్దేశించుకుని, 99 రోజుల కార్యక్రమం ద్వారా సాధించిన విజయాలను డాక్యుమెంటరీ రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి, డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం, రోడ్డు భద్రతలో భాగంగా సీపీఆర్ శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య సంరక్షణ, ఇతర పనుల్లో పురోగతిపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అభినందించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఆర్ఓ జయశ్రీ, సీపీఓ శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వెంకట మాధవ రావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పశువైద్య అధికారి రవీందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు

# స్వగ్రామం వలిగొండలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సుడిగాలి పర్యటన

**ప్రజా సమస్యలపై ఆరా, చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం**

మీడియా టుడే వలిగొండ జూన్ : 27



భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం రోజు వలిగొండ పట్టణ కేంద్రంలో సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డితో పాటు సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పర్యటనలో భాగంగా పలువురు కుటుంబాలను పరామర్శించి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి ప్రాణమిత్రుడు రామచంద్రు ముదిరాజ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి, ఆ కుటుంబానికి రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "సొంత ఊరి ప్రజలంటే నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి నా వంతు సహాయం అందిస్తూనే ఉంటాను" అని తెలిపారు. ఎమ్మెల్యే అందించిన ఆర్థిక సహాయానికి రామచంద్రు ముదిరాజ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సమయంలో వెంటనే చేయూతనివ్వడం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య గ్రామ ఉపసర్పంచ్ మల్లమాధవి వెంకటేశం వార్డు మెంబర్లు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ సీనియర్ నాయకులు బత్తిని లింగయ్య గౌడ్ గరిషే రవి కాసుల వెంకన్న మైసోళ్ళ యాదగిరి ఎమ్మె మల్లేశం కొండూరు భాస్కర్ ఐటిపాముల రవీంద్ర కొండూరు సాయి పోలేపాక గోపాల్, పోలేపాక నరసింహ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ఛాత్రోన్‌కి గంజ్

**కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల యువత విద్యార్థుల భవిష్యత్తు ఆందోళనకరంగా ఉంది**

**యువత విద్యార్థుల కోసమే ఛాత్రోన్ కి గంజ్ ఉద్యమం**




జగిత్యాల మీడియా టుడే- జూన్ 27
కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజి ముఖేష్ కన్నా ఆధ్వర్యంలో జగిత్యాలలో "చాత్రోన్ కీ గూంజ్" కార్యక్రమాన్ని విద్యార్థులతో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య గారు,జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీంద్ల.వాణి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు దేశంలో విద్యార్థులు,యువకులు ,విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు అత్యంత ఆందోళనకరంగా మారాయని బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల విద్యార్థులు యువత భవిష్యత్తు ప్రమాదం లో పడిందని పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీలు ఉపాధి అవకాశాలు కొరత ద్వారా కేంద్ర ప్రభుత్వం విద్యార్థులను నిరుద్యోగ యువతను మోసం చేసిందని,ఈ పరిస్థితులకు నిరసనగా లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా విద్యార్థులు యువతతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలు అభిప్రాయాలు తెలుసుకుంటూ "చాత్రోన్ కీ గూంజ్ "ఉద్యమాన్ని ప్రారంభించారని దేశంలోని ప్రధాన నగరాలు ఈ ఉద్యమంలో భాగంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు విద్యార్థులు నిరుద్యోగ యువత సమస్యలను జాతీయ చర్చ అంశంగా మార్చడమే ఈ ఉద్యమ ప్రధాన ఉద్దేశం అని రాహుల్ గాంధీ విద్యార్థుల యువకుల సమస్యలు సూచనలను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని దేశ భవిష్యత్తు విద్యార్థుల కలల పైన ఆధారపడి ఉందని విద్యారంగంలో సమగ్ర సంస్కరణలు సాధించేందుకు కాంగ్రెస్ పార్టీతో కలిసి ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో పీసీసీ సభ్యులు గిరి నాగ భూషణం, పిసిసి సెక్రెటరీ బండ శంకర్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దయాల శరత్,ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు చెట్టే భార్గవ్,కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు ద్యావనపల్లి. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# సెర్ప్ ఆధ్వర్యంలో ఘనంగా "హెలెన్ కెల్లర్" జయంతి వేడుకలు

జగిత్యాల మీడియా టుడే- జూన్ 27



అమెరికా లోని అంబామా రాష్ట్రం లో జన్మించి, చిన్న తనం లోనే తీవ్రమైన జ్వరం తో చూపు, వినికిడి మరియు మాటలు లేకపోయి, అపారమైన ఆత్మవిశ్వసంతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన స్ఫూర్తిదాయకమైన హెలన్ కెల్లార్ గారి జయంతి సందర్భంగా ఈరోజు జిల్లా కేంద్రశీ లోని గ్రామీణభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు దివ్యంగుల సమక్షంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి యం. రఘువరణ్ మాట్లాడుతు అండత్వం, వికలాంగత అనేది శరీరానికే గాని,మనసు కు కాదని, ఆత్మవిశ్వశీతో ఏదైనా అనుకున్నది సాధించవచ్చున్నని హెలెన్ కెల్లర్ నిరూపించారాని, ఆమె అందులకు, దివ్యంగులకు ఆదర్శంగా నిలిచారాని, సెర్ప్ ఆధ్వర్యంలో ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ, సదరిమ్ ధ్రువీకరణ పత్రం ఉండి, పింఛన్ వస్తున్న ప్రతి ఒక్కరు స్త్రీ, పురుషుడు దివ్యంగుల సంఘాలలో చేరాలని, అందుకోసం సెర్ప్ సిబ్బంది అందుబాటులో ఉంటారని, వారి ద్వారా సంఘాలలో చేరాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి ఏ.భాస్కర్ మాట్లాడుతు దివ్యంగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేయడం జరుగుతుందనీ, అవసరమైన పరికరాలు, చికిత్సలకు కృషి చేయడం జరుగుతుందనీ అన్నారు. జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ పి. సునీత మాట్లాడుతు సెర్ప్ ఆధ్వర్యంలో దివ్యంగుల కోసం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ,ఉపాధి కోసం ప్రత్యేక యూనిట్ల ఏర్పాటు కూడా చేయడం జరుగుతుందనీ, అర్హులైన ప్రతి దివ్యంగులు తప్పనిసరిగా సంఘాలలో చేరాలని అన్నారు. అంతకుముందు హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పుల మాల వేసి, పువ్వులతో నివాళి అర్పించడం జరిగినది, ప్రత్యేక కేకు ను కోసి వేడుకలు నిర్వహించడం జరిగినది, మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన అంద కళాకారుడు రవి పాడిన పాటలు సభను ఉత్తేజ పరచడం జరిగినది, రవి కి శాలువా తో సన్మానం, ప్రత్యేక చేతి కర్రను అందజేయడం జరిగినది. జిల్లా దివ్యంగుల ప్రాజెక్టు మేనేజర్ ఎస్. రమేష్, జిల్లా పింఛన్ ప్రాజెక్టు మేనేజర్ నాగేశ్వర్ రావు, జిల్లా ఎపియం వి. గంగాధర్, కార్యాలయ సిబ్బంది విజయలక్ష్మి, భాగ్య, కిరణ్ పలువురు సిబ్బంది, ఆయా మండలాల నుండి దివ్యంగులు పాల్గొనడం జరిగినది.

# మంచిర్యాల జిల్లా కేంద్రంలో రాజాధికార సమరభేరి గోడ పత్రిక ఆవిష్కరణ

మందమర్రి / మీడియా టుడే,జూన్ 27 2026:



తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో కన్వీనర్ కోరే రంజిత్ కుమార్, కో కన్వీనర్ అరకటి రవీందర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ టెంకి శ్రీనివాస్ ల నాయకత్వంలో ఐబి చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్యాధికార సమరభేరి గోడపత్రికను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి కొమ్ముల ప్రవీణ్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న జులై 5వ తేదీన భువనగిరిలో నిర్వహించే భారీ బహిరంగ సభకు జిల్లా లోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మహేష్ వర్మ, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మహమ్మద్ లతీఫ్ ,మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కాలి సుధాకర్,పడాల శివతేజ, దాస్యపు దీపక్, పాకాల దినకర్, బూర రవీందర్, వాసాల అనిల్ ,రాజ్ కుమార్, దెబ్బటీ శంకర్, తగరం రాజకుమార్, భీమిని రమేష్, ఆడిచర్ల రూప దేవి పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకం దరఖాస్తుల స్వీకరణ

## మండల వ్యవసాయ అధికారి నవ్య

మంథని జూన్ 27 (మీడియా టుడే):



మంథని మండలం లోని కొత్త పట్టదారు పాస్ పుస్తకాలు పొందిన అర్హులైన రైతుల నుండి రైతు భరోసా పథకం కింద దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయినట్టు మండల వ్యవసాయ అధికారి డి..నవ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 నాటికి భూ భారతి ఆధారంగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. రైతులు దరఖాస్తు ఫారం,బ్యాంక్ పాస్ బుక్, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, పాస్ ఫోటోలు తీసుకువెళ్లి తమ విస్తరణ అధికారుల వద్ద దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే రైతు బరోసా పథకం లో నమోదైన రైతులు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు.

# మహిళ ఇద్దరు చిన్నారుల అదృశ్యం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 27:**



వేల్పూర్ మండలం అమీనాపూర్‌లో మహిళ తన ఇద్దరు చిన్నారులు అదృశ్యం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఓ మహిళ తన కుమారుడు, కుమార్తెతో కలిసి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడం సంచలనం సృష్టిస్తోంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 25 న వేల్పూర్ కు వెళ్తున్నట్లు చెప్పి ఇద్దరు పిల్లలతో సదరు మహిళ ఇంటి నుంచి వెళ్లిపోయింది. అయితే రాత్రి అయినా ఆమె ఇంటికి తిరిగి రాలేదు. మహిళ సెల్‌ఫోన్‌కు పలుమార్లు కాల్ చేసినా స్విచ్‌ఆఫ్ వస్తుండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఎంత వెతికినా ఎక్కడా ఆమె జాడ తెలియరాలేదు. దీంతో బంధువులు, పరిచయస్తుల వద్ద ఆరా తీసినా ప్రయోజనం లేకుండా పోయింది. చివరికి వేల్పూర్ పోలీసులను బాధిత కుటుంబ సభ్యులు ఆశ్రయించారు. ఘటనపై మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మహిళ, చిన్నారుల ఆచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. వివిధ కోణాల్లో విచారణ చేపట్టారు. వారి వివరాలు తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని వేల్పూర్ పోలీసులు తెలిపారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి:**

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 27 :**




కరీంనగర్ జిల్లాలో పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు.వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అర్హులైన 0-5సంవత్సరల పిల్లలకు చుక్కలు వేసేందుకు పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నేతృత్వంలో బస్టాండు, రైల్వేస్టేషన్లో, పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఇవే కాకుండా మొబైల్ టీంల ద్వారా సమస్యాత్మక ప్రదేశాల్లో ఇటుక బట్టీలు, భవన నిర్మాణ రంగాల ప్రాంతంలో, సిమెంట్ ఫ్యాక్టరీలు,క్వారీలు, బిక్షాటన కొరకు వలస వచ్చిన వారి అర్హులైన పిల్లలను గుర్తించి చుక్కలు వేస్తారని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్యం కేంద్రాలు, బస్తీ దవాఖాన్ లో,అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలను సిద్ధం చేశామని చెప్పారు. అప్పుడే పుట్టిన బిడ్డను మొదలుకొనిఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంతో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బందికి శిక్షణతో పాటు అవసరమైన సూచనలు అందించామని తెలిపారు.దూర ప్రాంతాలు,వలస కుటుంబాల పిల్లలను కూడా గుర్తించి ఒక్క చిన్నారి కూడా 'మిస్' కాకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని చెప్పారు.తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.గతంలో పోలియో చుక్కలు వేసినా మరోసారి వేయించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి మరింత పెరుగుతుందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు.

# ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తుంది

**-మంత్రి పొన్నం ప్రభాకర్**


**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 27 :**



ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొంతమంది కార్మిక సంఘాల నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన అన్నారు.ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో లతో కలిసి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రతి కార్మిక సంఘం నుంచి ఇద్దరు చొప్పున దాదాపు 30 మంది కార్మిక సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా 14 గంటల పాటు చర్చించి అందరి ఆమోదంతో ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి గుర్తు చేశారు.సమావేశంలో మొత్తం 32 డిమాండ్లలో 29 అంశాలు ఆర్టీసీ యాజమాన్యం పరిధిలో, మూడు అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నట్లు నిర్ణయించడం జరిగిందన్నారు. యాజమాన్యం పరిధిలో ఉన్న 29 అంశాల పరిష్కారానికి ఈడి ల కమిటీ ద్వారా ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పరిధిలో ఉన్న మూడు కీలక అంశాలైన ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలు, 2021 పీఆర్సీ, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం.పీఆర్సీ విషయంలో ప్రభుత్వం ప్రకటించిన 11 శాతం జూలై నెల జీతాల నుంచే అమల్లోకి రానుందని తెలిపారు.ఆర్టీసీ కార్మికుల మొదటి డిమాండ్ ఆర్టీసీ గుర్తింపు సంఘాలు ఎన్నికలు అని ఇప్పుడు మాట మార్చి ప్రజలను,కార్మికులను పక్కదోవ పట్టించడం సరికాదన్నారు.ఆర్టీసీ విలీనానికి సంబంధించి విధివిధానాలు రూపొందించే అధికారుల కమిటీలో కార్మిక ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలని సమావేశంలో కార్మికులు ఏకగ్రీవంగా నిర్ణయించారని మంత్రి పేర్కొన్నారు. అయితే ఆ కమిటీలో ఉండే కార్మిక నాయకులు గుర్తింపు పొందిన సంఘం నుంచి ఉండాలంటే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయం అందరి సమక్షంలో తీసుకున్నామని వెల్లడించారు.

# రైతు భరోసా దరఖాస్తులకు జూలై 5 వరకు అవకాశం

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 27**



ఏఈఓ తుమ్మ కీర్తి విజ్ఞప్తిఈ నెల (జూన్) 15వ తేదీ నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలుపొందిన రైతులురైతుభరోసా పథకం కోసందరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) తుమ్మ కీర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఇప్పటివరకు రైతుభరోసాపథకానికి దరఖాస్తు చేసుకోని కొత్త రైతులుమాత్రమేఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఇంతకుముందే దరఖాస్తు చేసుకునేవారు బ్యాంకు ఎకౌంటు మార్చుకోవాలన్న ఫోన్ నెంబర్లు మార్చుకోవాలన్నా సంప్రదించాలని కోరారు.దరఖాస్తుదారులు తమ భూమి పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ ప్రతులను జత చేసి దరఖాస్తు ఫారాన్ని పూర్తిగా నింపి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు (ఏఈవోలకు) జూలై 5వ తేదీలోగా సమర్పించాలని కోరారు.ఇప్పటికే రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందుతున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఏఈఓ తుమ్మ కీర్తి స్పష్టం చేశారు. రైతులు ఈ విషయాన్ని గమనించి,గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించి పథకం ప్రయోజనాలను పొందాలని ఆమె విజ్ఞప్తిచేశారు.

# ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్)పై ఎమ్మెల్యే బిఎల్ఏలతో సమీక్ష సమావేశం

**బి ఎల్ ఏలతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే : కుంభం అనిల్ కుమార్ రెడ్డి**





**మీడియా టుడే వలిగొండ జూన్ : 27**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణకు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏలు), కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వలిగొండలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, జూన్ 25 నుంచి జూలై 24 వరకు జరుగుతున్న "సార్" ప్రక్రియలో ప్రతి బూత్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని, జూలై 30న విడుదల కానున్న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నందున, కొత్తగా అర్హత పొందిన ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, ఇతర సవరణల విషయంలో ప్రజలకు పూర్తి సహకారం అందించాలని బిఏల్ఏలకు సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోవడం, వివరాల్లో పొరపాట్లు లేదా ఇతర లోపాలు కనిపిస్తే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయించాలని, ప్రతి బూత్‌లో పార్టీ నాయకులు, బూత్ కమిటీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రజల ఓటు హక్కును కాపాడడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ వ్యక్తం చేస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, ఇతర రాష్ట్రాల్లో తలెత్తిన వివాదాల తరహా పరిస్థితులు తెలంగాణలో పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాప రెడ్డి ఉప సర్పంచ్ మల్గా మాధవి వెంకటేశం వార్డు మెంబర్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మసుకు నరసింహ కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు చిట్టెడి జనార్దన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజమల్ల తిరుపతయ్య గుండు దానయ్య సీనియర్ నాయకులు వాకిటి అనంతరెడ్డి గరిసె రవి తుమ్మల యుగంధర్ రెడ్డి పలుసం సతీష్ మాజీ కోఆప్షన్ నెంబర్ ఎస్కే రసూల్, రేగు శ్రీనివాస్ మండల ఓబీసీ సేల్ అధ్యక్షుడు చిలకమర్రి కనకచారి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు వార్డు మెంబర్లు తదితరులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ

**పోలియో రహిత సమాజమే మన అందరి లక్ష్యం**

**నిజామాబాదు జూన్27 (మీడియా టుడే ప్రతినిధి):**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్నీ పురస్కరించుకొని ఈరోజు నిజాంబాద్ నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నుండి పల్స్ పోలియో పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ తెలిపారు. ఈ అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు భుజంగరావు జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ పోలియో నిర్మూలనపై నిండు జీవితానికి రెండు చుక్కలు, మనందరి పంతం పోలియో అంతం ,లాంటి అవగాహన నినాదాలను చేస్తూ బస్టాండ్ , తిలక్ గార్డెన్ చౌరస్తా మీదుగా డి ఐ ఓ ఆఫీసు వద్దకు చేరుకుంది.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికి జూన్ 28 ఆదివారం రోజున పల్స్ పోలియో చుక్కల మందును అందించాలని ఏ ఒక్కరు తప్పిపోకుండా పకడ్బందీ ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు .జూన్ 28 ఆదివారం బూతు వద్ద ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కల మందు వేస్తారని, బూతు వద్ద చుక్కల మందు వేయించని చిన్నారులకు జూన్ 29 , 30 తేదీలలో గృహ సందర్శన చేసి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు చుక్కల మందు అందించాలన్నారు. ఈ సందర్భంగా పోలియోపై అవగాహన కలిగించే పోస్టర్లను అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ర్యాలీ అనంతరం పోలియోనిర్మూలన పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రెస్ మీట్ నిర్వహించి అనేక విషయాలు తెలిపారు. జిల్లాలో ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులు మొత్తం 1,91,883, వీరందరికీ ఒక 1007 బూతులను ఏర్పాటు చేసినట్లు, పట్టణ కేంద్రాల్లో 241 బూతులను, గ్రామీణ ప్రాంతాల్లో 766 బూతులను, 37 ట్రాన్సిట్ బూతులను, 37 మొబైల్ బూతులను, 101 పర్యవేక్షణ అధికారులను, 4277 బూతు మెంబర్లను, 428 ఆరోగ్య కార్యకర్తలను, 1112 ఆశ కార్యకర్తలను,1501 అంగన్వాడీ కార్యకర్తలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం కోసం



2,11,100 పోలియో డోసుల ను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు .ముఖ్యంగా మారుమూల ప్రాంతాలు, తాండాలు, ఇటుక బట్టీలు, భవన నిర్మాణాలు జరిగే ప్రదేశాలు, మురికివాడలలో, హై రిస్క్ ఏరియాలలో ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను తప్పిపోకుండా ప్రతి ఒక్కరికి పోలియో చుక్కల మందు వెయ్యాలన్నారు. అదేవిధంగా అన్ని శాఖల సమన్వయంతో సహకారంతో బూతు స్థాయి నుండి ప్రతి గ్రామం, పట్టణంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జి జి హెచ్ సూపరింటెంట్ డాక్టర్ రాములు డిఐఓ డాక్టర్ అశోక్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సికందర్ నాయక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకన్న, డాక్టర్ నవ్య, డాక్టర్ వెంకటేష్, వైద్యాధికారులు డాక్టర్ అజ్మతునిస, డాక్టర్ సుసేన, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ ప్రతాప్,ఎస్ ఓ రాజేశ్వర్, డిప్యూటీ డెమో దుర్గారావు, డి హెచ్ ఈలు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, మనోహర్, సలీం, హెచ్ ఇ ఓ లు గోవర్ధన్, నాగరాజు,వెంకట్ రవి ,లింభారెడ్డి ,శంకర్, రవి చందర్, శాంత కుమారి పర్యవేక్షణ అధికారులు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ సర్కిల్ కార్యాలయంలో వార్షిక తనిఖీలు పూర్తి

**-పోలీసు కమీషనర్ గౌష్ ఆలం.**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 27 :**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ పోలీస్ శాఖలో పరిపాలనా దక్షత, పారదర్శకతను పెంపొందించే భాగంలో భాగంగా శనివారంనాడు తిమ్మాపూర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో వార్షిక తనిఖీలను సీపీ గౌష్ ఆలం నిర్వహించారు. ఈ సమగ్ర సమీక్షలో కార్యాలయ రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, మరియు ప్రజల ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియల సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు.తనిఖీల్లో భాగంగా కార్యాలయ ప్రాంగణంలోని అంతర్గత, బాహ్య పరిసరాల పరిశుభ్రతను సీపీ నిశితంగా పరిశీలించారు.కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. తిమ్మాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పరిధిలోని స్టేషన్ రికార్డులు, పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు మరియు వాటి దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించారు.తిమ్మాపూర్ సర్కిల్ పరిధిలోకి వచ్చే మూడు పోలీస్ స్టేషన్లయిన తిమ్మాపూర్, ఎల్.ఎమ్.డి కాలనీ మరియు చిగురుమామిడిల పనితీరుపై సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించిన సీపీ శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, మరియు స్థానిక సమస్యల పరిష్కారంపై చర్చించారు.ప్రస్తుతం సర్కిల్ పరిధిలోని అన్ని రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉందని, కేసుల దర్యాప్తు పురోగతి సంతృప్తికరంగా ఉందని సీపీ పేర్కొన్నారు. సుమారు నెల రోజుల క్రితమే బాధ్యతలు స్వీకరించిన కొత్త సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బొల్లం రమేష్, అప్పుడే సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటుండటాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్,ఎస్సైలు అన్వర్, గన్నేరువరం ఎస్సై నరేందర్ రెడ్డి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# SIR ప్రక్రియపై ఎమ్మెల్యే పాయంకు వివరించిన బీఎల్ఓలు

**- అర్హులైన ప్రతి ఓటరికి అవగాహన కల్పించాలి..**

**- పారదర్శకంగా SIR ప్రక్రియ నిర్వహించాలి: ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు, జూన్ 27 (మీడియా టుడే):**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన ఎస్ఐఆర్ దరఖాస్తు పత్రాలను అందజేశారు. అనంతరం ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, ఓటరు వివరాల ధృవీకరణ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేసే విధానంపై ఎమ్మెల్యేకు పూర్తి వివరాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని అన్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాలు, కాలనీలు, గిరిజన ప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ప్రక్రియపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు.దరఖాస్తుల సమర్పణ విధానం, అవసరమైన పత్రాలు, నమోదు ప్రక్రియ తదితర అంశాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించాలని బీఎల్ఓలకు సూచించారు. ప్రతి అర్హ పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నరేశ్, డీటీ రామారావు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, జిల్లా జనరల్ సెక్రటరీ పోలమూరి రాజు, రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, ఎస్. గణేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పట్టణ కేంద్రంలోని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే : కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**మీడియా టుడే వలిగొండ జూన్ : 27**

యాదాద్రి భువనగి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శనివారం రోజు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పర్యటించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతితో పాటు వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డ్రైనేజీ సౌకర్యాలను క్షేత్రస్థాయిలో ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల మొదటి దశ (ఫేజ్-1) లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే, ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఫేజ్-1లో మంజూరైన ఇళ్ల నిర్మాణం పూర్తయిన అనంతరం మాత్రమే అర్హులైన కొత్త లబ్ధిదారులను గుర్తించి ఫేజ్-2 మంజూరు జాబితాకు ప్రతిపాదనలు పంపే అవకాశం ఉంటుందని, నిర్మాణాలు పెండింగ్‌లో ఉంటే తదుపరి ప్రక్రియలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని వివరించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు కూడా ఎమ్మెల్యే స్పష్టంగా తెలియజేస్తూ, తమ తమ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షించి, లబ్ధిదారులు సకాలంలో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలని సూచించారు.





అలాగే సంబంధిత అధికారులకు నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పెండింగ్‌లో ఉన్న పనులను అత్యంత ప్రాధాన్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు సీనియర్ నాయకులు వాకిటి అనంతరెడ్డి పాశం సత్తిరెడ్డి శమార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు దానయ్య మామిడి నరేందర్ రెడ్డి కో ఆప్షన్ నెంబర్ ఎస్కే రసూల్ హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ కిరణ్, నాయకులు చిలుగూరి సత్తిరెడ్డి కక్కుర్తి స్వామి కాటం గణేష్ మైపాల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

మీడియా టుడే
ఆదివారం,జూన్ 28, 2026

# పిట్లం సరస్వతి శిశుమందిర్‌లో రహదారి భద్రతపై అవగాహన సదస్సు

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూన్ 27:**




పిట్లం మండల కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో శనివారం విద్యార్థులు, పాఠశాల బస్సు డ్రైవర్లకు రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా రవాణా అధికారి (ఋూ) టి. సంతోషం కుమార్ ఆదేశాల మేరకు, పాఠశాల కరెస్పాండెంట్ నగేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి (ూవీఎ×) రఫీ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుంచే రహదారి నియమాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో హెల్మెట్, కారులో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించేలా తల్లిదండ్రులకు పిల్లలే గుర్తు చేయాలని పిలుపునిచ్చారు.అలాగే పాఠశాల బస్సుల్లో ప్రయాణించే సమయంలో విద్యార్థులు పాటించాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలను ప్రాక్టికల్‌గా వివరించారు. రహదారి భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల బస్సు డ్రైవర్లకు కూడా భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ నిబంధనలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బస్సు డ్రైవర్లు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# శాతవాహన పరిధిలో డిగ్రీ దోస్త్ మూడవ విడత అడ్మిషన్స్

**శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో**

**దోస్త్ మూడో విడతలో 8,394 సీట్ల కేటాయింపు**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 27 :**
శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా మొత్తం 37,620 సీట్లకు గాను తొలి విడతలో 3,365, రెండో విడతలో 2,949, మూడో విడతలో 8,394 సీట్లు కేటాయించినట్లు దోస్త్ కోఆర్డినేటర్ డా. జాఫర్ జరీ తెలిపారు. మూడో విడతలో కేటాయించిన 8,394 సీట్లలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 1,160 మంది విద్యార్థులకు సీట్లు లభించగా, మూడు ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలల్లో 1,478 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. అలాగే ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో 5,726 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. మూడో విడతలో సీట్లు పొందిన విద్యార్థులు 04-07-2026 లోపు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసి తమ సీట్లను రిజర్వ్ చేసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయని పక్షంలో కేటాయించిన సీట్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.

# ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలు అర్హులకే కేటాయించాలి బీఎస్పీ

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 27**




కల్వకుర్తి ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్‌లోని దుకాణాలను అర్హులైన దళిత నిరుద్యోగులకు కేటాయించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ చేసింది. దుకాణాల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ బాధితులు రెండో రోజూ రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. ఈ దీక్షలకు బీఎస్పీ మద్దతు ప్రకటించింది. దరఖాస్తు చేసిన సుమారు 250 మంది అభ్యర్థుల పేర్లను చీటీ పద్ధతిలో పారదర్శకంగా ఎంపిక చేయాలని పార్టీ నేతలు కోరారు. రాజకీయ పలుకుబడి ఉన్నవారికి ప్రాధాన్యం ఇచ్చి అర్హులను విస్మరించారని ఆరోపించారు. అక్రమ కేటాయింపులను రద్దు చేసి సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిరటి మల్లేష్, గోరటి వెంకన్న,కేశవులు, కళ్యాణ్, శ్రీను, కృపానందం తదితరులు పాల్గొన్నారు.

# రేపటి పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన సమావేశం

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూన్ 27**



: రేపు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్దేశ్యంతో మండల స్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, వాలంటీర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వైద్యురాలు డా. పూజ మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని కోరారు.హెచ్ఈఓ భూమయ్య మాట్లాడుతూ, కార్యక్రమాన్ని సమన్వయంతో నిర్వహించి ప్రతి బూత్ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు

# మొహరం వేడుకల్లో పాల్గొన్న పక్స్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి

**మోరాపెల్లి గ్రామంలో పెద్దపుల్ల వేషాల సందడి**


**జగిత్యాల రూరల్-మీడియా టుడే జూన్ 27**



జగిత్యాల రూరల్ మండల పరిధిలోని మోరాపెల్లిలో మొహరం (పీర్ల పండుగ) వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన పెద్దపుల్ల వేషాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తులను అలరించాయి.మొహరం ఉత్సవాల సందర్భంగా గ్రామంలో పర్యటిస్తున్న పక్స్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి పెద్దపుల్ల వేషధారులు రోడ్డుపై ఆపి ఆశీర్వాదాలు, దీవెనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ, మొహరం పండుగ సామరస్యానికి, సోదరభావానికి ప్రతీక అని అన్నారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి గ్రామ ప్రజలందరిపై పీర్ల దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి నెలకొనాలని కోరరు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గంగరాజాం, మైనార్టీ నాయకులు అబ్దుల్ భాషా , అమిర్ గ్రాముస్తులు పాల్గొన్నారు.

# రైతులు భూముల సర్వే, పట్టాల జారీ రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే జీఎస్సార్ - రెవెన్యూ గ్రామ సభలు గణపురం/కమలాపూర్, గ్రామాలలో**




**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే జూన్ 27**
భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలం బుద్ధారం గ్రామంలో భూపాలపల్లి రూరల్ మండలం కమలాపూర్ గ్రామంలో తెలంగాణ భూ సర్వే సరిహద్దుల నిర్ధారణ పై నిర్వహించిన గ్రామ సభలలో ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు భూముల సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్వహిస్తూ,అర్హులైన ప్రతి రైతుకు పట్టాలు అందించేందుకు చర్యలుతీసుకుంటున్నామని ,నియోజకవర్గంలో సుమారు 50 వేల మంది పట్టాదారులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు కల్పించిందన్నారు.భూపాలపల్లి నియోజక వర్గంలో తదితర గ్రామాల్లో వేల ఎకరాల భూములకు సంబంధించి పట్టాల సమస్యలు ఉన్నాయని,వాటి పరిష్కారానికి సర్వే ద్వారా అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు.భూమి యజమాని ప్రత్యక్షంగా హాజరు కాకపోయినా,సంబంధిత వివరాలు నమోదు చేసి సర్వే పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి జిల్లా కలెక్టర్‌తో పలుమార్లు చర్చించి ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు.పట్టాలు లేక రైతు భరోసా,రైతు బీమా, భూముల రిజిస్ట్రేషన్ వంటి ప్రయోజనాలు పొందలేక ఇబ్బందులు పడుతున్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సింగరేణి,సోలార్ ప్రాజెక్టులు, పరిశ్రమల కోసం భూములు కోల్పోయిన రైతుల సమస్యలను కూడా సర్వే ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.సర్వే ప్రక్రియ ద్వారా ప్రభుత్వ భూములు, లావాణి భూములు, సీలింగ్ భూములు తదితర భూముల వివరాలు స్పష్టంగా నమోదవుతాయని,చట్టబద్ధ హక్కులు కలిగిన వారికి పూర్తి అధికారం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులందరూ సర్వే కార్యక్రమంలో పాల్గొని తమ భూముల హక్కులను నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే వెంట ఆర్డిఓ ఏడి ల్యాండ్ సర్వే అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్నినో ఎఫెక్ట్.. ఎండిపోతున్న ఆశలు

**కార్తులు గడిచినా కరుణించని వరుణుడు**

**ఖరీఫ్ సాగుపై నీలినీడలు**



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, జూన్ 27:**
ఎల్నినో ప్రభావంతో చిన్నంబావి మండలంలో వర్షాభావ పరిస్థితులు రైతన్నను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఖరీఫ్ సీజన్ ఊపందుకోవాల్సిన సమయంలో ఆకాశం మబ్బులతో కాకుండా ఎండలతోనే పలకరిస్తుండటంతో రైతుల ఆశలు అడియాశలవుతున్నాయి. కార్తులు గడుస్తున్నా వరుణుడు కనికరించకపోవడంతో వ్యవసాయ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.వర్షాలపై ఆశ పెట్టుకుని ఇప్పటికే విత్తనాలు చల్లిన రైతులు పంటల భవితవ్యంపై దిగులుచెందుతున్నారు. పొలాల్లో తగినంత తేమ లేక మొలకెత్తిన పంటలు ఎండుముఖం పడుతుండగా, మరికొందరు రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తూ విత్తనాలు వేయలేని పరిస్థితి నెలకొంది. పెట్టుబడులు పెట్టినా ఫలితంఏమవుతుందోనన్న ఆందోళన రైతులనువెంటాడుతోంది .ఇప్పటికైనా విస్తారంగా వర్షాలు కురవకపోతే ఖరీఫ్ సాగు తీవ్రంగా దెబ్బతినడంతో పాటు రైతులకు భారీ ఆర్థిక నష్టం తప్పదని వ్యవసాయ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. “వరుణుడు కరుణిస్తేనే పంటలుగట్టెక్కుతాయి.. లేకుంటే ఈ సీజన్ రైతన్నకు మరో పరీక్షగానేమిగిలిపోతుంది” అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నేడే పల్స్ పోలియో నిండు జీవితానికి రెండు చుక్కలు



పల్స్ పోలియో కార్యక్రమం పుట్టిన పిల్లల నుంచి ఐదు (0టి5) సంవత్సరాల వయస్సు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని గరిడేపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతిమేకపోతుల వెంకటమ్మచంద్రయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలోప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బందిఆశా వర్కర్లు మరియుగరిడేపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**వైద్యాధికారి డాక్టర్ సరోజ**

**మీడియా టుడే న్యూస్,చెన్నారావు పేట, జూన్ 27**



పోలియో రహిత భారత దేశం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలందరి సహారకారంతో విజయవంతం చేయాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ పిహెచ్ సి పరిధిలోని 11 సబ్ సెంటర్లు 41 బూత్ లలో 2435 మంది అర్హులైన 0 నుండి 5 సంవత్సరాల పిల్లలందరికి చుక్కల మందు మింగించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు, మరియు స్వచ్ఛంద సేవ కార్యకర్తల సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, హెల్త్ సూపర్ వైజర్లు కీర్యా, సువార్త, వైద్య సిబ్బంది శివాజీ, వెంకట్ రెడ్డి, సురేందర్, సారియా, ల్యాబ్ టెక్నీషియన్ సంజయ్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆడిదల సాంబలక్ష్మి దశదినకర్మలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి



**భూపాలపల్లి/ శాయంపేట మీడియా టుడే జూన్ 27**
జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గ శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామంలో ఇటీవల కాలంలో పరమపదించిన ఆడిదల సాంబలక్ష్మి దశదినకర్మ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి మనోధైర్యం కలగాలని, పరమాత్మ మృతురాలి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెల్లంపల్లి పాపన్న పార్లమెంట్ కో-కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు సీనియర్ నాయకులు గంగుల రమణారెడ్డి , మహిళా మోర్చా నాయకురాలు వంగాల శిరీష రెడ్డి , సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపితే జరిమానాతో, జైలు శిక్ష

**-పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడి**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 27 :**



నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ పి.ఎస్ లలో గడిచిన 2 వారాలలో డ్రంకన్ డ్రైవ్ లో 426 మంది పట్టు బడగా వారిని నిజామాబాద్, బోధన్, అర్మూర్ కోర్టులలో వారిని హాజరు పర్చగా ఇందులో 10 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని మిగిలిన వారికీ 41,60,000/- జరిమానా విధించనైనది. కమిషనరేట్ పరిధిలో చేసిన తనిఖీలలో అధిక మొత్తములో త్రాగి వాహనములు నడిపి పోలీసులకు పట్టుబడటం జరుగుచున్నది. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి యొక్క పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగముగా తేది:15 జూన్ నుండి తేది: 27 జూన్ వరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 426 కేసుల నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు వాహనానికి సంబంధించిన పత్రలు సక్రమంగా తమ వద్ద ఉంచుకోగలరు. డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన వారి లైసెన్స్ 6 నెలల పాటు సస్పెండ్ చేయబడును మద్యం త్రాగి వాహనం నడిపి అనుకోని రోడ్ ప్రమాదం జరిగినట్లయితే ఇన్సూరెన్సు లభించదు. మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ వారికి దొరికితే మైనర్ మరియు వెహికల్ ఓనర్ పైన ఛార్జ్ షీట్ నమోదు చేయబడును అలాగే జైలు శిక్ష విధించే అవకాశం కలదు ఒక సారి కంటే ఎక్కువ సార్లు పట్టుబడినట్లయితే జైలు శిక్ష విధించబడును, మోటర్ వెహికల్ యాక్ట్ 1989 చట్టం సవరణ 2019 అమలులో ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడినట్లయితే 10,000/- జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా జరిమానా తో పాటు జైలు శిక్ష విధించబడును. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండోసారి పట్టుబడినట్లైతే 15,000/- జరిమానా లేదా జైలు శిక్ష లేదా జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడతాయని తెలిపారు.

# జొన్నల కొనుగోలు వేగవంతం చేయాలి



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 27**
రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ జొన్నల కొనుగోలు కేంద్రంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి,పండించిన ప్రతి జొన్న గింజను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ మాట్లాడుతూ రామాయంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నాణ్యత (క్వాలిటీ) పేరుతో జొన్నలను తిరస్కరించడం, కొనుగోలు చేసిన జొన్నలకు కూడా అకారణంగా చెల్లింపుల్లో కోత విధించడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండు నెలలుగా కొనుగోలు కేంద్రంలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకోలేదన్నారు. (27-06-2026) రామాయంపేటలో కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రంలో ఉన్న జొన్నలు తడిసిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. దీంతో ఇప్పటికే నాణ్యత పేరుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు మరిన్ని సమస్యలు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం మాట్లాడుతూ గతంలో వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి, వరి సాగుకు బదులుగా పంట మార్పిడి చేసి జొన్న పంట సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారనీ, అధికారుల సూచనలను నమ్మి రైతులు జొన్న సాగు చేసినప్పటికీ, ఇప్పుడు ఆ పంటను కొనుగోలు చేసే విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం బాధాకరం అన్నారు.ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి,నాణ్యత పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన జొన్నలకు ఎలాంటి అకారణ కోతలు లేకుండా పూర్తి చెల్లింపులు జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ప్రతి జొన్న గింజను కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని వారు కలెక్టర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు జె సంతోష్,రామాయంపేట ఏరియా కమిటీ సభ్యులు బాబు, పార్టీ సభ్యులు దుర్గ భవానీ పాల్గొన్నారు.

మీడియా టుడే
ఆదివారం,జూన్ 28, 2026

# కొత్తగూడెం గ్రామంలో చారిత్రక రోజు




శనివారంఉదయంకొత్తగూడెం : గ్రామంలోనూతనంగా నిర్మించనున్న దేవాలయాలకు శంకుస్థాపనమహోత్సవం ఘనంగాజరిగింది. శంకుస్థాపన చేసినదేవాలయాలు ,శ్రీరామాలయం, శ్రీముత్యాల మ్మతల్లి ఆలయం, శ్రీ సత్యమ్మ తల్లి ఆలయం శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయంశ్రీ పెద్ద మ్మతల్లి ఆలయం కితవారిగూడెం శివాలయం అయ్యగారు శ్రీరామయ్య శర్మ గారి ఆధ్వర్యంలో వేద మంత్రాలతో జరిగింది. ఈ పుణ్య కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# బిఎల్ఓ, బిఎల్ఏలు ఓటర్ సవరణ సమగ్ర సర్వే "(సర్)" ను సమర్థవంతంగా నిర్వహించాలి : ఏలే చంద్రశేఖర్



మీడియా టుడే వలిగొండ జూన్ : 27 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం రోజు మండల పార్టీ ఉపాధ్యక్షులు మందుల నాగరాజు ఇన్సెంటివ్ రివిజన్ పై పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్ సవరణ సమీక్ష ను బి ఎల్ ఓ లు బిఎల్ఎ లతో సమగ్ర సర్వేలో పాల్గొని "సర్" గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ మైసోళ్ళ మత్స్యగిరి మండల ప్రధాన కార్యదర్శి గంగాదారి దయాకర్ వలిగొండ ఒకటవ వార్డ్ మెంబర్ దంతూరి అరుణ్ కుమార్, నారి లింగస్వామి జంగయ్య బుంగుమట్ల మహేష్ బూత్ కమిటీ అధ్యక్షులు కీర్తి వెంకటేశం రాధారం మల్లేశం మైసోళ్ళ చిన్న మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# ముద్ద చర్మ వ్యాధి టీకాలు వేయించిన గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్

మీడియా టుడే,చెన్నరావు పేట,జూన్ 27



మండలం లోని అక్కల్ చెడ గ్రామంలో గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి ఆధ్వర్యం లో పశువులకు ముద్ద చర్మ వ్యాధి టీకాలు వేయించారు. గ్రామస్థులు తీసుకొచ్చిన పశువులకు వచ్చే వర్ష కాల సీసాన్లో వచ్చే వ్యాధుల ప్రభావం వలన జంతువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో వ్యాక్సీన్ వేయడం జరిగిందని గ్రామ డాక్టర్ అలీ ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్ గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోనగిరి స్వామి వార్డు సభ్యుడు బాధవత్ సురేష్ మాజీ వార్డు సభ్యులు ఈర్ల శ్రీను రైతులు భద్రయ్య భద్రు స్వామి కిషన్ దంజ్య బాలు వీరు అసిస్టెంట్ వీరులాల్ ఓఎస్ జ్యోత్స్న గోపాల మిత్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థికి నగదు ప్రోత్సాహం అందజేత

మంథని జూన్ 27 (మీడియా టుడే):



2025 -26 సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మంథని మండలంలోనే అత్యధిక మార్కులు (580/600) సాధించిన మంథని పట్టణంలోని కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థి సి హెచ్. ఆశీశ్వర్ కు రిటైర్డ్ అగ్రికల్చర్ ఎ. డి విజయ్ కుమార్ శనివారం పాఠశాల యాజమాన్యం, విద్యార్థి తల్లి తండ్రి సమక్షంలో నగదు ప్రోత్సహకంగా 5 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాగే ప్రతి విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను తమ వంతుగా ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులు మంచి గా చదువుకొని మంచి మార్కులు సాధించి తల్లి దండ్రులకు,స్కూల్ కు మంచి పేరు తీసుకరావాలని కోరారు.

# దరఖాస్తుల ఆహ్వానం

రాయికల్-మీడియా టుడే-జూన్ 27:

రాయికల్ మండలంలోని వివిధ గ్రామాల్లో కొత్తగా భూమి పట్టా చేసుకున్న రైతులు...రైతు భరోసా పెట్టుబడి సాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ సూచించారు. 2026 జూన్ 15 వరకు పట్టా పొందిన రైతులు అర్హులని... పట్టా పాస్ బుక్ జిరాక్స్ కాపీ, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ పత్రాలతో మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే గతంలో బ్యాంక్ అకౌంట్ సమస్యలు ఉంటే బ్యాంక్ అకౌంట్ మార్చుకోవడానికి అవకాశం ఉందని...అలాంటి రైతులు బ్యాంక్ అకౌంట్ ను మార్చుకోగలరని సూచించారు.

# మహా కుంభాభిషేకానికి ఈవో రూ.1,0,1,116 విరాళం

మీడియా టుడే ఎర్రుపాలెం:



ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభ అభిషేకం నిర్వహణకు ఆలయ ఈవో విరాళం ప్రకటించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కార్య నిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు ఆలయంలో ఈనెల 29 నుంచి మహా కుంభాభిషేకం నిర్వహించునున్న సందర్భంగా వారి తల్లిదండ్రులు కొత్తూరు రాధాకృష్ణమూర్తి సత్యవతి జ్ఞాపకార్థం రూ. 1,0,1,116 విరాళంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ్ దేవశర్మకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రెమిడాల సరోజనమ్మ మృతి బాధాకరం ఎంసి చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్

నడిగూడెం, జూన్ 27(మీడియా టుడే)-:



గ్రామానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కత్తి విజయ్ అత్తగరైనా సరోజనమ్మ మృతి బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు శనివారం అకస్మాత్తుగా మృతి చెందిన సరోజనమ్మ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు నివాళులు అర్పించిన వారిలో సర్పంచ్ దున్న శ్రీనివాస్ ఉపసర్పంచ్ ఎలుగురి నాగరాజు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను సీనియర్ నాయకులు పందిరి వెంకటరెడ్డి వార్డ్ మెంబర్ దున్న శ్రీకాంత్ దున్న లింగయ్య విజయ్ దినేష్ శ్రీరామ్ శ్రీను వంశీ అశోక్ గురుమూర్తి తదితరులు ఉన్నారు.

# కేసుల దర్యాప్తులో నాణ్యతకు పెద్దపీట వేయాలి

**సాంకేతికతతో సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలి**

**పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్**



మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 27

వార్షిక తనిఖీలలో భాగంగా శనివారం పాపన్నపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి స్టేషన్ నిర్వహణను సమగ్రంగా తనిఖీ చేశారు. స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, రికార్డుల నిర్వహణ, స్వాధీన వాహనాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేసి, బస్వరాజ్ కు రివర్డ్ మంజూరు చేశారు, శాఖ అందించిన సామగ్రిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి పోలీసు సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి పట్టు సాధించి అన్ని రకాల విధుల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలని, ప్రస్తుతం నేర్చుకుంటున్న అంశాలు సేవా కాలమంతా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ ప్రతి కేసులో శాస్త్రీయ, నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని సూచించారు. మిస్సింగ్, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రత్యేక కార్యాచరణతో త్వరగా పరిష్కరించాలని, ఆస్తి సంబంధిత నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు .ఫిర్యాదుదా రులతో మర్యాదగా వ్యవహరించి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని,విలేజ్ పోలీస్ అధికారులు తమ గ్రామాలపై పూర్తి అవగాహనతో గ్రామ పెద్దలు, యువతతో సమన్వయం కొనసాగించాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల వివరాలనుఎప్పటికప్పుడు నవీకరిస్తూ నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సీసీటీఎన్ఎస్-2. 0, టీఎస్-కాప్, హెచ్‌ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటి సాంకేతిక వేదికలను సమర్థంగా వినియోగించాలని, సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని, స్టేషన్ రికార్డులను ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, ఫోర్ వీలర్ నడిపేటప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ఈ తనిఖీలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు రాజా శేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# అలయన్స్ గ్రీన్ పోస్టర్ అవార్డ్సకు శ్రీకారం

## -అచీవర్స్ స్కూల్‌లో పోస్టర్ ఆవిష్కరణ




కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 27 : అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137-ఎ, కరీంనగర్ మరియు వాసుదేవా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న "అలయన్స్ గ్రీన్ అవార్డ్స్" పోస్టర్ డ్రాయింగ్ పోటీని అచీవర్స్ స్కూల్‌లో ఘనంగా ప్రారంభించారు. అలయన్స్ ఇంటర్నేషనల్ ఈ ఏడాది "ప్రకృతి ప్రేరణ -- మన భవిష్యత్తు కోసం వాతావరణం" (×అంజూఅతీవం ఎఎ చీఫ్‌బతీవ టశీతీ జశ్రీఅఫ్వ టశీతీ ౯బతీ ఖీఓబతీవ) అనే థీమ్‌తో ఈ పోటీని నిర్వహిస్తోంది. ఈ పోటీలో 4 నుండి 8 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు మొదటి కేటగిరీగా, 9 నుండి 13 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు రెండవ కేటగిరీగా పాల్గొనవచ్చు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు ఈ పోటీలో పాల్గొనే అవకాశం కల్పించారు. విద్యార్థులు రూపొందించిన పోస్టర్లను జూలై 13వ తేదీలోపు అలయన్స్ జిల్లా గవర్నర్ కార్యాలయానికి పంపించాల్సి ఉంటుంది. అనంతరం వాటిని ఇంటర్నేషనల్ స్థాయికి పంపిస్తారు. విజేతలకు మొదటి బహుమతి రూ.ల25,000, రెండవ బహుమతి రూ. 15,000, లిమూడవ బహుమతి రూ. 5,000 నగదు బహుమతులుగా అందజేయబడతాయి. ఈ సందర్భంగా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థుల ఉత్తమ చిత్రాలను అలయన్స్ ఇంటర్నేషనల్ మ్యాగజైన్‌లో ప్రచురిస్తామని తెలిపారు. ప్రకృతి మనకు ప్రసాదించిన గాలి, నీరు, చెట్లు, భూమి వంటి అమూల్యమైన వనరులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. "పచ్చదనాన్ని పరిరక్షిద్దాం -- మన భవిష్యత్తును కాపాడుదాం" అనే సందేశంతో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలయన్స్ గ్రీన్ పోస్టర్ అవార్డును జిల్లా స్థాయిలో తొలిసారిగా అచీవర్స్ స్కూల్‌లో స్కూల్ చైర్మన్ శ్రీ చెరిమాల వెంకటేశ్వర్లు గారు అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ శ్రీనివాస్, స్కూల్ చైర్మన్ చెరిమాల వెంకటేశ్వర్లు, జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, కుమారస్వామి, నాగేశ్వర్, పులాల శ్యామ్, సుద్దపల్లి ప్రసాద్, అల్లాడి ఆనంద్ కుమార్, అచీవర్స్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతిభ కనబరిచిన అచీవర్స్ స్కూల్‌కు చెందిన 50 మంది విద్యార్థులకు ప్రసంశా పత్రాలు అందజేశి అభినందించారు.

# పెండ్లిళ్లు, శుభకార్యాల్లో మిగిలిన ఆహారాన్ని నాణ్యత పరిశీలించిన తర్వాతే స్వీకరించాలి

## జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:

జిల్లాలో పెండ్లిళ్లు, శుభకార్యాలు, విందు కార్యక్రమాలు, సామూహిక భోజనాల అనంతరం మిగిలిపోయిన ఆహారాన్ని స్వీకరించే ముందు దాని నాణ్యత, తాజాదనం, పరిశుభ్రతను తప్పనిసరిగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రజలకు సూచించారు. ఇటీవల రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మిగిలిన ఆహారం తీసుకోవడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. పెళ్లిళ్లు, వేడుకలు, ఇతర కార్యక్రమాల అనంతరం మిగిలిన ఆహారాన్ని కొందరు స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు, సేవా సంస్థలు అవసరమైన వారికి పంపిణీ చేస్తున్న నేపథ్యంలో, ఆహారం సురక్షితంగా ఉందో లేదో నిర్ధారించుకోవడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. ఆహారం తయారైన సమయం, నిల్వ చేసిన విధానం, పరిశుభ్రత ప్రమాణాలు, రవాణా పరిస్థితులు వంటి అంశాలను పరిశీలించిన తర్వాత మాత్రమే పంపిణీ చేసి వినియోగించాలని సూచించారు. ఎక్కువసేపు గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ ఉంచిన ఆహారం త్వరగా కలుషితమై ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఇలాంటి ఆహారం విషయంలో మరింత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సేవా కార్యక్రమాల పేరుతో పంపిణీ చేసే ఆహారం తప్పనిసరిగా పరిశుభ్రమైన పాత్రల్లో నిల్వ చేసి, సురక్షితమైన పరిస్థితుల్లో తరలించాలని, ఆహార భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా వ్యవహరించాలని నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు. ఆహారం వాసన, రంగు, రుచి లేదా నాణ్యతలో ఏవైనా మార్పులు కనిపిస్తే వెంటనే దానిని వినియోగించకుండా పారవేయాలని చెప్పారు. ఆహారం తీసుకున్న తర్వాత వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, జ్వరం, వికారం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ప్రజల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని పేర్కొన్న జిల్లా కలెక్టర్, ప్రతి ఒక్కరూ ఆహార భద్రతా నిబంధనలు పాటించి సురక్షితమైన, నాణ్యమైన ఆహారాన్నే వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే శుభకార్యాల నిర్వాహకులు, క్యాటరింగ్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఆహార పంపిణీలో పూర్తి బాధ్యతతో వ్యవహరించి ఆహార వ్యర్థాలను తగ్గించడంతో పాటు ప్రజల ఆరోగ్య రక్షణకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# నేటి నుంచి పల్స్ పోలియో

మీడియా టుడే ఎర్రుపాలెం:



పోలియో మహమ్మారి భారీన పడకుండా ఉండాలంటే చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు బనిగండ్లపాడు వైద్య అధికారి ప్రశాంత్ సూచించారు. ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ప్రశాంత్, అశ్విని ఆధ్వర్యంలో 28న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది, అంగన్వాడి, ఆశ కార్యకర్తలతో శనివారం సన్నాహ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 0-5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని,అనివార్య కారణాలవల్ల వేయించుకోని వారు 29, 30వ తేదీల్లో గృహ సందర్శన సర్వే నిర్వహించి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. దీనికి ఆశలు, అంగన్వాడి ,వైద్య సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిహెచ్ కాంతమ్మ, హెచ్ ఇ ఓ భాస్కరరావు, పీహెచ్ఎన్ పద్మావతి,సూపర్వైజర్ లతా శ్రీ, హెల్త్ అసిస్టెంట్లు సాయి రెడ్డి,సుధాకర్, గాంధీ రెడ్డి, అశోక్,వెంకటేశ్వర్ రెడ్డి, ఎం ఎల్ హెచ్ పి లు కుమారి, రూప శ్రీ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, వేలేరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బిల్లా యాదగిరి

మీడియా టుడే న్యూస్,వేలేరు,జూన్ 27




వేలేరు మండల కేంద్రంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో మంజూరైన సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, వేలేరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బిల్లా యాదగిరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో వేలేరు గ్రామానికి, మొదటి విడతలో 30 లక్షల రూపాయలు,రెండో విడతలో 45 లక్షల రూపాయలు,మొత్తం 75 లక్షల రూపాయల సిసి రోడ్లు నిధులను మంజూరు చేయడం జరిగిందని,రానున్న రోజుల్లో కూడా వేలేరు గ్రామంలో మిగిలిపోయిన వీధుల్లో సీసీ రోడ్లు పోయిస్తానని,అదే విధంగా ఎమ్మెల్యే సహకారంతో వేలేరు గ్రామాన్ని అభివృద్ధిలో జిల్లాలోనే ముందు ఉండేలా అభివృద్ధిని చేస్తానని గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి సహాయ, సహకారాలు అందివ్వాల్సిందిగా సర్పంచ్ తెలిపారు. ఈ సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్, టీ ఏ ప్రదీప్,వార్డు సభ్యులు రణధీర్ రెడ్డి, సునీల్, సతీష్, రాజయ్య,రామస్వామి,రవి,సంపత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ఫారం అందించాలి

**- సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పగడ్బందీగా నిర్వహించాలి**

**ఈఆర్వో బి. రాహుల్.**



మణుగూరు, జూన్ 27 (మీడియా టుడే):

భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ూ×=) ప్రక్రియలో భాగంగా ప్రతి అర్హ ఓటరికి ఎన్యుమరేషన్ ఫారాలు అందించి, ఇంటింటి సర్వే ద్వారా ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని 110 ఎస్టీ పినపాక నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత బీఎల్ఓలు, సూపర్వైజర్లకు ఆదేశించారు. శనివారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన బీఎల్ఓలు, సూపర్వైజర్లతో కలిసి ఓటరు నమోదు పురోగతిని పరిశీలించారు. మండలాల వారీగా పోలింగ్ స్టేషన్లలో జరుగుతున్న ఎన్యుమరేషన్ వివరాలను సంబంధిత తహసీల్దార్లతో ఫోన్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి బీఎల్ఓ ఇంటింటికి వెళ్లి అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ఫారం అందించి, వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. రెండు రోజులుగా నమోదు శాతం తక్కువగా ఉన్న బీఎల్ఓలను గుర్తించి, సంబంధిత తహసీల్దార్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాలు పూరించేటప్పుడు ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి వివరాన్ని పరిశీలించి నమోదు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మణుగూరు తహసీల్దార్ నరేష్, డీటీ రామారావు, ఆర్ఐ అనూష, బీఎల్ఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

మీడియా టుడే

ఆదివారం,జూన్ 28, 2026

## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి: వైద్యురాలు పూజ

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూన్ 27:**



పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శనివారం నాడు పిట్లం సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)లో వైద్యురాలు డాక్టర్ పూజ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఈఓ భూమయ్య మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని తెలిపారు.పిట్లం సీహెచ్‌సీ పరిధిలో 0--5 సంవత్సరాల వయస్సు గల 4,526 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకోసం 38 పోలియో బూత్‌లు, 4 రూట్లు, 1 మొబైల్ బృందం, బస్ స్టాండ్‌లో 1 ట్రాన్సిట్ పాయింట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలను సమీప పోలియో బూత్‌కు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ పూజ, హెచ్‌ఈఓ భూమయ్య, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు .

## విద్యుత్ షాక్ తో ఆవు మృతి.

**నడిగూడెం జూన్ 27(మీడియా టుడే)-:**



సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన తోడేటి శ్రీను అనే రైతుకు చెందిన ఆవు మేతకు వెళ్లి ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాకుకు గురై మృతి చెందింది. సుమారు లక్ష రూపాయల విలువచేసే ఆవు మృతి చెందినట్లు పరిహారం ఇవ్వాలని రైతు శ్రీనివాస్ అధికారులను కోరారు

## ఇందిరమ్మ గృహ ప్రవేశాలు

**రాయికల్-మీడియా టుడే-జూన్ 27:**



రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన బిరుదుల రచిత శేఖర్, ఉప్పుమడుగు గ్రామానికి చెందిన మెండే సరిత బిక్షపతి, రామజీపేట్ గ్రామానికి చెందిన కునమల్ల రవళి కోటేశ్, రాయికల్ పట్టణానికి చెందిన ఆకు సౌజన్య రాజేందర్, దావనపల్లి గ్రామానికి చెందిన ఏనుగంటి గంగమణి రాజన్నల ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమాలకు శనివారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేశారు. దావనపల్లి గ్రామంలో 5 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గౌతమి వెంకటేష్, రోజా నవీన్, బెజ్జంకి మోహన్, ప్రసాద్, ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హన్మండ్లు, పాక్స్ చైర్మెన్లు ఏనుగు మల్లారెడ్డి, రాజలింగం, రాజిరెడ్డి, కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్, కోఆప్షన్ ఇర్ఫాన్, నాయకులు కోల శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, ముఖీద్, మోర వెంకటేష్, ముత్తన్న, పురుషోత్తం, మోహన్ రెడ్డి, మున్ను, రాజిరెడ్డి, విజయ్, తిరుపతి, సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన జ్ఞాన జ్యోతి హెలెన్ కెల్లర్

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూన్ 27:**



దివ్యాంగుల జీవితాల్లో అక్షర వెలుగులు నింపిన గొప్ప జ్ఞన జ్యోతి హెలెన్ కిల్లర్ అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శనివారం రోజు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మండల సమైక్య కార్యాలయంలో హెలెన్ కిల్లర్ జయంతి వేడుకలను డీపీఎం భవనీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులకు చదువు కు సులభంగా అక్షరాలను తయారు చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు అని గుర్తు చేశారు. వారి సేవలు ప్రపంచం మొత్తం స్పరించుకుంటుందని అన్నారు. సాధించాలనే సంకల్పం ముందు వైకల్యం అడ్డు రాదనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం నర్సయ్య, సీసీ యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ను సకాలంలో పూర్తి చేద్దాం

### సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే జూన్ 27:**



రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మక శీ గా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను కోడకండ్ల లో సకాలం లో పూర్తి చేయాలని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శనివారంరోజు ఆమె నివాసం లో బిఎల్ఓ లతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న 2002 ఓటరు లిస్ట్ లను, తరువాతి ఓటరు జాబితాను నిశ్చితంగా పరిశీలించి ప్రతి ఒక్కరు సర్ లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని సూచించారు. వలస పోయిన గ్రామస్తుల ఓటర్ జాబితాను వారి కుటుంబ సభ్యులు, బంధువుల ద్వారా సేకరించాలని అన్నారు. ఏదైనా సమస్యలు తలెత్తితే గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావాలని అందుబాటులో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉంటామణి అన్నారు. ఈ కార్యక్రమంలో జీపీఓ రమేష్, బిఎల్ఓ లు పాల్గొన్నారు.

## నేటిపల్స్ పోలియోకార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### బొదులబండప్రభుత్వవైద్యాధికా రిడాక్టర్ గీత

**నేలకొండపల్లి జూన్ 27మీడియా టుడే ప్రతినిధి**



పోలియో మహమ్మారి భారీన పడకుండా ఉండాలంటే చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు బొదులబండ ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ గీత సూచించారు. నేలకొండపల్లి మండల పరిధిలోని బోదులబండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గీత మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది,అంగన్వాడి,ఆశ కార్యకర్తలు పాల్గొనాలని ఆమె చెప్పారు. 0-5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగావేయించాలని,అనివార్య కారణాలవల్ల వేయించుకొని వారు 29, 30వ తేదీల్లో గృహ సందర్శన సర్వే నిర్వహించి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని గీత చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేఆశలు,అంగన్వాడి ,వైద్య సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## చెక్కులు దొంగిలించి మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నేరస్థున్ని

# అరెస్ట్ చేసిన మహబూబ్ నగర్ టూ టౌన్ పోలీసులు

**మహబూబ్‌నగర్ మీడియా టుడే ప్రతినిధి:**




జిల్లా పోలీసుల దర్యాప్తుతో చెక్కులు దొంగిలించి మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నేరస్థుడిని అరెస్ట్ చేయడం జరిగింది.క్రైమ్ నెంబర్.166/2026 కేసులో నిందితుడు డి.సిద్దేష్ అలియాస్ దండన్నగారి సిద్దేష్, తండ్రి లేట్ చంద్రారెడ్డి, వయస్సు 34 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం, నివాసం కిస్తాపురం గ్రామం, వెల్దుర్తి, కలుగొట్ల, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.విచారణలో తెలిసిన వివరాల ప్రకారం, నిందితుడు 01-06-2026 న మహబూబ్‌నగర్ న్యూ టౌన్‌లోని ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లి, అక్కడ మహమ్మద్ అసదుల్లా అనే వృద్ధుడు చెక్‌బుక్ కోసం దరఖాస్తు రాస్తుండగా సహాయం చేస్తానని నమ్మించాడు. ఈ క్రమంలో బాధితుడికి తెలియకుండా చెక్‌బుక్‌లోని సంతకం చేసిన ఒక చెక్కును దొంగిలించాడు.తరువాత దొంగిలించిన చెక్కును ఉపయోగించి అనంతపురం జిల్లా రాంనగర్ ఎస్బిఐ బ్రాంచ్ వద్ద డబ్బులు జమ చేయడానికి వచ్చిన ఒక వ్యక్తిని నమ్మించి, అతని వద్ద నుండి రూ.90,000/- నగదు తీసుకున్నాడు. అనంతరం దొంగిలించిన చెక్కు ద్వారా అతని ఖాతాలో రూ.90,000/- జమ చేసి మోసానికి పాల్పడ్డాడు.అలాగే, 2025 ఫిబ్రవరి నెలలో మహబూబ్‌నగర్ 1-టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్బిఐ క్లాక్ టవర్ బ్రాంచ్‌లో ఇదే తరహాలో ఒక వృద్ధుడి చెక్కును దొంగిలించి రూ.50,000/- మోసపూరితంగా డ్రా చేసినట్లు విచారణలో వెల్లడైంది.నిందితుడిపై తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని వివిధ పోలీస్ స్టేషన్లలో మొత్తం 16 కేసులు నమోదైనట్లు విచారణలో తేలింది.ప్రజలు బ్యాంకులకు వెళ్లినప్పుడు అపరిచిత వ్యక్తుల సహాయం తీసుకోవద్దని, ముఖ్యంగా చెక్కులు, ఏటీఎం కార్డులు, పిన్ నంబర్లు వంటి వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు సూచించారు.కేసు విచారణ చేసిన ఎస్సై విజయభాస్కర్, హెడ్ కానిస్టేబుల్ శేఖర్, పిసి లు శ్రీను మరియు అశోక్ లను జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ అభినందించారు.ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు బ్యాంకుల వద్ద తిరుగుతూ కనిపించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## విద్యార్థికి నగదు ప్రోత్సాహం అందజేత

**మంథని, జూన్ 27 (మీడియా టుడే ):**




2025 -26 సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మంథని మండలంలోనే అత్యధిక మార్కులు (580/600) సాధించిన మంథని పట్టణంలోని కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థి సి హెచ్. ఆశీశ్వర్ కు రిటైర్డ్ అగ్రికల్చర్ ఎ. డి విజయ్ కుమార్ శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం డి జాఫర్ , డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి , విద్యార్థి తల్లి తండ్రి సమక్షంలో నగదు ప్రోత్సాహకంగా 5 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాగే ప్రతి విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను తమ వంతుగా ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులు మంచి గా చదువుకొని మంచి మార్కులు సాధించి తల్లి దండ్రులకు,స్కూల్ కు మంచి పేరు తీసుకరావాలని కోరారు.

## కంటి చూపు లేని అంధ వృద్ధ దంపతులకు ఇల్లు లేదు వారికోసం లక్ష్మస్ అమ్మ ఫౌండేషన్

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే జూన్27**



గణపురం మండలం చెల్పూర్ కే టి పి పి జెన్కో కానిస్టేబుల్ రహీమ్ పాషా కూతురు ఎయిరా మెహ్వాన్ (మిహు) పుట్టిన రోజు సందర్భంగాచెల్పూర్ గ్రామం లోనీ వృద్ధ దంపతులకుతల దాచుకోవడానికి సరైన ఇల్లు కూడా లేదు పాడైపోయిన పైకప్పుతో ఉన్న చిన్న గుడిసెలోనే వారి జీవితం సాగుతోంది.వృద్ధుడు పూర్తిగా చూపులేని అంధుడు. ఆయనకు ఈ ప్రపంచం చీకటే. వృద్ధురాలు నడవలేని స్థితిలో ఉంది ప్రతి చిన్న పనికైనా నేలపై పాకుకుంటూ వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి.వారికి ముగ్గురు కుమారులు ఉన్నారూ కానీ ఎవ్వరు పట్టించుకోరు వారి బాగోగులు చూడటం లేదు పాపం ఆ వృద్ధ దంపతులకు వృద్ధాప్యంలో అండగా నిలవాల్సిన పిల్లలు వారిని పూర్తిగా వదిలేశారు.ఈ దంపతులు బ్రతకాలని ఆశఉన్న పట్టించుకునే నాధుడే లేక ఆధారంలేని ఆ ముసలి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఆపన్న హస్తం కోసం ఆదుకునే చేయి కోసం ఎదురు చూస్తున్న వారు.ఇలాంటి జీవితాలను చూస్తే మనసు కలచివేయకుండా ఉండదు. ఆ నిస్సహాయ దంపతుల ఇబ్బందులను గుర్తుంచి మన హెల్ప్ టు నీడ్ గ్రూప్ వారు కలిసి తమ వంతు సహాయంగా రేషన్ కిట్టు ఇవ్వటం జరిగింది లక్ష్మీస్ అమ్మ ఫౌండేషన్ వారు 25 కేజీల రైస్ ను అందజేయడం జరిగింది.ఈ చిన్న సహాయం వారి ఆకలిని తీర్చడమే కాకుండా వారి జీవితంలో వెలుగులు నింపాలని దయార్థ హృదయులు ఉంటే ఎవరైనా ఈ వృద్ధ దంపతులను ఆదుకోవాలని ఇతరులకు సహాయం చేయాలనీ రహీమ్ పాషా సంకల్పం స్పూర్తిదాయకం. మీ సహాయానికిఏ దయగల చర్య, ఎంత చిన్నదైనా, ఎప్పుడూ వృధా కాదు అని జెన్కో కానిస్టేబుల్స్ తెలిపారు

## యూనిఫామ్‌ల పంపిణీ

**రాయికల్-మీడియా టుడే- జూన్ 27:**



రాయికల్ మండలం కొత్తపేట అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సిడిపిఓ జయప్రద ఆధ్వర్యంలో శనివారం మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు యూనిఫామ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడిలలో పిల్లలకు ఆడుతూ పాడుతూ విద్య అందిస్తామని...పిల్లల మెదడుపై భారం పడకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగు రాజగంగు అంజయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, ఉపసర్పంచ్ తునికి రంజిత్, కార్యదర్శి రాజేష్, ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ కుమార్, గోపాల్ రావు, ఉపాధ్యాయులు కృష్ణహరి, అంగన్వాడీ టీచర్లు అనురాధ, లలిత, ఆయమ్మలు బుచ్చమ్మ, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మకు బోనం సమర్పిస్తున్న ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్

**మీడియా టుడే, జూన్27/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీకనకదుర్గమ్మ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించి,మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బీజన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పిల్లాపాపలతో దుర్గమ్మ పండుగను జరుపుకోవాలని కోరారు. ఆలేరులో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. ఆలేరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని ఆమె అన్నారు.

## మణుగూరులో కొత్త వారపు సంత

**- ప్రజలకు మరింత చేరువలో మార్కెట్**

**ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఆహ్వానం.**



**మణుగూరు, జూన్ 27 (మీడియా టుడే):**

మణుగూరు బస్ డిపో--జూనియర్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన నూతన వారపు సంత ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాధవరావు మాట్లాడుతూ, వారపు సంత ఏర్పాటుతో ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. గతంలో సంత కోసం పీవీ కాలనీకి వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం మణుగూరులోనే సౌకర్యం అందుబాటులోకి వస్తోందన్నారు.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే వారపు సంత ఏర్పాటు అభినందనీయమన్నారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా విక్రయించేందుకు, చిన్న వ్యాపారులు వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విప్పల సింగారం ఉప సర్పంచ్ గోరంట్ల కనకయ్య, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1.8 కిలోల గంజాయి స్వాధీనం ముగ్గురు అరెస్ట్,మరో ముగ్గురు పరారీ



**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం జూన్ 27:**

పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఎస్ఐ దూలం పవన్ కుమార్ పోలీసు సిబ్బందితో కలిసి శనివారం రోజు న పాలకుర్తి బస్ స్టాండ్‌లో వాహనాలు,అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేయగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న బ్యాగును పరిశీలించగా 1.8 కిలోల గంజాయి లభ్యమైంది.స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.90,000/- (తొంభై వేల రూపాయలు).అలాగే గంజాయి రవాణాకు ఉపయోగించిన బ్యాగు,మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.విచారణలో నిందితులు, పరారీలో ఉన్న అమర్ (బరంపూర్, ఒడిశా) అనే వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేసి, గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఖాన్ అక్రమ్ యార్ మహమ్మద్,వాజిద్ సజ్జన్లకు సరఫరా చేయడానికి తీసుకెళ్తున్నట్లు ఒప్పుకున్నారు.నిందితులు గంజాయిని ఒడిశా నుండి రైలులో తీసుకొస్తుండగా వరంగల్ ప్రాంతంలో పోలీసులు అధికంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని గుర్తించి,పాలకుర్తి మీదుగా హైదరాబాద్ వెళ్లాలని నిర్ణయించుకుని బస్సులో పాలకుర్తి చేరుకుని హైదరాబాద్ వెళ్లే బస్సు కోసం వేచి ఉండగా, విశ్వసనీయ సమాచారం మేరకు పాలకుర్తి పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.అరెస్టు చేసిన ముగ్గురు నిందితులు గుజరాత్ రాష్ట్రానికి చెందినవారు.కేసులో మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉండగా వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.ఈ మేరకు పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం.140/2026, ఎన్‌డీపీఎస్ చట్టం, 1985లోని సెక్షన్ 8(సి) తీ/ష 20(బి)(ఐఐ)(బీ) కింద కేసు నమోదు చేసి, అరెస్టు చేసిన ముగ్గురు నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు పంపించడం జరిగింది.ఈ కేసును ఛేదించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ దూలం పవన్ కుమార్ తో పాటు పోలీసు సిబ్బంది పీసీ యాకయ్య, ప్రశాంత్ రెడ్డి, సురేష్, నరేష్ లను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జానకీ రామ్ రెడ్డి అభినందించారు.గంజాయిని కొనుగోలు చేయడం, విక్రయించడం, రవాణా చేయడం,సేవించడం చట్టరీత్యా నేరం.ముఖ్యంగా యువత గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని పాలకుర్తి పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల విక్రయం, రవాణా, నిల్వలకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరుతున్నారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. అలాగే ఉపయోగకరమైన సమాచారం అందించిన వారికి శాఖ నిబంధనల మేరకు తగిన నగదు బహుమతి కూడా అందజేయబడుతుంది.పాలకుర్తి మండలాన్ని మాదకద్రవ్యాల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని పాలకుర్తి పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# బూత్ లెవెల్ ఓటర్ల సర్వేపై అనుమానాలు

## అధికారులపై బీఆర్ఎస్ ఆగ్రహం

మహబూబ్నగర్ మీడియా ప్రతినిధి:




బూత్ లెవెల్ ఓటర్ల సర్వే నిర్వహణలో పక్షపాత ధోరణి కొనసాగుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లకు మాత్రమే సమాచారం ఇస్తూ, బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లను పట్టించుకోకుండా సర్వే నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు.సర్వే ప్రక్రియలో పారదర్శకత లేకుండా, తమకు నచ్చిన విధంగా సర్వే కొనసాగుతున్నదని, దీంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. మండల తహసీల్దార్ కూడా బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు సమాచారం అందించకపోవడం గమనార్హమని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ కోస్గి ఇంచార్జ్ వెంకట్ నర్సిములు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఈరోజు మున్సిపల్ కమిషనర్కు వినతి పత్రం సమర్పించారు. సర్వే ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని, అన్ని పార్టీల ప్రతినిధులకు సమాన సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నారం సర్పంచ్ కృష్ణ, నీలప్ప, సాయప్ప, నర్సిములు, శ్రీశైలం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్.నిసకాలంలో పూర్తి చేద్దాం

## అనాసాగరం గ్రామపంచాయతీ సర్పంచ్ బొడ్డు రాంబాబు

నేలకొండపల్లి జూన్ 27 మీడియాటుడే ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం.ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకశీగాచేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను అనాసాగరం గ్రామంలోసకాలం లో పూర్తి చేయాలని బొడ్డు రాంబాబు చెప్పారు. శనివారం ఆయన బిఎల్ఓ తో గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూగ్రామాల్లో ఉన్న 2002 ఓటరు లిస్ట్ లను, తరువాతి ఓటరు జాబితాను నిశ్చితంగా పరిశీలించి ప్రతి ఒక్కరు సర్ లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని ఆయన సూచించారు.వలస పోయిన గ్రామస్తుల ఓటర్ జాబితాను వారి కుటుంబ సభ్యులు, బంధువుల ద్వారా సేకరించాలని చెప్పారు. ఏదైనా సమస్యలు తలెత్తితే గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావాలని అందుబాటులో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉంటారని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో అనాసాగరం బూత్ లెవెల్ ఆఫీసర్ చట్టు వీరభద్రం. గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యశోద ఆసుపత్రిలో వెంకటేశ్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

మీడియా టుడే, జూన్27/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంఛార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శనివారం రోజు, సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆలేరు పట్టణ బిఆర్ఎస్ నాయకులు మొరిగాడి వెంకటేశ్ ని పరామర్శించి వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థులను అడిగి తెలుసుకొని డాక్టర్లను మెరుగైన చికిత్స అందించాలని కోరినారు.

# కోరటికల్ గ్రామంలోని దంతూరి మల్లేష్ ఇంట్లో చోరీ




మీడియా టుడే, జూన్27/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామం దంతూరి మల్లేష్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు 25తులాల వెండి ఆభరణాలు, 10వేల నగదు పోయినట్టు తెలిపిన బాధితుడు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# గుండు ఉన్నందున కేవైసీ ప్రాబ్లమ్

## కూతురు వెంట్రుకలు తండ్రి బద్దుల మల్లేష్ తలపై పెట్టి కేవైసీ దిగిన తండ్రి

మీడియా టుడే, జూన్27/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:




యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామంలో శనివారం రోజు ఉపాధి హామీ పనులలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న వారికి 90రోజుల పనికింద ఉపాధి హామీలో కూలీలా హాజరు కోసం కేవైసీ ఫోటో దిగే సమయంలో గుండుతో ఉన్నందున ఫోటో క్యాప్చర్ కాకపోవడంతో కూతురు జేడను తండ్రి గుండుపైన వేయడంతో ఫోటో క్యాప్చర్ అయింది. సాంకేతికంగా తప్పులు జరగవని అంటారు కానీ ఈలా ఎలా జరిగింది. అంటే మనుషులు చేస్తే తప్పు అదే సాంకేతికంగా జరిగితే ఒప్పు ఇదేలా?మనుషులు చేసిన తప్పులు సరిదిద్దవచ్చును. కానీ సాంకేతికంగా జరిగినదానికి సరిదిద్దాటానికీ వీలు కాదంటున్నారు. అలా నష్టపోయిన వారి పరిస్థితి ఏలా?పరిష్కారం లేదా?ఉండదా

# దుర్గమ్మకు బోనం సమర్పించిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి



మీడియా టుడే, జూన్27/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీకనకదుర్గమ్మ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్ కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించి, మొక్కులు చెల్లించారు.ఈ పుణ్యదినాన రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని తెలంగాణ అభివృద్ధిలో అగ్రభాగాన నిలవాలని దుర్గాదేవి అమ్మవారిని ప్రార్థించానని అన్నారు.

# ఆర్మూర్ భరత్ చంద్ర పాఠశాలలో ఉర్దూ బోధన





మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 27 :
ఆర్మూర్ పట్టణంలోని భారత్ చంద్ర పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఉర్దూ భాష బోధించడం పై తల్లిదండ్రులు, బిజెపి నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.హిందువుల మనోభావాలు దెబ్బతినేలా పాఠశాల యాజమాన్యం వ్యవహరిస్తోందని, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉర్దూ పాటలు నేర్పడంతో పాటు కల్మా నమాజ్ చెప్పిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు, బిజెపి నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో పాఠశాల వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, ఎలాంటి అల్లర్లు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. భరత్ చంద్ర పాఠశాల ప్రిన్సిపల్గా పనిచేస్తున్న అమీర్ ఖాన్ పర్యవేక్షణలో ఉపాధ్యాయురాలు ఆలీమా ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులకు ఉర్దూ పాటలు నేర్పుతున్నట్లు బిజెపి నాయకులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఆర్మూర్ తహసీల్దార్ సత్యనారాయణ, ఎంఈఓ. రాజ గంగారం, పెర్కిట్ పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, ఆర్మూర్ రెవెన్యూ ఆర్ఐ ప్రమోద్, ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్, రూరల్ సీఐ జాన్ రెడ్డి, పలువురు ఎస్ఐలు పాఠశాలకు చేరుకుని విద్యార్థులను ప్రశ్నించారు. అలాగే విద్యార్థుల నోటుబుక్కులను పరిశీలించి ఉర్దూ బోధన పై విచారణ చేపట్టారు. పాఠశాలలో ఉర్దూ బోధించడం పై విద్యార్థుల తల్లిదండ్రులు, బిజెపి నాయకులు యాజమాన్యాన్ని నిలదీశారు. హిందూ కుటుంబాల పిల్లలకు ఉర్దూ పాఠాలు బోధించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ పాఠశాల ప్రిన్సిపల్ అమీర్ ఖాన్తో వాగ్వివాదానికి దిగారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు తల్లిదండ్రులకు, బిజెపి నాయకులను సముదాయించే ప్రయత్నం చేశారు. ఉర్దూ పాటలు నేర్పిన భరత్ చంద్ర పాఠశాలను సీజ్ చేసి, విద్యార్థులకు ఉర్దూ పాఠాలు నమాజ్ నేర్పిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. హిందూ పిల్లలకు నమాజ్, ఉర్దూ బోధించడం ఎందుకని ప్రశ్నించిన వారు, అదే విధంగా మైనారిటీ పిల్లలకు భగవద్గీత శ్లోకాలు కూడా బోధిస్తారా అని అధికారులను నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం హిందూ పిల్లలకు ఉర్దూ పాఠాలు బోధించాలని ఏమైనా జీవో జారీ చేసిందా అని ప్రశ్నించారు.అధికారులు విద్యార్థులను ప్రశ్నించిన సమయంలో వారు అనర్గళంగా ఉర్దూ మాట్లాడడం, వారి నోటుబుక్కుల్లో ఉర్దూ రాతలు ఉండడం చూసి తల్లిదండ్రులు, బిజెపి నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఒక హిందూ పాఠశాలలో అమీర్ ఖాన్ ను ప్రిన్సిపల్ గా, ఆలీమాను ఉపాధ్యాయురాలిగా నియమించిన తర్వాత అక్కడ ఏం బోధిస్తున్నారో పాఠశాల యాజమాన్యం పర్యవేక్షించకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని విద్యార్థుల తల్లిదండ్రులు, బిజెపి, బజరంగ్ దళ్, ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు ఆరోపించారు. హిందూ పిల్లలకు ఉర్దూ పాటలు బోధించిన వారిపై, అలాంటి బోధన జరిగేలా చేసిన పాఠశాల యాజమాన్యం పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. భరత్ చంద్ర పాఠశాలలో చదువుతున్న తన కుమారుడి ప్రవర్తన, మాట తీరు, అలవాట్లలో మార్పులు గమనించిన వడ్రంగి రమేష్ తన కుమారుడిని ప్రశ్నించగా, పాఠశాలలోనే ఇవన్నీ నేర్పుతున్నారని అతడు చెప్పినట్లు సమాచారం. అనంతరం ఆయన ఇతర విద్యార్థుల తల్లిదండ్రులను సంప్రదించి, బిజెపి, ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్, ఏబీవీపీ నాయకుల మద్దతుతో పాఠశాల యాజమాన్యాన్ని నిలదీస్తూ ఆందోళన చేపట్టారు. ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్, రూరల్ సీఐ జాన్ రెడ్డి, ఇతర పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చి ఎలాంటి ఘర్షణలు జరగకుండా చర్యలు చేపట్టారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్క ఓటరు పేరు

# తొలిగిపోకుండా చూసుకోండి

## బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి

మీడియా టుడే,జూన్ 27/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:




ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ( ఎస్ ఐ అర్ ) కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఓ లతో సమన్వయం చేసుకుంటూ ఓటర్ల వివరాల నమోదు, సవరణ, ధృవీకరణ కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా గాదె కవిత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే మూలాధారమని అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అర్హత ఉన్న ఓటరు పేరు తొలగిపోకుండా చూసుకోవాలని కోరారు . ఒకటి రెండు సార్ల చెక్ చేసుకుంటూ ఓటరు సమగ్ర సవరణ ఫారం పూర్తి చేసి బి ఎల్ ఓ లకి అందజేయాలని అన్నారు .

# పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలే రక్షణ"**

**5 ఏళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి:**

**మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్**

మర్కూక్ జూన్ 27(మీడియా టు డే )



మర్కూక్ మండలంలోని ప్రజలు పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మర్కూక్ మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమం 2026 జూన్ 28 (ఆదివారం) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.తల్లిదండ్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలే రక్షణ అని పేర్కొంటూ ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు.

# రైతు భరోసా పథకం దరఖాస్తుల స్వీకరణ

## మండల వ్యవసాయ అధికారి రాము

మర్కుక్ జూన్ 27 మై డియర్ టుడే



మర్కూక్ మండలం లోని కొత్త పట్టదారు పాస్ పుస్తకాలు పొందిన అర్హులైన రైతుల నుండి రైతు భరోసా పథకం కింద దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయినట్టు మండల వ్యవసాయ అధికారి రాము శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 నాటికి భూ భారతి ఆధారంగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. రైతు భరోసా కోసం వచ్చే నేలా 5వ తారీకు లోపల రైతులు దరఖాస్తు ఫారం బ్యాంక్ పాస్ బుక్ పట్టా పాస్ బుక్ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకువెళ్లి తమ విస్తరణ అధికారుల వద్ద దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ఇప్పటికే రైతు బరోసా పథకం లో నమోదైన రైతులు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు.

# మైత్రి ఇండియన్ గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేసుకోవాలి

## - మైత్రి ఇండియన్ గ్యాస్ మేనేజర్ సిద్ధార్థ్ జాడే

భైంసా జూన్ 27 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:
పట్టణంలోని ఉన్న మైత్రి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలోని ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులు తమ గ్యాస్ కనెక్షన్కు సంబంధించిన ఈ-కేవైసీ (వ-ఖ్జ) ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఏజెన్సీ మేనేజర్ సిద్ధార్థ జాడే సూచించారు.
వినియోగదారులు తమ ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ పుస్తకం లేదా వినియోగదారుల ఐడి మొబైల్ నంబర్ భైంసాలోని మైత్రి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి వచ్చి ఈ-కేవైసీ చేయించుకోవాలని తెలిపారు. గడువులోగా ఈ-కేవైసీ పూర్తి చేయని పక్షంలో భవిష్యత్తులో గ్యాస్ సేవలు లేదా సబ్సిడీకి సంబంధించిన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పోలీస్ పేర్కొన్నారు.అందువల్ల వినియోగదారులందరూ ఆలస్యం చేయకుండా వెంటనే ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు..

# పెద్దపులుల సందడి

రాయికల్-మీడియా టుడే-జూన్ 27:



రాయికల్ పట్టణంలో శనివారం మొహరం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పెద్దపులుల వేషాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బస్టాండ్ లో పెద్దపులుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి....విన్యాసాలు చూసేందుకు పిల్లలు, పెద్దలు ఉత్సాహం చూపారు.

# ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే జూన్ 27



:ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. శనివారంరేగొండ మండల గ్రామ పంచాయతి కార్యాలయంలో మొబైల్ టిబి ఎక్స్రే స్క్రీనింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా స్క్రీనింగ్ ప్రక్రియ, లక్ష్యాల సాధనను జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్ ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, రికార్డురూముతో పాటు కార్యాలయాన్ని పరిశీలించారు .భవనంశిథి లావస్థకు చేరు కున్నందున, మరమ్మత్తులు నిర్వహణకు ప్రతిపాదనలు పంపించాలని తహసీల్దార్ ను ఆదేశించారు.తదుపరి బల్క్ ల్యాండ్ సర్వే ప్రక్రియపై తహసీల్దార్ ను అడిగి తెలుసుకుని, సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.అనంతరం రావులపల్లి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులకు అందిస్తున్న వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు.మాతా-శిశు సంరక్షణ రికార్డులు, మొబైల్లో వాక్సిన్ నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. వ్యాధుల బారిన పడకుండా చిన్నారులను కాపాడేందుకు తప్పనిసరిగా వాక్సిన్ ఇప్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, తహసీల్దార్ శ్వేతా,ఎంపిడిఓ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టమైన ఓటర్ జాబితా రూపకల్పనకు ప్రజలు సహకరించాలి

## జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 27:
పటిష్టమైన ఓటరు జాబితా రూపకల్పనకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.శనివారం రేగొండ మండలంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్ఓ సుజాత ఇంటింటికి అందిస్తున్న ఎన్యూమ రేషన్ ఫారాలు, రిజిస్టర్ లో నమోదులు, యాప్ ఎంట్రీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002 ఓటరు జాభితా ప్రకారం మ్యాపింగ్ చేయాల్సి ఉన్నదని తెలిపారు. బూత్ స్థాయి సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తారని అందులో ఉన్న వివరాలు నమోదు చేయాలని ఓటర్లకు అవగాహన కల్పించారు. బూత్ స్థాయి అధికారి వద్ద ఓటరు జాభితా ఉంటుందని ప్రతి ఒక్కరు తమపేర్లుపరిశీలించాలని తెలిపారు. జాబితాలో పరిశీలన అలాగే అనర్హులైన వారి పేర్లను తొలగించేందుకు జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమానికి సహకరించాలని ఆయన కోరారు. ఓటరు జాబితా పరిశుద్ధత ప్రజాస్వామ్యానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. అర్హత ఉన్న వారు తమ పేరు నమోదు చేయించుకోవడమే కాకుండా, మరణించిన వారు, మారిన వారు వంటి అనర్హుల వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఇందుకోసం ఎన్నికల శాఖ ప్రత్యేకంగా చేపట్టిన సర్వే కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. ప్రజలు సమగ్ర సమాచారం అందించి సహకరించాలని కోరారు.అదేవిధంగా, యువత 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ విధానాల ద్వారా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించబడిందని తెలిపారు.జిల్లాలో స్వచ్ఛమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీకి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రం 223 పరిధిలో 1171 మంది ఓటర్లున్నారని వారందరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని సూచించారు. ఎన్యూమ రేషన్ ఫారాలు ఇచ్చిన వ్యక్తులకు అక్నాలెడ్జి ఇవ్వాలని తెలిపారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పర్యవేక్షణ చేస్తారని ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్వేత, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధ లతో వివిధ గ్రామాల నుండి భక్తులు వచ్చి నైవేద్యం

నిర్మల్ జిల్లా: సారంగాపూర్ జూన్ -27- 2026 మీడియా టుడే



సారంగాపూర్ మండలం జామ్ గ్రామం లో మొహర్రం పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధ లతో వివిధ గ్రామాల నుండి భక్తులు వచ్చి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బాజా బజంత్రీలతో పీర్లను ఊరేగిస్తు సమీప ఊరి చివర శనివారం సాయంత్రం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమం లో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మైనర్లు వాహనం నడపరాదు ట్రాఫిక్ ఎస్ఐ. రఘుపతి

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 27 :



ఆర్మూర్ పట్టణంలో శనివారం విద్య హై స్కూల్ లో అరైవ్ అలైవ్ కార్యక్రమం ను ట్రాఫిక్ ఎస్ఐ రఘుపతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తూ మైనర్ డ్రైవింగ్ చేయరాదని, హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ఈ ట్రాఫిక్ నియమాలను వారి యొక్క తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ ఎస్ఐ. రఘుపతి, స్కూల్ డైరెక్టర్ ప్రవీణ్, సామాజిక సేవకులు తులసి పట్వారీ, ఉపాధ్యాయులు, ట్రాఫిక్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి /రేగొండ మీడియా టుడే జూన్ 27:



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. శనివారం రేగొండ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులతో బయాలజీ, 9వ తరగతి విద్యార్థులతో లెక్కలు చేపించి ప్రతిభను అభినందించారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.భవిష్యత్తులో ఏం కావాలని కోరుకుంటున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకోగా, ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్, సాఫ్ట్‌వేర్, ఉపాధ్యాయులుగా ఎదగాలనుకుంటున్నట్లు విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా వారి లక్ష్యాలను కలెక్టర్ అభినందించారు.కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేసేఅవకాశంసాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు.చెంచుకాలని నుండి వచ్చే విద్యార్థులు సుదూరం కావడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని ప్రధానోపాధ్యాయులు తెలుపగా అట్టి విద్యార్థులకు రవాణా సౌకర్యం లేదా సైకిల్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, ఎంపిడిఓ వెంకటేష్, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్ మోనిక తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత: ముగ్గురు నిందితుల అరెస్ట్



మందమర్రి / మీడియా టుడే,జూన్ 27 2026:

రైతులను మోసం చేస్తూ లాభాలు గడించడమే ధ్యేయంగా నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను మందమర్రి పోలీసులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా జరిపిన తనిఖీల్లో పట్టుకున్నారు. నిందితుల నుండి సుమారు 100 కిలోల నకిలీ పత్తి విత్తనాలతో పాటు, రవాణాకు ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

**కేసు వివరాలు:**

మందమర్రి ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం

మందమర్రి మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి , సిబ్బంది మరియు మందమర్రి పోలీసులు కలిసి శనివారం ఉదయం 08:30 గంటల ప్రాంతంలో ఎన్ హెచ్-363, అందుగులపేట్ శ్రీ కన్వెన్షన్ హాల్ సమీపంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పదంగా రెండు బైక్‌లపై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను ఆపి విచారించగా నకిలీ విత్తనాల గుట్టు రట్టయింది. అరెస్ట్ అయిన నిందితులు:మాకినేని రాఘవేంద్ర (39), నివాసం: మధుర నగర్, పాత మంచిర్యాల. కట్ల నరేష్ (41), నివాసం: బురదగూడెం, మందమర్రి.పుట్టగంటి పవన్ కుమార్ (39), నివాసం: బురదగూడెం, మందమర్రి.

స్వాధీనం చేసుకున్న సొత్తు:నకిలీ పత్తి విత్తనాలు: ఎటువంటి సర్టిఫైడ్ లేబుల్స్, బిల్లులు లేని 100 కిలోల లూజ్ పత్తి విత్తనాలు. ద్విచక్ర వాహనాలు: అపాచీ బైక్ , టీవీఎస్ బైక్ ,అమాయక రైతులను నకిలీ విత్తనాలతో ముంచే ఇలాంటి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు హెచ్చరించారు.రైతులకు నష్టం చేకూరుస్తూ, అక్రమంగా నకిలీ విత్తనాలను రవాణా చేస్తున్న ముఠాను చాకచక్యంగా పట్టుకున్న మందమర్రి ఎస్ఐ నరేష్, పోలీస్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రాకేష్, చైతన్య, మహేందర్, సంతోష్ లను ఉన్నతాధికారులు హృదయపూర్వకంగా అభినందించారు.

# అవినీతి 'కిక్కే కిక్'



నిజామాబాద్ : తెలంగాణలో అడనపు ఆదాయమే పరమావధిగా సాగుతుంది కొందరు అధికారుల వైనం.! కొందరైతే ఏకంగా కోట్లకు కోట్లు గడించారు. అవినీతి 'పైసామే పరమాత్మ' అన్నట్లు వ్యవహరిస్తున్నారు.ఈ మధ్యకాలంలో బయట పడ్డ వాళ్ళే ఇంత 'కూడ పెడితే.!' అవినీతిలో దొరికిన వాళ్ళ పరిస్థితి ఇంత అయితే బయటపడని వాళ్ళు ఇంకెంత..ఇంత దోచేస్తే ఎంత మందిని దోచి ఉంటే ఏకంగా కోట్లకు కోట్ల డబ్బా?,తెలంగాణ వ్యాప్తంగా ఇంకెన్ని కోట్లు కూడబెట్టారో అర్థం అవుతుంది.దొరికినోడికి దొరికినంత అన్నట్లుగా నువ్వు ఇంత దోచుకుంటే నేను ఇంకొంత అన్నట్లు అధికారులు అవినీతి సొమ్ముకు అలవాటు పడ్డట్టే కదా?తెలంగాణలో 2024లో97.42 కోట్ల విలువైన అవినీతి అధికారుల ఆస్తులను అధికారికంగా అవినీతి నిరోధక శాఖ జప్తు చేశారు.2025లో, ఆ విభాగం 199 కేసులను నమోదు చేసి 273 మంది అధికారులను అరెస్టు చేసింది, 2024తో పోలిస్తే అరెస్టుల సంఖ్యలో ఇది సుమారు 22% పెరుగుదల. కేవలం మొదటి ఎనిమిది నెలల్లోనే చేపట్టిన ప్రధాన శాఖాపరమైన దాడులలో స్వాధీనం చేసుకున్న సొమ్ము మరియు బయటపడిన అక్రమ ఆస్తుల విలువ 44.33 కోట్లకు పైగా ఉంది.2026 (జనవరి--జూన్) ఈ విభాగం పలు కీలకమైన (హై-ప్రొఫైల్) కేసులను నమోదు చేసింది. వీటిలో ముఖ్యమైనవి 13.05 కోట్ల (రికార్డుల ప్రకారం) నుండి 150 కోట్ల (మార్కెట్ విలువ) వరకు విలువైన ఆస్తులు కలిగిన భూ సర్వే శాఖ అధికారికి సంబంధించిన కేసు, రికార్డుల ప్రకారం 5.05 కోట్ల నుండి 20 కోట్ల మార్కెట్ విలువ వరకు ఆస్తులు కలిగిన సస్పెన్షన్‌కు గురైన షామీర్‌పేట తహసీల్దార్‌కు సంబంధించిన కేసు. 2024 మున్సిపల్ రెవెన్యూ 2.93 కోట్లు – 3.14 కోట్లు, 2025 భూమి ఖ స్థానిక వినియోగ సేవలు (ట్రాప్ కేసులు), 11.5 లక్షలు – 3.20 కోట్లు, 2026 ఎక్సైజ్ ఖ మౌలిక సదుపాయాలు (=ఎడీ) 68.3 లక్షలు – 3 కోట్లకు పైగా - 20 కోట్లకు పై పై మాటే, ఇక నిజామాబాదు జిల్లా కిఅవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దాడుల్లో తెలంగాణఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు , అలాగే నిజామాబాద్‌తో బలమైన పట్టుబడిన కొందరు అవినీతి అధికారులు, అధికారుల వద్ద దొరికిన నగదు, బ్యాంక్ బ్యాలెన్స్, బంగారం , స్థిరాస్తుల ,మార్కెట్ విలువలతో సహా చూస్తే కిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, దొరికిన నగదు1.37 కోట్లు (ఫిక్స్‌డ్ డిపాజిట్లు)1 కేజీ బంగారు ఆభరణాలు,నిజామాబాద్ లహరి ఇంటర్నేషనల్ హోటల్‌లో 50% వాటా నిజామాబాద్‌లో 3000 చ.గజాల కమర్షియల్ ఫోరమ్ స్థలం నిజామాబాద్ మున్సిపల్ పరిధిలో 10 ఎకరాల కమర్షియల్ ల్యాండ్ సంగారెడ్డిలో 31 ఎకరాల వ్యవసాయ భూమి ఇన్నోవా క్రిస్టా, హోండా సిటీ కార్లు.ప్రభుత్వ విలువ 12.72 కోట్లు కానీ వీటి బహిరంగ మార్కెట్ విలువ దాదాపు 100 కోట్ల పైమాటే,దాసరి నరేందర్ మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ 2.93 కోట్లు ఇంట్లోనే దాచారు,1.10 కోట్లు కుటుంబ సభ్యుల అకౌంట్లలో 51 తులాల బంగారం నిజామాబాద్, హైదరాబాద్‌లలో 17 స్థిరాస్తులకు సంబంధించిన సేల్ డీడ్ పత్రాలు వీటి ప్రభుత్వ విలువ 6.07 కోట్లు ,మార్కెట్ విలువ 40 కోట్ల వరకు ఉంటుంది.,నాయిని భుజంగరావు అడిషనల్ ఎస్పీ -(సస్పెండ్,),3.83 లక్షలు---1 కేజీ బంగారు ఆభరణాలు, సూర్యాపేట, నల్గొండల్లో 27.29 ఎకరాల వ్యవసాయ భూమి , హైదరాబాద్‌లో 2 ఇళ్లు, 1 కమర్షియల్ బిల్డింగ్ , 5 ఓపెన్ ప్లాట్లు ప్రభుత్వ విలువ 5.92 కోట్లు మార్కెట్ విలువ 35 కోట్ల పైమాటే,మోహన్ నాయక్ రోడ్లు ఖ భవనాల శాఖ – (జూబీజ)55 లక్షల నుండి 65 లక్షలు,1.44 కోట్లు1.5 కేజీల 15 బంగారు బిస్కట్లు నిజామాబాద్‌లో 19.38 ఎకరాల వ్యవసాయ భూమి , నిజామాబాద్‌లో విల్లా కోసం 1 కోటి అడ్వాన్స్ , హైదరాబాద్ ,గచ్చిబౌలి, కొండాపూర్ లలో 7 ఫ్లాట్లు, మియాపూర్‌లో ట్రిప్లెక్స్ విల్లా ప్రభుత్వ విలువ 17.94 కోట్లు బహిరంగ మార్కెట్ విలువ దాదాపు 80 కోట్ల పైమాటే,కొమ్మూరి మల్లారెడ్డి ఎక్సైజ్ సూపరింటెండెంట్ 3.31 లక్షలు 50 లక్షలు 3 బ్యాంక్ లాకర్లు ఇంకా తెరవాల్సి ఉంది 4 నివాస గృహాలు 1 కమర్షియల్ బిల్డింగ్ 8 ఓపెన్ ప్లాట్లు 10.23 ఎకరాల వ్యవసాయ భూమి గ్రాండ్ విటారా కార్, ప్రభుత్వ విలువ 3.0 కోట్లు మార్కెట్ విలువ 50 కోట్లకు పైగా,ఎస్. ఎల్. కుమార్ జలమండలి జనరల్ మేనేజర్ 1.10 కోట్లువిచారణలో ఉంది1.5 కేజీల బంగారం, 2.5 కేజీల వెండి, నిజామాబాద్ జిల్లా మల్లాపూర్‌లో లగ్జరీ ఇల్లు ,హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో బంధువుల పేరిట 8 చోట్ల స్థిరాస్తులు ప్రభుత్వ విలువ 4.5 కోట్లు మార్కెట్ విలువ 25 కోట్లకు పైగా,,లంచం తీసుకుంటూ దొరికిన చిన్న స్థాయి అధికారులు (ఆఆసీబీ ఖుజూలం)ఆదాయానికి మించిన ఆస్తులు కాకుండా, ప్రజల నుండి నేరుగా లంచాలు డిమాండ్ చేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన అధికారులు చాలా మందే అధికారులు ఉన్నారు.చిత్తనోజు భాస్కర చారి (సబ్ ఇన్‌స్పెక్టర్)బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన భాస్కర చారి కూడా లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు నెటిక్కు చిక్కారు. కర్ర శ్రీనివాస్ రావు ఇన్-ఛార్జ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్10,000 లంచం డిమాండ్ చేశారు. చివరకు 7,000 కు డీల్ కుదుర్చుకుని, ఆ లంచం డబ్బును తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గుగులోత్ అశోక్ శివ నాయక్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖ సంజయ్ కానిస్టేబుల్‌కామారెడ్డి జిల్లా ఉమ్మడి నిజామాబాద్‌జిల్లాలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) గా పనిచేస్తున్న అశోక్ శివ నాయక్ మరియు ఒక పోలీస్ కానిస్టేబుల్ ఇద్దరూ కలిసి ఏసీబీకి దొరికారు.ఇంకెందరో….?అసలు అంతటా అవినీతి మయం అన్నట్లు వ్యవ హరిస్తున్న అధికారులు కొందరు మరి సామాన్యుని గతేంటి.కేవలం నిజామాబాదు పరిస్థితి ఇట్లా ఉంటే తెలంగాణ వ్యాప్తంగా ఇంకెంత అవినీతి సొమ్ము బయటపడనుందో వేచి చూడాల్సిందే...అర్హతకు కాకుండా అక్రమార్జన పెద్ద పీఠం వేస్తున్న అధికారులను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.బైస సంగీత సీనియర్ జర్నలిస్ట్

## జూలై 5 లోపు రైతు భరోసా వివరాలు నమోదు చేసుకోవాలి: ఎంఏఓ వసంతరావు

జగదేవ్ పూర్ :జూన్ 27,(మీడియా టుడే)



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం లబ్ధిదారులు తమ బ్యాంకు ఖాతా వివరాలను నమోదు చేసుకోవడానికి వచ్చే నెల జూలై 5వ తేదీ ఆఖరు గడువు అని జగదేవ్‌పూర్ మండల వ్యవసాయ అధికారి (ఎం.ఏ.ఓ.) యు. వసంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అర్హులైన రైతులందరికీ ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో ప్రస్తుతం అన్ని రైతు వేదికల్లో ఈ ఖాతాల నమోదు ప్రక్రియ ముమ్మరంగా సాగుతోందని ఆయన పేర్కొన్నారు.

**కొత్త పాస్‌బుక్ పొందిన వారికీ అవకాశం**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇప్పటివరకు ఈ పథకంలో నమోదు చేసుకోని పాత రైతులతో పాటు, ఇటీవల జూన్ 15, 2026 నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులందరూ ఈ ఆర్థిక సాయానికి అర్హులని ఎం.ఏ.ఓ. స్పష్టం చేశారు. అర్హత గల రైతులు నిర్ణీత గడువు లోపు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ.ఈ.ఓ.)ని కలిసి అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు.

**సమర్పించాల్సిన పత్రాలు ఇవే:**

పూర్తి చేసిన దరఖాస్తు ఫారంలిపట్టదారు పాస్ పుస్తకం జిరాక్స్ఆధార్ కార్డు జిరాక్స్లిబ్యాంకు పాస్ బుక్ జిరాక్స్తప్పులు ఉంటే సరి చేసుకోవాలి :రైతు భరోసా నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ కావాలంటే బ్యాంకు ఖాతా సంఖ్య, ఐఎఫ్ఎస్సీ కోడ్, మరియు ఆధార్ లింకేజీ వివరాలు ఖచ్చితంగా ఉండాలని వసంతరావు తెలిపారు. ఇప్పటికే పథకం ద్వారా లబ్ధి పొందుతున్న రైతులు కూడా తమ బ్యాంకు వివరాలలో ఏవైనా తప్పులు లేదా మార్పులు ఉంటే, వెంటనే సంబంధిత ఏ.ఈ.ఓ.ను సంప్రదించి సవరించుకోవాలని కోరారు. జూలై 5 తర్వాత ఎలాంటి దరఖాస్తులు స్వీకరించబడవని, కాబట్టి మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ లో చేరిన భానూరు కాంగ్రెస్ కీలక నాయకులు, వార్డు సభ్యులు

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రివర్యులు,**

**బిఆర్ఎస్ పార్టీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీ తన్నీరు హరీష్ రావు**

**పటాన్ చెరు గడ్డ..బిఆర్ఎస్ అడ్డ..**

**శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 27 :



తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో.. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ విధానాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ లో చేరుతున్నారని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం భానూరు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ప్రవళిక నరేందర్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాగర్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుమ్మరి శివయ్య లు తమ అనుచరులతో కలిసి శనివారం సాయంత్రం హైదరాబాద్ లో మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో గులాబీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీకి అడ్డా అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికి.. అదే పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారంటే ఆ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుందని గుర్తు చేశారు. ప్రజలందరూ తిరిగి కెసిఆర్ పరిపాలన రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని ఆయన తెలిపారు. వీరి రాకతో భానూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా చేపట్టాలి

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

జనగామ జిల్లా మీడియా టుడే జూన్27:



పాలకుర్తి, కొడకండ్ల మండల కేంద్రాల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో సర్పంచులు, పార్టీ ముఖ్యనాయకులతో నిర్వహించిన సమావేశంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు సంబంధిత బిఎల్ఓ లతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల నమోదు, సవరణ, ధృవీకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు..ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్న వారు, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎలాంటి అర్హ ఓటరు హక్కు కోల్పోకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు..రాబోయే రోజుల్లో ప్రతి బూత్ పరిధిలో పార్టీ నాయకులు మరింత చురుకుగా పనిచేస్తూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనికోరారు.

## పవిత్ర మొహరం మాస శుభాకాంక్షలు తెలియజేసిన సరితా తిరుపతయ్య



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి( జూన్ 27)

గద్వాల టౌన్ గంజిపేటలోని పీర్ల వద్దకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య (ఒంగూఉజఖీ) చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య ముస్లిం సోదర సోదరీమణు లకు పవిత్ర మొహరం మాస శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం, సామరస్యం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఐలియాస్, మధుబాబు, రాము యాదవ్, సతీష్ యాదవ్, జంగిర్, శ్రీనివాస్ గౌడ్, శామీఉల్ల, గుద్దెండొడ్డి నర్సింహులు, ఆనంద్ గౌడ్, పటేల్ శ్రీనివాస్, ధీంపురం సర్పంచ్ రఘు, పెద్దపాడు తోటరాముడు, వినోద్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రతతో సం'పత్తి'



వెన్నెల, జూన్ 27

పత్తి సాగులో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. తక్కువ విస్తీర్ణం లో ఎక్కువ దిగుబడి సాధించేలా అధిక సాంద్రతతో పత్తి సాగు విధానం రైతులకు అందుబాటులోకి వచ్చిం ది. కొత్త పద్ధతిలో పత్తి సాగు చేస్తే దిగుబడి, ఆదా యం రెండింతలు పెరుగుతుందని నిపుణులు అంటు న్నారు. ఇందులో సంప్రదాయ పత్తి సాగుకు భిన్నంగా మొక్కల సంఖ్యను పెంచుతారు. ఈ విధానంతో త క్కువలో తక్కువగా 30 నుంచి 40 శాతం దిగుబడి పెరుగుతుంది.. గరిష్ఠంగా 50 శాతం దాకా అధిక ది గుబడి ఉంటుందని బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ నల్లా మహేష్‌రెడ్డి తెలిపారు. మూడేళ్లుగా కొందరు ఔ త్సాహిక రైతులతో ఈ విధానంలో సాగు చేయించి స త్ఫలితాలు సాధించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవ సాయ విశ్వవిద్యాలయం సిఫారసు మేరకు ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ సంవత్సరం వ్యవ సాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 4120 ఎకరాల్లో సా గు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రైతులకు ఉచి తంగా విత్తనాలు అందజేసి ప్రోత్సహిస్తున్నారు.

**-ఎకరానికి 25 వేల మొక్కలు..**

మొక్కల మధ్య దూరాన్ని తగ్గించడం ద్వారా తక్కు వ విస్తీర్ణంలో మొక్కల సంఖ్యను గణనీయంగా పెంచి అధిక దిగుబడిని సాధించవచ్చు. అధిక సాంద్రత వి ధానంలో పత్తి విత్తనాలను అతి దగ్గరగా విత్తుతారు. సంప్రదాయ సాగులో ఎకరానికి 7400 వరకు మొక్క లు ఉంటే ఈ సాగులో 25 వేల మొక్కలు ఉంటాయి. సాధారణ సాగులో ఒక్క మొక్కకు 30 కాయలు కాసి నా పత్తి కాయల సంఖ్య 2.22 లక్షలు అవుతుంది. అదే 25 వేల మొక్కలకు ఒక్కో మొక్కకు 20 కాయలు కా సినా పత్తి కాయల సంఖ్య 5 లక్షలు అవుతుంది. మొ క్కల సంఖ్య మూడింతలకు పైగా పెరుగుతుంది. మొ త్తంగా 50 శాతం ఎక్కువ దిగుబడి వస్తుంది.

**-పత్తి ఏరడం ఒకేసారి..**

సాధారణ పత్తిసాగుతో పోల్చితే ఈ విధానం కొంత భిన్నంగా ఉంటుంది. విత్తనాలు ఎక్కువ వేయడం, పంట కాలం తక్కువ ఉండటం, ఒకే సారి చేతికి వ స్తుంది. సాధారణంగా పత్తిని మూడు సార్లు సేకరి స్తారు. కాని ఈ నూతన విధానంలో ఒకే సారి పంట మొత్తం చేతికి వస్తుంది. ఒకే సారి చేతికే వచ్చేలా చే సేందుకు ప్రత్యేక యాజమాన్య పద్ధతులు పాటించా ల్సి ఉంటుంది. మొక్కలు ఎక్కువ ఎత్తు పెరగకుండా నియంత్రిస్తారు. ఇంతకోసం కొత్తగా మెపిక్వాట్ క్లోరైడ్ రసాయనాన్ని పంటకు పిచికారి చేస్తారు. ఇది 40 నుంచి 60 రోజుల్లో ఒకసారి, 70–80 రోజుల్లో మ రోసారి స్ప్రే చేస్తారు. ఈ ద్రావణం మొక్క పెరుగుత లను నియంత్రించి ఒకేసారి పూత, కాత వచ్చేలా చే స్తుంది. దీంతో రెండు మూడు సార్లు కాకుండా ఒకేసారి పత్తి ఏరుకోవచ్చు.

**-యంత్రం ఉపయోగిస్తే మేలు..**

కూలీల కంటే యంత్రంతో విత్తితే లెక్కప్రకారం తక్కువ ఎక్కువ కాకుండా మొక్కలను నాటుకోవచ్చు. యంత్రంతో సమయం, డబ్బులు ఆదా అవుతాయి. ప త్తి విత్తులు విత్తేందుకు ట్రాక్టర్‌తో నడిచే యంత్రాలు అద్దెపై అందుబాటులోకి వస్తున్నాయి. దీంతో కేవలం 45 నిమిషాల్లో ఎకరానికి 25 వేలకు పైగా విత్తనాలు నాటవచ్చు. ఇందు కోసం రైతు యంత్రం అద్దె గా రూ. 1500లు చెల్లిస్తే సరిపోతుంది. అదే సాధారణ పద్ధతిలో ఐదారు మంది కూలీలు రోజంతా పనిచేస్తే ఎకరం విస్తీర్ణంలో 7500ల విత్తనాలు విత్తుతున్నారు. వారికి కూలీ కింద రూ.2500ల నుంచి 3వేల వరకు చెల్లించాల్సి వస్తోంది. యంత్రంతో సమయం, డబ్బులు ఆదా అవుతున్నాయి. యంత్రంతో విత్తే పద్ధతిపై కేవీకే శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

–నూతన పద్ధతిలో 4210 ఎకరాల్లో సాగునరేఖ, జిల్లా వ్యవసాయ అధికారిజిల్లాలో 4120 ఎకరాల్లో అధిక సాంద్రత విధానం లో సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. లాభదా యకంగా ఉండటంతో ఈ నూతన పద్ధతిని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. గ్రామాల వారిగా ఔత్సాహిక రైతుల ను గుర్తిస్తున్నాం. ఈ విధానంలో విత్తనాలు ఎక్కువ అవసరం కావడంతో విత్తన ఖర్చు పెరుగుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఎంపిక చేసిన రైతులకు ఉచి తంగా విత్తనాలను ప్రభుత్వం అందజేస్తోంది. విత్తనం వేసింది మొదలు పంట చేతికి వచ్చే వరకు వ్యవసా య అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తారు.

రెండింతల దిగుబడి వస్తుందినల్లా మహేష్‌రెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్త, కేవీకే బెల్లంపల్లికృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాలో మూడే ళ్లుగా అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయిం చాం. వివిధ గ్రామాల్లో 420 ఎకరాల్లో సాగు చేయగా సత్ఫలితాలు వచ్చాయి. ఎకరానికి సాధారణ సాగులో 7500 మొక్కలు ఉంటే నూతన విధానంలో 25 వేల మొక్కలు నాటుకోవాల్సి ఉంటుంది. దీనికి ఎకరానికి ఐదు పత్తి విత్తన ప్యాకెట్లు అవసరం. పంటను ఎక్కు వ ఎత్తు పెరగకుండా రసాయనాలతో నియంత్రించు కోవాలి. ఒకే సారి పత్తి ఏరడంతో కూలీల కొరతను అధిగమించవచ్చు. ఎకరానికి 15 నుంచి 18 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. పంట కాలం తగ్గడంతో ఆఖరు దశలో సోకే గులాబీ రంగు పురుగు రాదు. పత్తి పంట ను తొలగించి మరోపంటను సాగు చేసుకోవచ్చు.

# ఉపాధి కూలీలపై 'వారపు మామూళ్ల' భారం

**రూ. 200 వసూలు చేస్తున్నారని ఆరోపణలు - అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ రద్దు.. ఎందుకంటే!**

**వైసీపీ పార్టీతో వ్యక్తిగతంగా ఎటువంటి శత్రుత్వం లేదు.. కానీ:**

**గోదావరి వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సన్నద్ధం కావాలి: మంత**

**డబ్బులు ఇవ్వకుంటే హాజరు తగ్గిస్తున్నారంటూ ఆవేదన**

లక్ష్మణచాంద(నిర్మల్): నిర్మల్ జిల్లా లక్ష్మణచాందలో ఉపాధిహామీ కూలీల నుంచి వారానికోసారి రూ. 200 నుంచి రూ. 300 వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మొత్తం చెల్లిస్తేనే పూర్తి కూలీ ఖాతాలో జమ అవుతుందని కొందరు చెప్పుకున్నట్లు కూలీలు చెప్తున్నారు. దీనిపై అభ్యం తరం వ్యక్తంచేసిన వారి హాజరును తగ్గిస్తున్నారని కూడా ఆరోపిస్తున్నారు. మేట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లపై ఒత్తిడితెచ్చి ఈవసూళ్లు జరుగుతున్నాయన్న ప్రచారం స్థానికంగా సాగుతోంది. ఈ వ్యవహారం మండలంలో చర్చనీయాంశమైంది.

**పని కంటే ఫొటోలకే ప్రాధాన్యమా?**

కొన్నిచోట్ల పని చేయకపోయినా ఉదయం, సాయంత్రం ఫొటోలు దిగితే సరిపోతుందని కూలీలు చెబుతున్నారు. ప్రతిగా వారానికి కొంత మొత్తం ఇవ్వాలని షరతు విధిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పూర్తి కూలీ వస్తుందనే ఆశతో కొందరు కూలీలు కూడా ఇందుకు అంగీకరిస్తున్నట్లు తెలుస్తోంది. చెరువులు, కాలువలు, అటవీ ప్రాంతాల్లో జరిగే పనులను పర్యవేక్షించడం కష్టమవడం ఈ పరిస్థితికి కారణమవు తోందని అంటున్నారు. దీంతో పథకం అమలు పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**రూ.కోట్లలో తిరుగుతున్న లెక్కలు**

వెబ్‌సైట్ గణాంకాల ప్రకారం లక్ష్మణచాంద లో ఈ ఆర్థిక సంవత్సరంలో 10,893మంది ఉ పాధి కూలీలున్నారు. ఒక్కోకూలీ నుంచి వారానికి రూ.300 చొప్పున వసూలు చేస్తే లక్షల్లో మొత్తం చేరుతుందని స్థానికులు చెబుతున్నారు. 100రోజుల పనిదినాల కాలానికి ఈ లెక్క రూ. కోట్లకు చేరే అవకాశముందని అంచనా వేస్తున్నారు. దీనిపై సమగ్రవిచారణ అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఖాఏ1.2.యజాన్యప్రశ్నించినందుకు



హాజరు తక్కువ వేశారురవి, ఉపాధి కూలీ, లక్ష్మణచాందవారానికి 200 ఎందుకు వసూలు చేస్తున్నారని ప్రశ్నించాను. దీన్ని మనసులో ఉంచుకుని నాహాజరు తక్కువగా వేశారు. అకౌంట్‌లో కూలి వేయకుండా సతాయిస్తున్నారు. ఈ విషయాన్ని ఏపీవో దృష్టికి తీసుకెళ్లాను. ఆఫీస్‌కు వచ్చి కలవాలని చెప్పారు. ఆఫీస్‌కు వెళ్తే నేను లేను మళ్లీ రా అన్నారు. ఆ తర్వాత ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయటం లేదు.అక్రమాలకు పాల్పడిన వారిని తొలగించాలి..ప్రమీల, ఏపీవో, లక్ష్మణచాందకిందిస్థాయి సిబ్బంది కొంతమంది అక్రమాలకు పాల్పడింది వావస్తవమే. వారి ఇప్పటికే తొలగించాం. హాజరు తప్పుగా నమోదు అయినా, కూలి అకౌంట్‌లో పడకున్నా నా దృష్టికి తీసుకొస్తే సమస్యను పరిష్కరిస్తాను. అలాగే అక్రమాలకు పాల్పడిన వారి గురించి తగిన ఆధారాలతో వస్తే చర్యలు తీసుకుంటాం.

# నాంపల్లి గుట్టకు పర్యాటక శోభ

**వేములవాడ(రాజన్న సిరిసిల్ల):**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన నాంపల్లి లక్ష్మీనృసింహస్వామి గుట్ట మరింత పర్యాటక శోభను సంతరించుకోనుంది. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు మరింత ఆహ్లాదాన్ని, ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోంది.

**ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న కాళీయమర్ధనం..**

వేములాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రెండున్నర కిలోమీటర్ల దూరంలో కరీంనగర్ రోడ్డులో ఉన్న నాంపల్లి గుట్ట భక్తులు, పర్యాటకులతో నిత్యం సందడిగా కనిపిస్తుంది. రాజన్న ఆలయానికి వచ్చే భక్తుల కోసం అప్పట్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా పనిచేసిన చెన్నమనేని విద్యాసాగర్‌రావు గుట్టపైన కాళీయమర్ధనాన్ని నిర్మించారు. ఐదు తలలతో పడగవిప్పి ఉన్న సర్పంపై చిన్ని కృష్ణుడు నృత్యం చేసే రూపాన్ని తీర్చిదిద్దారు. రాజన్నను దర్శించుకున్న భక్తులు నాంపల్లి గుట్టపైకి చేరుకుని లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుని కాళీయమర్ధనం చూసి వెళుతారు.

**విమానం ఏర్పాటుతో పెరగనున్న పర్యాటకుల తాకిడి..**

రాజన్న ఆలయానికి భక్తుల తాకిడి రోజురోజుకు పెరగడంతో నాంపల్లి గుట్టపైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వీటీడీఏ పరిధిలో విమానాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. అంతేకాకుండా ప్రత్యేక వాహనంపై విమానాన్ని నాంపల్లి గుట్టపైకి తరలించారు. విమానాన్ని గుట్టపైన ధర్మగుండం సమీపంలో హైమాస్ట్ లైట్ సమీపంలో ఐందరాయిని తొలిచి విమానం విడి భాగాలను బిగించేందుకు పనులు జరుగుతున్నాయి. వచ్చే శ్రావణ మాసంలోగా విమానం ఏర్పాటు చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావడానికి అధికారులు పనుల శరవేగంగా చేస్తున్నారు. గుట్టపైన విమానం ఏర్పాటు చేయడంతో భక్తులు, పర్యాటకుల తాకిడి మరింత పెరిగే అవకాశం ఉంటుంది.

**ఆకట్టుకునే అందాలు..**

ఆకుపచ్చని చెట్లమధ్య బంగారు వర్ణంలో ఆకట్టుకునే కాళీయమర్ధనం నృత్యరూపం భక్తులు, పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

## సర్‌ను ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్సీ అంజిరెడ్డి



రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 27 : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్ )ను ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో భారత ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ కార్యక్రమంలో భాగంగా శనివారం సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలోని మా నివాసంలో బూత్ స్థాయి అధికారులు ( బిఎల్‌ఓ లు) ఓటరు నమోదు వివరాలను పరిశీలించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే మూలస్తంభం. ప్రతి ఓటు విలువైనదే. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరగాలంటే ఓటర్ల జాబితా సంపూర్ణంగా, ఖచ్చితంగా ఉండటం అత్యంత అవసరం. తెలంగాణ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయిలో ఎన్నికల సంఘానికి సంపూర్ణ సహకారం అందిస్తూ, ఈ మహత్తర ప్రజాస్వామ్య ప్రక్రియ విజయవంతం కావడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తున్న ప్రతి కార్యకర్తకు నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి తహశీల్దార్ మల్లికార్జున్.



మహబూబ్‌నగర్. జూన్27(మీడియా టుడే):- విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, విద్యను అందించాలని మండల తహసీల్దార్ మల్లికార్జున్ శనివారం ట్రైబల్ వెల్ఫేర్ మినీ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సరిపడా తరగతి గదుల నిర్మాణం. మరుగుదొడ్లు, డైనింగ్ హాల్ లేకుండున విద్యార్థులు నేలపైన కూర్చొని తింటున్నారు. వారితోపాటు అధికారులు మధ్యాహ్న భోజనం చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నాణ్యమైన భోజనం అందించాలని వారు తెలిపారు.

## సాంప్రదాయ సహపంక్తి భోజనం - అరటి ఆకులలో భోజనం వడ్డించడం

**ఈ సాంప్రదాయాన్ని అందరు అనుసరించాలి**

**- వెరబెల్లి రఘునాథ్ రావు బీజేపీ సీనియర్ నాయకులు మంచిర్యాల**



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 27:

సాంప్రదాయ సహపంక్తి భోజనం అనేది మన పూర్వీకులు అనుసరించిన ఒక ఆరోగ్యకరమైన, ఆత్మీయమైన భోజన విధానం అని వెరబెల్లి రఘునాథ్ రావు (తరచూగా వెరబెల్లి రఘునాథ్ అని కూడా పిలుస్తారు) అన్నారు.తెలంగాణలోని మంచిర్యాల జిల్లాలో తన రాజకీయ కార్యకలాపాలు మరియు పరోపకార కార్యక్రమాలకు ప్రసిద్ధి చెందిన భారతీయ జనతా పార్టీ (బిజెపి) సీనియర్ నాయకుడు మరియు సామాజిక కార్యకర్త. ఈ సందర్భంగా రఘునాథ్ రావు మాట్లాడుతూ అందరూ ఒకే వరుసలో కూర్చుని, ఒకే సమయంలో భోజనం చేయడం దీని ప్రత్యేకత. ఇది కేవలం ఆకలి తీర్చడమే కాక, సంస్కృతిక, శాస్త్రీయ మరియు సామాజిక ప్రాముఖ్యతను కలిగి ఉంది అని అన్నారు.ఈ సాంప్రదాయంలో ప్రధాన విశేషాలు ఇక్కడ ఉన్నాయి.సామాజిక సమానత్వం??కులం, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ ఒకే పంక్తిలో కూర్చొని భోజనం చేయడం వల్ల సమానత్వం, ఐక్యత పెంపొందుతాయి అని అన్నారు.ఆరోగ్య నియమాలు: సహపంక్తిలో కూర్చున్నప్పుడు అందరి శరీరాల్లోని శక్తి ఒకేలా నియంత్రించబడుతుందని నమ్ముతారు. అందుకే అందరూ భోజనం పూర్తయ్యే వరకు ఒకేసారి లేవాలనే నియమం పాటించడం ఆచారం.అరటి ఆకులలో భోజనం వడ్డించడం, నెయ్యి వడ్డించడానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం ఇందులో భాగం అని అన్నారు.వెరబెల్లి సురేందర్ రావు కుమారుడు అనిరుద్ ఎ సుఙ్ఞానేశ్వరి వివాహ శుభ మహోత్సవ కార్యక్రమంలో వెరబెల్లి రఘునాథ్ రావు,జగన్ రావు (కరీంనగర్), కిషోర్ రావు, చెన్నమనేని నర్సింగరావు ఎ ప్రసాద్ రావు ఎ ప్రతాప్ రావు, సతీష్ రెడ్డి (ఖాజా),మిక్కిలినేని అక్కయ్య చౌదరి, బాపట్ల కృష్ణమోహన్, నరేష్ రావు, అనూప్ రావు తదితరులు పాల్గొన్నారు.పాఠశాలలో విద్యార్థులు హాజరు శాతం తక్కువగా ఉన్నందున విద్యార్థులకు తల్లిదండ్రులు విద్యార్థులకు సకాలంలో పాఠశాలలకు పంపించాలని సూచించారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని పాఠశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మంజుల, మండల విద్యాధికారి జనార్దన్, పాఠశాల ప్రిన్సిపాల్, సర్పంచ్ భగవంత్ రెడ్డి. పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన వ్యాధితోఎం ఎస్ ఎ-2 బాధపడుతున్న చిన్నారి ఆర్యాన్ష్‌కు అండగా ప్రజా ప్రభుత్వం



మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 27:

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామానికి చెందిన చిన్నారి ఆర్యాన్ష్ అరుదైన వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న నేపథ్యంలో,అతని వైద్య సహాయం కోసం ఐటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోషల్ మీడియా (ట్విట్టర్) ద్వారా విజ్ఞప్తి చేయగా,ముఖ్యమంత్రి వెంటనే స్పందించి చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి, అవసరమైన వైద్య ఖర్చులకు ప్రభుత్వం తరఫున సహాయం అందించాలని అధికారులను సూచించారు.ఈ విషయమై నేడు భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు సీఎంవో అధికారులతో మాట్లాడి,చిన్నారి ఆర్యాన్ష్‌కు అవసరమైన వైద్యఆర్థిక సహాయం అందజేశారు.చిన్నారి ఆర్యాన్ష్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించినట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103